29 జూలై, 1988
శుక్రవారము
(శక సం. 1910 శ్రావణం 7)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికారిక నివేదిక

### విషయసూచిక


| | | | పేజీలు |
|---|---|---|---|
| 1. | ప్రశ్నలు—మౌఖిక సమాధానము | .. | 353 |
| 2. | స్వల్ప వ్యవధి ప్రశ్నలు—వాటికి సమాధానములు. | .. | 374 |
| 3. | సభా కార్యక్రమము. | .. | 379 |
| 4. | నిబంధన — 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: జూనియర్ డిగ్రీ, పంచవ్యవసాయ కళాశాలల్లో ప్రవేశానికి విద్యార్థులు పడుచున్న కష్టములకు సంబంధించి | .. | 379 |
| 5. | ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు: | .. | 380 |
| | (1) జూనియర్ కళాశాలల్లో సీట్లను పెంచుట గూర్చి. | | |
| | (2) ఖమ్మం జిల్లా ... పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ... శాసనసభా నియోజక వర్గం నగాపార్టీ ... శ్రీ ... రాములును ములకపల్లి పోలీసు స్టేషనులో ... చేయుట గూర్చి. | | |
| 6. | సభా సమక్షమందు వుంచిన పత్రములు: | .. | 404 |
| 7 | ప్రభుత్వ బిల్లులు: | .. | 405 |
| | (1) 1988, ఆంధ్రప్రదేశ్ భూ దురాక్రమణ (నిషేధం) (రెండవ సవరణ) బిల్లు. (ప్రవేశపెట్టబడినది) | | |


(తరువాయి భాగము లోపలి కవర్ పేజీలో)

---


ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ డైరెక్టరు గారిచే, శాసన సభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.
1989

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధానాధికారులు

సభాపతి : శ్రీ జి. నారాయణరావు

ఉపసభాపతి : శ్రీ ఎ. వి. సూర్యనారాయణరాజు

అధ్యక్షుల పట్టిక : శ్రీ బి. గుస్సిన్ బి. ఖాన్
శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి
శ్రీ కె. వివేకానంద
శ్రీ కె. ఎర్రన్నాయుడు
శ్రీ శివరావు షెట్కార్
శ్రీ డి. చిన్నమల్లయ్య.

కార్యదర్శి : శ్రీ ఎ. సదాశివ రెడ్డి

సంయుక్త కార్యదర్శులు : శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి
శ్రీ పి. వెంకటేశన్

ఉపకార్యదర్శులు : శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి
శ్రీ పి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవశర్మ
శ్రీ కె.ఆర్. గోపాల్

సహాయ కార్యదర్శులు : శ్రీ టి. మురళీధరరావు
శ్రీ వి.వి. భాస్కరరావు
శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి
శ్రీ బి. కె. రామారావు
శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి
శ్రీ ఎ. ఈశ్వరశాస్త్రి
శ్రీ ఎ. పద్మనాభన్
శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి
శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి

చీఫ్ రిపోర్టర్ శ్రీ ఎం. హెచ్. కేశవరావు.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదకొండవ సమావేశము : ఐదవ రోజు)

శుక్రవారము, 29 జూలై, 1983.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు — వాగ్రూప సమాధానములు

### నూనె విత్తుల ఉత్పత్తి

41—

*3524— డా. వి. కేశన్న (గోరంట్ల) :— వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) దేశంలో నూనె విత్తుల ఉత్పత్తికి అవసరాలకు చాలా వ్యత్యాసమున్న విషయం వాస్తవమేనా;

(ఆ) రాయలసీమ ప్రాంతంలో నూనె విత్తులు ప్రత్యేకించి వేరుశెనగను అభివృద్ధి చేయటానికి ఆస్కారమున్న విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) ఐనచో, ఆ ప్రాంతంలో వేరుశెనగ అధిక దిగుబడికి, ఉత్పత్తిని విస్తరింపచేయుటకు తీసుకున్న చర్యలేమి ?

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :— (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) రూ. 644.968 లక్షల వ్యయంతో రాయలసీమలోని అన్ని జిల్లాలలోను, ఇతర 10 జిల్లాలలోను జాతీయ నూనెగింజల అభివృద్ధి ప్రాజెక్టు, నూనెగింజల ఉత్పత్తిని అధికంచేసే కార్యక్రమాలను అమలుచేయడం జరుగుతున్నది.

రూ. 684.97 లక్షల మొత్తంలో రూ. 247.67 లక్షలను రాయలసీమ ప్రాంతంలోని 4 జిల్లాలకు కేటాయించడం జరిగింది.

డా. వి. కేశన్న :— అనంతపురం జిల్లాలో అక్కడ వున్న వ్యవసాయాధికారులు తమకు ఇష్టమైన మండలాలకు సెలక్టు చేస్తున్నారు. ఎక్కడ రైతులకు ఎంత దొరుకుతున్నదో కూడా తెలియడంలేదు. గ్రౌండ్ నట్ ఈల్డు తగ్గిపోతున్నది కనుక రాయలసీమలో ఈ పంటను అభివృద్ధిచేయటానికి రిసెర్చి స్టేషన్ను ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— గ్రౌండ్ నట్ ప్రొడక్షన్ విషయంలో ఆంధ్రదేశం ప్రథమ స్థానంలో వుంది. ప్రొడక్షన్ తగ్గిపోయిందనే మాట వాస్తవం కాదు. సాలీనా మన రాష్ట్రంలో 18.5 లక్షల టన్నులు దిగుబడి అవుతున్నది. రాయలసీమలోని నాలుగు జిల్లాలలో ఉత్పత్తి బాగానే వుంది. రాష్ట్రంలో 122 క్లస్టర్ స్కీమ్స్ వుంటే అందులో 65 రాయలసీమలోని నాలుగుజిల్లాలోనే వున్నాయి గత సంవత్సరం 859 కె.జి. పర్ హెక్టార్ దిగుబడివుంటే ఈ సంవత్సరం 950 కె.జి. పెర్ హెక్టార్ వుంది. ఎన్. ఓ. ఎన్. డి. పి. క్రింద తీసుకొనే కార్యక్రమాలలో సస్యరక్షణ కానీ, ఎరువుల విషయంలో కాని ఇంకో 20 పర్సెంట్ ఎక్కువగా ఈల్డింగ్ తీసుకొనే కార్యక్రమాలు తీసుకొని ఎక్కువ దిగుబడిని సాధించటానికి శ్రద్ధ తీసుకోవడము జరుగుతుంది.

డా. యు. వెంకటేశ్వర్లు (బాపట్ల):— మనరాష్ట్రంలో నూనెగింజల అభివృద్ధి ఎక్కువగా జరుగుతున్నదానితో తృప్తిపడడం మంచిదికాదు. అయితే మన రాష్ట్రంలో రిసెర్చి స్టేషన్స్ తక్కువగా వున్నమాట వాస్తవమా ? ఎక్కువ ఈల్డ్ సాధించటానికి అనువైన వంగడాలను మనం రూపొందించడంలేదు. కనుక అందుకు అవసరమైన రిసెర్చి స్టేషన్స్ పెట్టె ఆలోచన వున్నదా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు.— తిరుపతిలో, రాజేంద్రనగర్ లో, బాపట్లలో వున్నాయి. అక్కడ రిసెర్చి జరుగుతున్నది. అవసరమైతే చర్యలు తీసుకుంటాము. సభ్యుల సూచనను కూడా దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్):—మంత్రిగారికి జన్మదినశుభాకాంక్షలు. వారి జన్మదినం సందర్భంగా Let him contribute something materially for the development of Oil Seeds. Gadwal which is considered to be the best place in the ground nut sales even there, we are experiencing scarcity of oil seeds. Oil Seeds Federation has started second biggest depot in the Alemur Taluk on the National Highway No. 7. African seed is best suitable in Rayalaseema and Telangana States. ఇక్రిసాట్ వంటిచోట్ల- ఈ సీడ్ ను డెవలప్ చేయించి సబ్సిడైజ్డు రేట్స్ కు అందించే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— ఇక్రిసాట్ కు సంబంధించి అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లుగానే మన రాష్ట్రానికి కూడా కొంత ఇస్తున్నారు. గత సంవత్సరము, ఈ సంవత్సరం కూడా మనం తీసుకుని మల్టిపుల్ చేయించాము. ఇంకా ఎక్కువ

ఇవ్వండి అని అడుగుతున్నాము మన రాష్ట్రీప లో జయ 27. వి. ఎమ్. వి. 2 సరఫరా చేస్తున్నాము. గద్వాల్ మార్కెట్‌లో సీడ్ లేదని అంటున్నారు. ఎక్కడ ఎంత సీడ్ ఇచ్చామనేది ప్రత్యేక ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను. బ్లాక్ స్కీము క్రింద 1500 యక్టారల భూమిని సెలక్టు చేసుకుని ఆరు లక్షల రూపాయలతో వారికి కావలసినటువంటి సి.పి.డబ్ల్యు. ఎక్విప్ మెంటు, ఫర్టిలైజర్సు, పెస్టిసైడ్సు, క్వింటాల్ 300 రూపాయలతో స్పెడీ రేటు మీద వారికి సప్లయి చేస్తున్నాము. 20 పర్సంటు ఎక్కువ పండించాలనే ఉద్దేశ్యముతో ప్రత్యేకమైన పథకము కోసము కృషి చేస్తున్నాము. నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నందుకు వారికి నా కృతజ్ఞతలు. 8.40 ఉ.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):—ఖాద్య తైలాల కొరత అనేది భారత దేశంలోనే తీవ్రంగా ఉంది. 1000 కోట్ల రూపాయల విదేశీ మారకం విలువగల తైలాలు మనం దిగుమతి చేసుకుంటున్నామనే విషయం మన అందరికీ తెలిసినదే. అసలు ఖాద్య తైలాల కొరత ఎంత? దొరికే ఖాద్య తైలాలు ఎంత? మన రాష్ట్రానికి అవసరం ఎంత? ఈ రెండింటికి తేడా ఎంత? ఈ భర్తీ పూర్తి చేయడానికి మీరు తీసుకునే తక్షణ చర్యలు ఏమిటి? దేశవాళీ విత్తనాలు సప్లయి చేయడానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— ఎంత కొరత అనే దానికి నా దగ్గర సమాధానం లేదు. రాష్ట్రములో ఎంత, దేశములో ఎంత కొరత, అనేది మొత్తం వివరాలు వున్నాయి. కావాలంటే తరువాత వివరాలు యిస్తాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—కొరత ఎంత అనేది చాలా అవసరం. ఆ ఆన్సరు మీ దగ్గర ఉండాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అది కావాలంటే తరువాత నేను యిస్తాను.

Mr. Speaker :—You can pass on that information to him.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి (మలక్ పేట):—స్టాటిస్టిక్స్ మీ దగ్గర ఉండి తీరాలి. అవి తెప్పించుకుని సమాధానం చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— యిది నేషనల్ ఆయిల్ సీడ్సు డెవలప్ మెంటు ప్రాజెక్టుకు సంబంధించినటువంటి ప్రశ్న. తరువాత వివరాలు కావాలంటే తెప్పిస్తాను.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):—దేశంలో మానెగింపుల ఉత్పత్తికి, గిరాకీకి మధ్య వ్యత్యాసమున్న మాట నిజమేనా? అని ప్రశ్న ఉంది. సభ్యులు అడిగిన ప్రశ్న సారాంశము అదే. సరియైన సమాధానం లేకుండా వస్తే ఎట్లాగు? యిందులో చాలా సమస్యలు ఉన్నాయి. మార్కెట్ సమస్య కూడా ఉంది. కాబట్టి దీని మీద చర్చ అవసరం, లేకపోతే పోస్టుపోను చేయండి.

Mr. Speaker :—Post-poned.

(ప్రశ్న నెం. 41 *8524—వాయిదా వేయబడినది)

## వ్యవసాయ సహకార సంఘాలలో బూటకపు సభ్యత్వం

42—

*8658-సర్వశ్రీ ఎం. నాగిరెడ్డి (రాయచోటి) వి. రాంభూపాల్ చౌదరి, (కర్నూలు):—సహకారశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో అధిక సంఖ్యలో బూటకపు సభ్యత్వాలను నమోదు చేసుకొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు సంఘాల సభ్యులకు రుణాలను మంజూరు చేయుటకు విధించిన మార్గదర్శక సూత్రాలేమి?

సహకార శాఖామంత్రి (శ్రీ యస్. యతిరాజారావు):— (అ) కాదండి.

సహకార సంఘాల రిజిష్ట్రారు సభ్యత్వం తనిఖీచేసి ఎవరయినా అర్హత లేదని సభ్యులు ఉన్నట్లయితే వారిని తొలగించుటకు చర్య తీసుకొనవలసిందని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేశారు ఈ చర్య కొనసాగుతున్నది.

(ఆ) సమాధానం సభా సమక్షంలో వుంచడమయింది.

The following priorities were followed by the Primary Agricultural Co-operative Societies and Co-operative Central Banks in issue of S.T. and M.T. loans—

(a) Agricultural loaning should be given the first priority. This should be the first charge on the resources of the Co-operative Central Banks and Primary Agricultural Co-operative Societies.

(b) As the NABARD has provided special line of credit under National Oil Seed Development Programme (NODP), this should be utilised to the fullest extent ;

(c) As Government of India, NABARD and State Government have been giving importance to Dryland farming, Watershed Development and Pulses Development, these schemes should be given adequate credit support on a preferential basis wherever sponsored by Agriculture Department.

(d) Priority sholud also be given to loaning under tie-up arrangements like financing sugar-cane and tobacco ;

(e) While serving the members of the Societies, 15% and 6% of the loaning should be allocated to the Scheduled Caste and Scheduled Tribe farmers respectively ;

(f) Priority should be given to meet the credit needs of small and marginal farmers ;

(g) Non-farm credit should be extended only for the purpose identified by NABARD and for which refinance is available.

(h) Loans must be given to meet the requirements of Agricultural production according to scale of finance and should be in time and in adequate measures ;

(i) The utilisation of credit should be properly supervised at all levels.

6. The Co-operative Central Banks and the Primary Agricultural Co-operative Societies should also follow the following guidelines indicated below, in the sanction of S.T. and M.T. loans :

(i) Every member who has repaid his loan should be reserviced with a fresh loan subject to eligibility.

(ii) Consumption loans may be issued by the Primary Agricultural Co-operative Societies only when there is refinance from the Co-operative Central Bank or to the extent of funds allocated by Government to the Weaker Sections. These loans should invariably be linked with other income generating loaning programmes like IRDP, NREP. etc.

(iii) The cultivators' house-hold is usually one joint family and multiplicity of loans should, therefore, be scrupulously avoided for one extent of land only one loan should be available. Piling up of overdues owing to inability to repay from a single source of income should be avoided ;

(iv) Preparation of land register, credit limit applications and drawal applications, obtaining of declarations, creating charge on land and its registration, in respect of those who are proposed to be serviced with loans, should not be dispensed with under any circumstauces. All these records from the basis for scrutiny by supervising officials about the quality and quantity of lending, observance of timeliness etc., which aspects have to be taken due care of to lay solid foundations for the accelarated growth in future times.

(v) Deviations from the scales of finance prescribed, seasonality in lending and recovery determined by the technical Group will constitute serious violation ;

(vi) Provision of production loans to the L.T. loanees must be done unfailingly as this is the main objective of short term and long-term integration at the base level;

(vii) Credit expansion may be resorted to by the Co-operative Central Banks only when there is assured refinance coupled with

a matching effort in mobilisation of internal resources on a scale to be prescribed by the Andhra Pradesh State Co-operative Bank Limited;

(viii) Medium Term (Agril.) loans should not be sanctioned unless they are reimbursible as it may lead to locking of resources restricting manoeuvereability in the long run. Instead, long-term borrowings can be availed for the same purpose;

(ix) Agreements should be obtained from every S.A.O. loanee that he undertakes to sell his prodece through a prescribed agency and also authorises the society to obtain deductions from such sale of produce from the purchasing agency,

(x) As regards the nature of services to be rendered to the non-agriculturists, particularly to the landless Labourers etc., suitable schemes are available under NABARD refinance schemes and indiscriminate financing to unidentified and unproductive purposes should not be resorted to.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నక్రికల్):—అన్సర్సు తెలుగులోకి అనువదించి యిస్తామన్నారు. శాసనసభలో వస్తున్నటువంటి అన్సరు తెలుగులోకి అనువదించి అందిస్తామని అన్నారు. కాని మాకు ఆ విధంగా తెలుగు కాపీలు సప్లయి చేయడం లేదు. తెలుగుదేశంలో శాసనసభలో తెలుగులో ఎప్పటికి యిస్తారు? తెలుగు ఎప్పటికి అమలు పరుస్తారు? అసెంబ్లీలో తెలుగులో కాపీలు సప్లయి చేయండి.

శ్రీ యన్. యతిరాజారావు:—గైడు లైన్సు మాత్రము ఇంగ్లీషులో యివ్వడం జరిగింది. అన్సరు తెలుగులోనే యివ్వడం జరిగింది.

శ్రీ యన్. రాఘవరెడ్డి:—స్టేటుమెంటు కూడా తెలుగులోకి అనువదించి యిప్పించండి.

Mr. Speaker:—. Hereafter all the statements should be in Telugu.

శ్రీ యన్. యతిరాజారావు:— అవి రేపే పంపించే ఏర్పాటు చేస్తాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—మంత్రిగారు చెప్పినది పచ్చి అబద్ధం.

మిస్టర్ స్పీకర్:—సత్యదూరమనండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో పెద్ద సంఖ్యలో బోగస్ సభ్యులను చేర్చిన సందర్భములో అ సమయంలో పెయిడ్ సెక్రటరీస్‌ను, చైర్మన్లను కిడ్‌నేప్ చేయడం, ఎం.పిస్.ను, ఎం.ఎల్.ఏ.ను కూడా ఖాతరు చేయకుండా వారి ఆధీనము తీసుకుని యిష్టము వచ్చినట్లు సభ్యులను చేర్చారు. సభ్యుడుగా చేర్చుకోవడానికి వారి

కుండవలసిన అర్హత ఏమిటి? Is it possible to give membership to so many people? What are the guidelines for getting membership? క్లుప్తంగా చెప్పండి. తరువాత యింకో సప్లిమెంటరీ అడుగుతాను.

శ్రీ యన్. యతిరాజారావు:- మొదట్లో ఉన్న సభ్యులు సంఖ్య 70 లక్షలు. ఎన్నికలకు ముందు సింగిల్ విండో సిస్టము తరువాత ఎన్నికలు ప్రకటించడానికి ముందు, ఎన్నికలు జరగడానికి ముందు సభ్యులు 41 లక్షలు మాత్రమే. అయితే 41 లక్షల సభ్యుల విషయంలో గైడు లైన్సు యివ్వడం జరిగింది. 18 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలని, యిల్లు కాని, వ్యవసాయ భూమి కాని ఉండాలనేది అందులో ఉంది. యిదివరకు వారు యిష్టము వచ్చినట్లు ఉండేది. కాని ఈ పద్ధతి మార్చడానికి ఒక్కరికి రెండు ఓట్లుకన్నా ఉండకూడదని యూనివర్సల్ గా ఒకే పద్ధతి ఉండాలని చేశాము. కొంత సభ్యత్వము ఎక్కువగా ఉంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోనగిర్):— మంత్రిగారు సమాధానం చెబుతూ సుమారు ఒక కోటి ఓట్ల లక్షల మంది సభ్యులు ఉన్నట్లు చెప్పారు. రైతులకు రుణ సౌకర్యాలు సహకార సంఘాల ద్వారా కల్పించడం జరిగిందా? ఇన్ క్రైం పే చేసిన వారికి ముందుగా పే చేసే ప్రతిపాదనమైనా ప్రభుత్వము దగ్గర ఉందా?

శ్రీ యన్. యతిరాజారావు:- ఈ సభ్యులకు 1986–87 సంవత్సరమునకు రుణము యిచ్చినది 231 కోట్ల రూపాయలు. 1987–88 సంవత్సరము సింగిల్ విండో సిస్టము వచ్చిన తరువాత పంపిణీ చేసినది 345 కోట్ల రూపాయలు. ఈ సంవత్సరము అంటే 1988–89 సంవత్సరములో అంటే జూను 30 వరకు 145 కోట్ల రూపాయలు యిప్పటికి యివ్వడం జరిగింది. పరపతి సౌకర్యాలు పెంచుతున్నాము. కొత్త సభ్యులకు పాత సభ్యులకు యిస్తున్నాము. చెల్లించిన వారికి తప్పనిసరిగా యిస్తున్నాము.

శ్రీ యన్. రాఘవరెడ్డి:— చెల్లించిన వారికి, క్రొత్తవారికి యిస్తున్నామని అన్నారు. 40 లక్షలు మాత్రమే సభ్యులంటున్నారు. ఈ 40 లక్షల సంఖ్య ఎన్నికలను తారుమారు చేసిన సంగతి మీ దృష్టికి రాలేదా? మెజారిటీని మైనారిటీ చేయడానికి నెలరోజులలో చేసిన సభ్యత్వమే అనే విషయం మన అందరికి తెలిసిన విషయమే, 30 ఏండ్ల నుంచి జరగనిది 15 రోజులలో జరిగినది. అది 40 లక్షల సంఖ్య మాత్రమే. 40 లక్షలు మాత్రమే చాలా గందరగోళం చేసింది. శాసనసభలో మీరు ఎస్యూరెన్సు యిచ్చారు. మీరు యింతవరకు చర్యలు తీసుకోలేదు. వీరినిఎప్పటిలోగా వీక్ అవుట్ చేస్తారు. గైడ్ లైన్సు పెడతామన్నారు. అది చేయలేదు. ప్రకృతి వైపరీత్యాల వలన కరువు ఏర్పడిన పరిస్థితులలో విపరీతమైన ఓవరుడ్యూస్ ఏర్పడినవి. వారికి వాయిదాలు యింతవరకు ప్రకటించలేదు. షార్టు టరము లోన్సు మీడియం టరము లోనుగా మార్చే అవకాశం ఎక్కడా కనిపించడం లేదు. కన్వర్టు చేస్తామని పోయిన సంవత్సరము ఎందుకు ప్రకటించలేదు. యిప్పటివరకు 145 కోట్ల రూపాయలు యిచ్చా

మన్నారు. దీనిని యింకా ఎక్కువ చేయడానికి మీరు ఏమి ప్రయత్నం చేస్తున్నారు? కన్వర్షను గురించి చెప్పండి. పిక్ అవుట్ గురించి చెప్పండి. ముందు ఈ రెండింటికి సమాధానం చెప్పండి.

8-50 ఉ. శ్రీ ఎన్. యతిరాజారావు :- అధ్యక్షా, ఇప్పుడు 73 లక్షల మెంబర్ షిప్‌లను వెరిఫై చేయడం జరిగింది. బోగస్ మెంబర్‌షిప్‌లని సభ్యులు అంటున్నారు. ఇన్ ఎలిజిబుల మెంబర్‌షిప్‌లని మేము అంటున్నాము. ఇన్ ఎలిజిబుల్ మెంబర్‌షిప్‌లను వెరిఫై చేయిస్తే ఇప్పటివరకు 72 వేల 945 మంది ఇన్ ఎలిజిబుల్ మెంబర్స్ అని తేలింది. అందులో 19 వేల మందిని తీసివేయడం జరిగింది. 53 వేల మందికి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఒకసారి మెంబర్‌గా చేసినవారిని తీసివేయడానికి 10, 15 రోజుల ముందు నోటీసు యివ్వడం అవసరం. ఆ 15 రోజుల నోటీసుపైన కూడా అది డి. ఎల్. సి. ఓ. వెరిఫై చేసిన తరువాత కమిటీ తీసివేయాలి కాని డి ఎల్. సి ఓ. తీసివేయడానికి అధికారం లేదు. కమిటీకి పంపిన తరువాత వారు కొంచెము ఆలస్యం చేయవచ్చు. అయినప్పటికీ కమిటీ తీసి వేయకుండా రిజిస్ట్రార్ తీసివేయడానికి అధికారం పెట్టుకొన్నాము. ఇన్ ఎలిజిబుల్ మెంబర్స్ అది ఎప్పుడయినా ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లయితే వెరిఫికేషన్‌లో వచ్చిన తరువాత వాటిని వెంటనే తీసివేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఏ ఏ జిల్లాలలో, ఏ ఏ మండలాలలో ఏవయితే కరువు ప్రాంతంగా ప్రకటింపబడ్డాయో వాటన్నిటికి కూడా ఆటోమేటిక్‌గా కన్‌వర్షన్ యివ్వడం జరిగింది. బ్యాంక్ సూపర్‌వైజర్స్ అంతా ఆ కరువు ప్రాంతాలకు వెళ్ళి అక్కడి వారితో స్టేట్‌మెంట్స్ తీసుకొని వాటన్నిటిని కన్‌వర్షన్‌కు పంపించడం జరిగింది. ఎక్కడయితే జరగలేదు అని మా దృష్టికి తెస్తే చర్య తీసుకొంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—కన్‌వర్షన్‌కు పెట్టిన రెండింటిని సభ ముందు పెట్టాలి.

శ్రీ ఎన్. యతిరాజారావు :—అధ్యక్షా, స్పెసిఫిక్‌గా మండలాలలో జరగవలసినవి జరగక పోయినట్లయితే అవి నా దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా చర్య తీసుకొంటాము.

శ్రీ సి. నర్సి రెడ్డి (మక్తల్) :—అధ్యక్షా, సింగిల్ విండో ఏర్పాటు అయిన తరువాత మెంబర్‌షిప్ చేసినవి 40 లక్షలు వుంటుందని మంత్రిగారు సెల విచ్చారు. ఈ 40 లక్షల మెంబర్లలో ఎంత మందికి అప్పులు ఇచ్చినారు? ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చారు?

శ్రీ ఎన్. యతిరాజారావు.—ఆ విధంగా నేను చెప్పలేను. కానీ మొత్తం మీద 1986-87 సంవత్సరం కన్నా 1987-88 వ సంవత్సరంలో దాదాపు ఒక వంద కోట్ల రూపాయలు ఎక్కువ ఇవ్వడ జరిగింది. సామాన్యంగా నూతనంగా చేరిన వాళ్ళకు తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుంది. అందులో ధావరికం ఏమీ లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అందులో నిజాయితి లేదు. నాకు తెలిసినంత వరకు క్రొత్తగా సభ్యులైన వారికి ఎవరికి కూడా అప్పులు యివ్వలేదు. పాత వారికి మాత్రమే ఎవరయితే తిరిగి చెల్లిస్తారో వారికి 10 శాతం, 15 శాతం, 20 శాతం వరకు ఇస్తున్నారు. ఒక వేళ క్రొత్త వారికి యిచ్చినట్లయితే ఈ 40 లక్షల సభ్యులలో ఎంత మందికి ఇచ్చినారనేది ఖచ్చితంగా చెబుతారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— నేషనల్ ఆయిల్ సీడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ క్రింద ఈ సంవత్సరం వచ్చిన 28 కోట్ల రూపాయలను ఎక్కువగా ఈ నూతనంగా చేరిన సభ్యులకు మాత్రమే యివ్వడం జరిగింది. ఎక్కువగా ఈ ఆయిల్ సీడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ క్రింద యిచ్చిన వారికే యివ్వడం జరిగింది.

శ్రీ డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి) :— మంత్రివర్యులు ఈ సభ్యత్వం చేర్పించే ముందు గైడ్ లైన్సు యిచ్చామన్నారు. ఆ గైడ్ లైన్స్‌లోనే సందిగ్ధం వుంది. గ్రామాలలో ఇండ్లువుండి, భూములు వున్న వారికి యివ్వాలి అన్నారు. ఇండ్లు ఒక్కటే వున్నా తప్పకుండా ఇప్పిస్తామని సభ్యత్వం చేర్పించిన సంఘటనలు కొన్ని వున్నాయి. ఇండ్లు ఒక్కటే వున్న వాళ్ళను చేర్పించిన తరువాత భూమి వున్న వాళ్ళకే లోన్స్ యిస్తాము, ఇండ్లు వున్న వాళ్ళకు లోన్ ఇవ్వమంటున్నారు. చేర్పించిన వాళ్ళందరికి లోనులు యిప్పించేదానికి ఈ ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకొంటుందా?

శ్రీ ఎన్. యతిరాజారావు :—అధ్యక్షా, ఫార్మింగ్ సెక్టార్ గాకుండా నాన్ ఫార్మింగ్ సెక్టార్‌లో కూడా లోను ఇవ్వడానికి నాబాడ్ వాళ్లు ఈ మధ్యనే ఉత్తర్వులు యిచ్చారు. 22 ట్రేడ్స్ యిచ్చారు. ఆ 22 ట్రేడ్స్‌కు సంబంధించిన ముఖ్యంగా గ్రామాలలో వుండే ఆర్టిజన్స్, అగ్రికల్చర్ లేబరర్స్‌కు సంబంధించిన వారికి వున్నది. ఆ ట్రేడ్స్‌ను సభ ముందు వుంచుతాను. వాటికి మాత్రమే రీ ఫైనాన్స్ చేస్తామన్నారు. అందుకొరకు డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ బ్యాంక్స్ అయినా, లేకపోతే సెంట్రల్ అపెక్స్ బ్యాంక్స్‌లో వాళ్ళ స్వంత ఫండ్స్ వున్నట్లయితే వాళ్లు ఇచ్చినతరువాత నాబాడ్ నుంచి రీ ఫైనాన్స్ చేసుకోడానికి అవకాశం వుంది. ఆ విధంగా జిల్లాకు ఒక కోటి రూపాయలు ఖర్చు పెట్టవచ్చని ప్రభుత్వం నుంచి బ్యాంక్స్‌కు అనుమతి యివ్వడం జరిగింది. బ్యాంక్స్‌కు వుండబడే ఆర్థిక పరిస్థితి వలన కొందరు ఖర్చు పెడుతున్నారు. కొందరు ఖర్చు పెట్టడం లేదు. నాన్ ఫార్మింగ్ సెక్టార్‌లో కూడా జిల్లాకు ఒక కోటి రూపాయలు ఖర్చు పెడుతున్నారు.

శ్రీ మహమ్మద్ జానీ ( గుంటూరు—I ) :— మంత్రిగారు యిచ్చిన సమాధానంలో నాన్ ఫార్మింగ్ మెంబర్స్‌కు కూడా రుణాలు యిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు ఈ సింగిల్ విండో సిస్టమ్ వచ్చిన తరువాత ఎంత మంది నాన్ ఫార్మింగ్ మెంబర్స్‌కు లోన్స్ యిచ్చారు? నా దగ్గర వున్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం గుంటూరు జిల్లాలో ఒకరికి కూడా లోన్స్ యివ్వలేదు. అక్కడ ఏమయినా యిచ్చారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :—జిల్లాకు ఒక కోటి రూపాయల వరకు యివ్వవచ్చని, వారికి గైడ్ లైన్స్, దరఖాస్తు ఫారములు యిచ్చి పంపించడం జరిగింది. ప్రాథమిక సహకార సంఘాలు జిల్లా బ్యాంకులలో వాటిని ప్రాసెస్ చేసిన తరువాత వారు ఇచ్చినా సరే, లేకపోతే వారు ఇక్కడకు పంపిస్తే ఇక్కడ అపెక్స్ బ్యాంక్ లోన్స్ యివ్వడానికి సిద్ధంగా వుంది. అంతేకానీ ఎంత మందికి ఇచ్చినారు అనేది నాకు తెలియదు. కోటి రూపాయల వరకు ఖర్చు పెట్టవచ్చని ఒక లిమిట్ మాత్రం పెట్టినాము.

శ్రీ మహమ్మద్ జానీ :—నాన్ ఫార్మింగ్ సెక్టార్ లో వున్న మెంబర్స్ కు అప్పు యిచ్చారా లేదా అనేది, ఎంత మందికి యిచ్చారనేది కావాలి.

శ్రీ ఎన్. యతిరాజారావు:—నాదగ్గర ప్రస్తుతం సమాచారం లేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్):—మంత్రిగారు చెప్పినది ఇన్ ఎలిజిబుల్ సభ్యత్వం, బోగస్ సభ్యత్వంలో నిర్వచనం చేసి చెప్పారు. అసలు ప్రీవియస్ బయిలాస్, ప్రజంట్ బయిలాస్ లో కూడా వ్యక్తిగత హామీపైన అప్పులు ఇవ్వడానికి మన కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులలో మొదటినుంచీ ఆచరణలో వున్నది. ఇప్పుడు ఇన్ ఎలిజబుల్ పర్సన్స్ అని కొంత మందిని రెడ్యూస్ చేశారు. ఎందుకు అలా చేశారు? ఇది ఎన్నికలకు ముందు ఇలాంటి వాళ్ళనందరిని కూడా డ్రూప్లికేటినయిజ్ చేసుకోకుండా, అనర్హాలను అర్హం చేసుకోకుండా సింగిల్ విండోను గెలుచుకోడానికి చేసిన వుద్దేశ్యం ఇందులో ఏమయినా వుందా? మాకు తెలిసింది ఏమంటే ఆ వుద్దేశ్యంతోనే ఈ 19 వేల మందిని తగ్గించారా? ఈ రెండు విషయాలు చెప్పకపోతే ఈవాళ్ళ గ్రామాలలో అప్పులు ఇవ్వలేక ఈ నిర్వచనంచేసి ఎన్నికలు అయిపోయిన తరువాత, గోడదాటిన తరువాత ఏదో చేసిన పద్ధతులలో చేస్తున్నారనేది అర్థం చేసుకోవచ్చునా? ఆ విషయం చాలా అవసరం?

9-00 ఉ. శ్రీ ఎన్. యతిరాజారావు:— నేను మెంబర్ షిప్ విషయంలో సవివరంగా యిదివరకే మనవి చేసాను. ఇన్ఎలిజబుల్ మెంబర్ షిప్ ఎన్నికలముందు చేసారు, దానిని తీసివేయడానికి చర్యలు తీసుకుంటున్నాము ఇక వ్యక్తిగత బాధ్యతమీద లోన్సు యిచ్చే పద్ధతి ఉన్నదా లేదా అనేది పరిశీలన చేస్తాను. ఎవరికి లోన్సు యివ్వకుండా సభ్యత్వము తొలగించే సందర్భంలేదు. సొసైటీ పరిధిలో వారికి నివాసం ఉండాలి. అట్లా నివాసం లేకుండా ఉంటేను, మెంబరు 18 సంవత్సరాలు లోపు ఉండి మైనారిటీ వయస్సులో ఉంటే లోన్సు రావు తప్ప మిగతావారికి సభ్యత్వము ఉంటుంది. ఏదో డబ్బు యివ్వలేమని సభ్యత్వము తీసివేసే సంఘర్భాలు లేవని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):—ఇపుడు షుగర్ సొసైటీలో అయితే నేనేవారికి మెంబర్ షిప్ అన్నారు. షుగర్ కు సంబంధించి కోఆపరేటివ్ సొసైటీలో 8 సంవత్సరాలు కంటిన్యువస్ గా ఫ్యాక్టరీకి షుగర్ కేన్ అమ్మితేనే సభ్యత్వం యిస్తామన్నారు. కాని యిప్పుడు గ్రామాలలో. సొసైటీలకు భూములు వున్నవారికి కూడా మెంబర్ షిప్ యివ్వడంలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :—సభ్యత్వము ఇవ్వడంలో కొన్ని గైడ్ లైన్సు ఉన్నాయి. దాని ప్రకారం అతనికి సొసైటీ పరిధిలో భూమికాని యిల్లు కాని ఉండాలి. ఆ గైడ్ లైన్సు చదువుతాను.

1. Whether the Member has attained majority,

2 Whether he is residing in that area; and

3 if not, whether he possesses land in that area

శ్రీ కె.సి. దివాకరరెడ్డి:—గైడ్ లైన్సు ఏర్పరచడంలో రూల్సులో డిఫెక్ట్సు ఉన్నాయి. అవి సవరించ కుంటారా? కడపప్రాంతమైన మా ప్రాంతంలో డిఫాల్టర్సు కాకూడదనే ఉద్దేశ్యంతో భార్యమెడలో మంగళ సూత్రాలు అమ్ముకుని కూడా సొసైటీలకు కట్టవలసిన లోన్సు కట్టివేయడం జరిగింది. అటువంటివారికి సొసైటీలలో తిరిగి అప్పు దొరకడంలేదు. సంఘాత సంగ్రగిరి దగ్గర ఉన్న భీమవరంలోని ఒక సొసైటీకి మూడుకోట రూపాయలు అప్పు యిచ్చారు. అది అల్లుడిదని యిచ్చారా? లేక ఏ బేసిస్ మీద యిచ్చారు? లోన్సు మరల యిస్తారని భార్య మంగళసూత్రాలు కూడా అమ్మి బకాయిలు తీర్చడం జరిగింది. అటువంటివారికి సభ్యత్వం లేకుంటున్నారు. దానికి మంత్రి గారు సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:—సభ్యుల ప్రశ్నకు సమాధానం రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఇపుడు ప్రశ్న ఏమిటంటే మంగళసూత్రం అమ్ముకొని సభ్యులు బాకీలు తీర్చినా లోన్సు రావడంలేదంటున్నారు. సభ్యులకు చాలా నష్టము, కష్టము జరుగుతున్నదని సభ్యులు అంటున్నారు,

శ్రీ ఎన్ యతిరాజారావు :—స్పెసిఫిక్‌గా ఏ ఏరియాకు సంబంధించిన బ్యాంకులో అప్పులు రావడంలేదో సభ్యులు వ్రాసి పంపిస్తే దానిమీద యాక్షను తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. కె సమరసింహరెడ్డి:—ఇపుడు ప్రభుత్వం ఎలాంటి చెక్ చేయనందువల్ల ఒక సొసైటీకి 3 కోట్ల రూపాయలు యిచ్చారు ? ఎవరబ్బ సొమ్మని యిచ్చారు ?

శ్రీ ఎన్ యతిరాజారావు :—ఇపుడు రాష్ట్రంలో 4,500 సొసైటీలు ఉన్నాయి. అందువల్ల ఏ సొసైటీకి డబ్బు యివ్వడం జరిగిందో స్పెసిఫిక్‌గా అడిగితే నేను సమాధానం తరువాత చెబుతాను. నా దగ్గర రికార్డు ఉండదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):—సొసైటీల పరిధిలో భూములు లేనందువల్ల అప్పులు యివ్వడంలేదు. ఇపుడు నివాసం సొసైటీపరిధిలో ఉండి భూములు ప్రక్క మండలంలో ఉన్నాయి కాబట్టి ఖరీఫ్ పంటలకు లోన్సు యివ్వమంటున్నారు. ఇపుడు ఉన్న గైడ్ లైన్సు ప్రకారం సభ్యత్వం రావడము లేదు. ఆ గైడ్ లైన్సును సవరించి ప్రక్క మండలంలో భూములు ఉన్నవారికి కూడా లోన్సు వచ్చేలా చూస్తారా ?

శ్రీ ఎస్. యతిరాజారావు : వేరొక మండలంలో భూములు ఉంటే వారికి లోన్సు యివ్వడానికి అవకాశం లేదు. ఇపుడు బాన్సువాడ ఎం.ఎల్.ఏ. వెంకటేశ్వర్లుగారు యీ బోర్డరింగ్ మండలాల విషయంలో గైడ్ లైన్సు సవరించాలని రిప్రజెంటేషన్ యిచ్చారు. అది ఏ విధంగా చేయాలన్నదే ఆలోచన చేస్తున్నాము.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :-- మనకు రాష్ట్రములో ఉత్పత్తి పెంచడానికి క్రెడిట్ ఫెసిలిటీస్ కావాలి. కొన్ని సొసైటీలలోని సభ్యులు లోన్సు కొరకు — యిప్పుడు దివాకంరెడ్డిగారు చెప్పినట్లు సభ్యులు తమ భార్యల మంగళసూత్రాలు అమ్ముకొని పాత బాకీలు తీర్చడం జరిగింది. అటువంటి సొసైటీలలో సభ్యులకు అప్పులు యివ్వడంలేదు కాని కొన్ని సొసైటీలలో పాత అప్పులు క్లియరెన్సు చేయకపోయినా కోట్లాది రూపాయలు అప్పుగా యిచ్చారు. కాబట్టి ఏ సొసైటీలో అయితే అప్పులు క్లియర్ చేస్తారో వారికి అప్పు యివ్వడానికి ప్రయత్నం చేస్తారా ? రెండవది ఇపుడు రూపాయి డీవాల్యూ వల్ల, ఇన్‌ఫ్లేషన్ వల్ల కాస్టు ఆఫ్ ప్రొడక్షన్ పెరిగింది. అందువల్ల అప్పులు సొసైటీలు యిస్తున్నవి రైతులకు సరిపోవడంలేదు. కాబట్టి లోన్సు ఎమౌంటు పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ? తరువాత 3 కోట్ల రూపాయలు ఒక సొసైటీకి ఏ విధంగా అప్పు యిచ్చారో కూడా మంత్రిగారు చెబుతారా ?

శ్రీ ఎన్ యతిరాజారావు:—3 కోట్ల రూపాయలు సొసైటీకి ఏ విధంగా అప్పుగా యివ్వడం జరిగిందో తెలుసుకొని సభకు సమాచారం అందజేస్తాము. తరువాత ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు రీ పేమెంటు ఎవరు అయితే చేసారో వారికి క్రెడిట్ మరల యివ్వాలని గైడ్ లైన్సులోనే ఉంది. జిల్లా అధికారులకు, జిల్లాలలోని బ్యాంకుల యాజమాన్యాలకు కూడా రీ పేమెంటు చేసినవారికి మాత్రమే తప్పనిసరిగా అసిస్టెన్సు యివ్వాలని చెప్పడం జరిగింది. అటువంటిది జరగకపోతే తప్పనిసరిగా జరిగేటట్లు ఏర్పాట్లు చేస్తాను. ఇక బారోయింగ్ పవర్ విషయంలో సభ్యులు లోన్సు ఎమౌంటు పెంచాలన్నారు. ఇప్పటికే ఆ డబ్బు 7,000 రూపాయలు, 14,000 రూపాయలుగా చేయడం జరిగింది. షుగర్ కేన్ విషయంలో మెదక్ జిల్లానుంచి రిజల్యూషన్ వచ్చిన మీదట దాని విషయంలో కూడా 25,000 రూపాయల వరకూ పెంచడము జరిగింది

## హైదరాబాదు—రాయచూరు ప్యాసింజర్ రైలులో దోపిడి

43 —

*8313—సర్వశ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి), ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):— అంతరంగిక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు—రాయచూరు ప్యాసింజర్ రైలులో 5—3—88న పదిమందిగల ముఠా ఒకటి ఒక రైల్వే పోలీసును మరి యితరులను కాల్చి చంపి 4.5 లక్షల రూపాయలను దోపిడి చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసికొన్న చర్య ఏమి?

హోం, చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి శాఖమంత్రి (డా. కె. శివప్రసాద రావు):—

(అ) అవునండి, దోపిడి 4-3-88 తేదీన జరిగింది కాని 5-3-88 తేదీన కాదు.

(ఆ) హైదరాబాదు రైల్వే పోలీసు స్టేషనులో 25 (1) (a) ఐ.ఎ. చట్టంతోపాటు ఐ.పి.సి. 396, 397, 332 సెక్షన్ల క్రింద నేరం నెం. 29/88 గా ఒక కేసును నమోదు చేయడం జరిగింది ఈ కేసును హైదరాబాదులోని బందిపోటు నిరోధక విభాగం, సి.ఐ.డి విభాగం వారు దర్యాప్తు చేస్తున్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ సి హెచ్ విద్యాసాగర రావు:— ఈ సంఘటనకి సంబంధించిన విషయం గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నది స్పష్టంగా చెప్పడం జరిగింది. కాని మంత్రి గారు కనీసం ఈ జవాబులో అయినా ఏ చర్య తీసుకున్నారో వారు చెప్పడం లేదు. కేవలం నామమాత్రంగా ఎఫ్.ఐ.ఆర్. వ్రాయడమేనా? ఎంతమంది నేరస్తులను అరెస్టు చేశారు? ఎంత డబ్బు రికవర్ చేసినారు? ఒక వేళ ఎవర్నీ అరెస్టు చేయలేక ఏమీ రికవర్ చేయలేకపోతే దానికి కారణాలు ఏమిటి?

డా. కె. శివప్రసాద రావు:— ఈ దోపిడి తీవ్రవాదుల చేత జరపబడింది. ఒక బాధ్యత వహిస్తున్న అధికారి 4 వ తేదీన రైల్వే సిబ్బందికి ఇవ్వవలసినటువంటి జీతాలను పంచడానికి తీసుకు వెడుతున్న సందర్భంలో ఒక కానిస్టేబుల్‌ని చంపి ఒకతనిని గాయపరచి నాలుగున్నర లక్షల రూపాయలు దోపిడీ చేశారు. తరువాత కొద్ది రోజులకి పఠాన్ చెరువులో అరెస్టు అయిన విజయ్ కుమార్ ద్వారా దామోదర రెడ్డి మరో ముగ్గురు తీవ్రవాదులు ఈ దోపిడీ చేసి 4 లక్షల 450 రూపాయలు తీసుకపోయినట్లు తెలిసింది. ఈ దోపిడీ చేసిన తీవ్రవాదులు అండర్ గ్రవుండులో ఉన్నారు. వారిని పట్టుకోవడంకోసం ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తూ వుంది.

శ్రీ ఎ. నరేంద్ర:— బందిపోటు నిరోధక విభాగానికి అప్పజెప్పడం జరిగింది అన్నారు. ఇప్పుడు తీవ్రవాదులు అంటున్నారు. ఎవరికి అప్పజెప్పారు, ఏది నిజం? వారికే సరి అయిన అవగాహన ఉన్నట్లు లేదు.

డా. కె. శివప్రసాద రావు:— తీవ్రవాదులు బందిపోట్లు లాగ దోపిడి చేశారు. అందుకనే రైల్వేఫోర్సు, టాస్కుఫోర్సు డికాయిటీసెల్, సి.ఐ.డి. మొత్తం కలిసి ఈ విచారణ చేసే దాంట్లో నిమగ్నమయి ఉన్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.ఆర్. జగదేవ నాయుడు (చంద్రగిరి):— ఐన్నుటిలోను రైళ్ళలోను దోపిడీలు ఎక్కువ అయినాయి. ఇలాంటి దోపిడీలను నివారించే దానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు ఏమైనా తీసుకుంటదా?

శ్రీ ఎ. నరేంద్ర:— తీవ్రవాదులు బందిపోట్లు లాగ అంటున్నారు అంటే తీవ్రవాదులు చేశారు అనడానికి బందిపోట్లు లాగ అనడం ఎందుకు? జవాబులో బందిపోట్లు విభాగానికి అప్పజెప్పడం జరిగింది అన్నారు. ఇప్పుడు ఇద్దరు కలిసి చేస్తున్నారు అన్నారు, ఏది నిజం? అసలు ఈ కేసును పట్టుకునే అవకాశం, నిజానిజాలు ప్రజలకు తెలిసే అవకాశం ఉన్నదా ?

మిస్టర్ స్పీకర్:— స్టైప్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పబ్లిక్ ఇంటరెస్టులో డిస్క్లోజ్ చేయకూడదని వారు అట్లా చెప్పడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—తీవ్రవాదులు బందిపోట్లులాగ చేశారు అంటున్నారు, ఇది ఏమిటి అధ్యక్షా, స్పష్టంగా ఇన్వెస్టిగేషన్లో తేలలేదు కదా ?

డా. కె. శివప్రసాదరావు:— తీవ్రవాదులు చేశారు అని స్పష్టంగా గౌరవ సభ్యులకు చెప్పాను. చేసిన విధానం బందిపోట్లు లాగ ఉంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—తీవ్రవాదుల తీవ్రతని గురించి చెపుతున్నారా, ఈ మధ్యన జరుగుతున్న తీవ్రవాదుల దాడులకు దీనికి సంబంధం ఉంది అంటారా ?

డా. కె. శివప్రసాదరావు:—తీవ్రవాదులు గతములో ఇలాంటి చర్యలు చేసేవారు కాదు. ఆదాయం తగ్గడం వల్ల ప్రభుత్వం చర్యలు కఠినంగా ఉండడం వల్ల వారి పంథాను మార్చుకుని ఇట్లా చేస్తున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర:— తీవ్రవాదుల పంథా ఏమి మార్చుకున్నారని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది? వారి పంథా ఏమిటి ? వారి పంథాను మార్చుకున్నారని ప్రభుత్వం కన్ఫరమ్ చేసుకున్నారా ? తీవ్రవాదుల పంథా ఆంధ్రప్రదేశ్లో మారిందని అభిప్రాయపడుతున్నారా ?

డా. కె. శివప్రసాదరావు:—అధ్యక్షా, గతములో ఒక సారి మనవి చేశాము. ఇంతకు ముందు తీవ్రవాదులు వారి కార్యక్రమాల కోసము ఆర్థికమైన వసూల్లు బీడీ కంట్రాక్టర్ల నుంచి చేస్తూ ఉండే వారు ప్రభుత్వం దానిని గట్టిగా అరికట్టింది. అందువల్ల ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—అసలు ఈ కేసుల ఇన్వెస్టిగేషను దాని యొక్క అవగాహన మంత్రిగారికి ఉందా, లేదా ? తీవ్రవాదులు అంటే వారికి ఏ గ్రూప్తో సంబంధం ఉంది పి. డబ్ల్యుకి గాని నక్సలైట్లకి గాని సంబంధం ఉందా ? కమ్యూనిస్టు గ్రూప్ ఇన్వాల్వు అయినట్లయితే ఏ కోవకి ఏ గ్రూపుకి చెందిన వారు ? కాబట్టి ఇన్వెస్టిగేషన్ ఏమి లేకుండా సింపుల్గా మీరు ప్రిజ్యూమ్ చేస్తున్నారు. ఎస్యూమ్ చేస్తున్నారు.

డా. కె. శివప్రసాదరావు:— నాకు స్పష్టమైన అవగాహన ఉంది. స్పష్టమైన సమాధానం ఉంది. పరాన్ చెరువు ప్రాంతంలో అరెస్టు అయిన తీవ్రవాదులు రవి కుమార్ అలాగే వీరందరు పి. డబ్ల్యు గ్రూప్కి చెందిన వారు,

వారి దగ్గర వెపన్సు కూడా దొరికాయి. తీవ్రవాదుల దళంలో అరెస్టులు చేయడం జరిగింది. విజయకుమార్, దామోదరరెడ్డి ఇంకా ముగ్గురు కలిసి చేశారని తెలియజేశారు. స్పష్టమైన సమాచారం ఉంటె, కఠినమైన చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :—ఇటువంటి దోపిడీలు ఖాజీపేటతో సింగరేణి ఎక్స్‌ప్రెస్‌లో డోర్నకల్‌లో ఒక నెలలో రెండు సార్లు ఒకే ప్రాంతంలో రైలు మీద ఎటాకులు జరిగాయి. పోలీసు వారికి రెఫరు చేయడం చేతగాక అండర్ గ్రౌండులో ఉన్నవారి పేర్లు వ్రాసి వారి ఇన్ ఎఫిషియన్సి రుజువు కాకుండా చేసుకుంటున్నారు. ఒకే ప్లేసులో రెండు సార్లు ఎటాక్ జరిగింది. అసలు రైళ్లలో ప్రయాణం చేయడం రక్షణ లేకుండా ఉంది. దీనిమీద మీరు ఏమి చెబుతారు? పోలీసులు వారి చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకోడానికి ఫైల్సుమీద అట్లా వ్రాసుకోవడం ఎవరైనా అడిగితే అది చూపెట్టడం జరుగుతోంది. అవునంటారా, కాదంటారా?

డాక్టర్ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులు 'చేతకాక' అని అన్నదానిని నేను అంగీకరించను, అది సత్యదూరం. అయితే రైల్వేస్‌లో జరిగే దొంగతనాలు ఎక్కువగా ఇంటర్ స్టేట్ చాలా దూర ప్రాంతాలనుంచి వచ్చేవారు వెళ్లే వాళ్లు ఉంటారు కాబట్టి జరుగుతున్నాయన్న మాట వాస్తవం. విచారణ చేయడంలో కొంత అలస్యం జరిగితే జరగవచ్చు. కాని అసమర్థత అంటే నేను అంగీకరించను. 9-20 ఉ.

## పాలకొండలో సహకార చక్కెర కర్మాగారము

44—

* 7964-X-సర్వశ్రీ టి. చంద్రయ్య (పాలకొండ), కె. ఎర్రన్నాయుడు, జి. ఎస్. ఎస్. శివాజి (సోంపేట), ఎస్. వేణుగోపాలచారి :— చక్కెర, వక్ఫ్‌ల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) శ్రీకాకుళం జిల్లా, పాలకొండలో ఏడవ ప్రణాళికా కాలంలో సహకార చక్కెర కర్మాగారాన్ని ప్రారంభించుటకు వాటా ధనము లను వసూలు చేసిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, ఈ కర్మాగారం ఎప్పటికి ప్రారంభింప వచ్చును ; ఆ కర్మాగారపు పని ప్రస్తుతం ఏ దశలో నున్నది ?

చక్కెర, వక్ఫ్ శాఖా మంత్రి (శ్రీ ఎస్. ఫరూఖ్ ):—

(అ) అవునండి.

(ఆ) దాదాపు 22 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మింప దలచిన పాలకొండ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి ఆగస్టు చివరి వారంలోగానీ, సెప్టెంబరు మొదటి వారంలో గాని గౌరవ ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేయడం జరుగుతుంది.

శ్రీ శి. కాశయ్య :— అధ్యక్షా, మా జిల్లాలో ముఖ్యంగా నా నియోజక వర్గంలో వంశధార గ్యారేజి వి పా షన్ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ... లోగాని ... గాని ఈ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తామన్నా ... ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తా నేది తెలియజేయ ...

శ్రీ ఎన్. ఫరూఖ్ :— ఇది చెప్పడం కష్టం.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— శ్రీకాకుళం జిల్లాలో రెండవ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం మంజూరు చేసినందుకు చాలా సంతోషం. షుగర్ ఫ్యాక్టరీతోపాటు ఏమైనా అనుబంధ పరిశ్రమ పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? షుగర్ ఫ్యాక్టరీతో పాటు ఆల్కహాల్ పరిశ్రమను గూడా మంజూరు చేసినట్లు పత్రికలో వచ్చింది అది వాస్తవమేనా?

మిస్టర్ స్పీకర్ :— ముందు షుగర్ ఫ్యాక్టరీ రానివ్వండి, తరువాత అనుబంధ పరిశ్రమలు వస్తాయి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— ఆ ఆలోచనఉంటే చెప్పాలని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

గౌరవ సభ్యుడు :— పాలకొండ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోకి 14 మండలాలు తీసుకోవడం జరిగింది. కాని ప్రక్కనే వున్న మండలాన్ని షుగర్ ఫ్యాక్టరీ పరిధి లోకి తీసుకురాక పోవడానికి కారణం ఏమిటి?

శ్రీ ఎన్. ఫరూఖ్ :— మొన్ననే రెజల్యూషన్ పాస్ చేశాము. తప్పకుండా తీసుకొంటాము.

## హైదరాబాద్ "పబ్లిక్ స్కూలు" ను ప్రైవేటు యజమాన్యానికి అప్పగించుట

45—

*9100 — సర్వశ్రీ ఎ. మహీపాల్ రెడ్డి (ఆర్మూర్) ఎం. కాశి రెడ్డి (కనిగిరి):— విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ను ప్రయివేటు యజమాన్యానికి వదలి పెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కారణములేవి;

(ఇ) హైదరాబాద్ పబ్లిక్ స్కూలుకు నిర్దేశించిన ప్రభుత్వ స్థలం ఎంత; ప్రస్తుతం వారి అధీనంలో అసలు ఎంత స్థలం ఉన్నది?

విద్యాశాఖా మంత్రి (శ్రీ పి. ఇంద్రా రెడ్డి):— (అ) లేదండీ.

(ఆ) ప్రశ్నకు తావులేదు.

(ఇ) హైదరాబాదు పబ్లిక్ స్కూలుకు 185 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది ప్రస్తుతం వారి అధీనంలో వాస్తవంగా ఎంత భూమి ఉందో తెలుసుకోడానికి సర్వే సెటిల్‌మెంటు శాఖ వారిని నివేదిక ఇవ్వవలసిందిగా కోరడమైంది నివేదిక రావలసి ఉంది.

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి:— అధ్యక్షా, గత సంవత్సరం హైదరాబాదు పబ్లిక్ స్కూల్ ప్రింట్ చేసిన బ్రోచర్‌లో దానికి వున్న స్థలం 120 ఎకరాలుగా పేర్కొనడం జరిగింది. ప్రభుత్వమేమో 185 ఎకరాలు ఇచ్చామంటున్నారు. అంటే మిగిలా 65 ఎకరాల స్థలం ప్రస్థానానికి కనిపించడంలేదు. ఈ విషయమై మంత్రిగారి నుంచి స్పెసిఫిక్ అన్సర్ కోరుతున్నాను. హైదరాబాదు పబ్లిక్ స్కూల్ ఎప్పుడో మొదలైంది? అది ప్రారంభమైనప్పుడు అందులో వున్న సొసైటీ సభ్యులు ఎవరు? ఈనాడు వున్న సభ్యులు ఎంతమంది?

శ్రీ ఎన్. ఇంద్రారెడ్డి —అధ్యక్షా, 1922 లో నాటి జాగిర్దార్ల పిల్లలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను గరపడానికి పెద్దలందరూ కలిసి స్థాపించిన సంస్థ ఆనాడు వున్న పేక్‌ఫీల్ ద్వారా ఈ సంస్థను స్థాపించడం జరిగింది. ఇంగ్లండ్‌లోని ఈటన్ రిగ్‌బై అనే పబ్లిక్ స్కూల్ ప్రాతిపదికగా ఈ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించడం జరిగింది. 1923 నుంచి 1951 వరకు కొందరు జాగిర్దార్లు దీనిలో సభ్యులుగా వుండి నిర్వహిస్తూ వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా 1951–52లో ఒక సొసైటీని స్థాపించి శ్రీ బూరుగుల రామకృష్ణరావు గారు, అప్పటి ఎడ్యుకేషన్ సెక్రెటరీ శ్రీ ఎల్. ఎస్. గుప్తగారు, డైరెక్టర్ అఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ సూర్యనారాయణ సభ్యులుగా వుండడం జరిగింది. అదేవిధంగా ఉస్మానియా వైస్‌ఛాన్సలర్, ఫైనాన్స్ సెక్రెటరీ, ఆ విద్యా సంస్థలో చదువుతున్న ఒక విద్యార్థి, జనరల్ బాడీ నామినేట్ చేసిన ఇద్దరు సభ్యులతో ఈ సొసైటీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుండేది. అయితే ఈ మధ్యకాలంలో విద్యాశాఖ సెక్రెటరీగాని, డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గాని, ఫైనాన్స్ సెక్రెటరీగాని—రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో దీనితో ఏమాత్రం సంబంధంలేని అందులోని పెద్దలందరూ కలిసి 5 నెలల క్రితం నుంచి ఈ పబ్లిక్ స్కూల్ సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. అంటే అంతకు ముందు మొత్తం 9 మంది సభ్యులు ఉంటే వారు ప్రభుత్వపరంగా వున్న 3 సభ్యులను తొలగించి, మిగతా అరుగురు ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకొని అది జాగిర్దారుల పిల్లలకోసం ఏర్పాటుచేసింది కాబట్టి ఇందులో ప్రభుత్వాధికారుల ప్రమేయం లేదని అనడం జరిగింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండ మీరు ఇలాంటి కార్యక్రమాలు చేయడం మంచిది కాదని ఆ స్కూల్ ప్రిన్సిపాల్‌కు విద్యాశాఖ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానిపై వాళ్ళు హైకోర్టుకు వెడితే తాత్కాలిక ఇంటరిమ్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. కోర్టులో తుది నిర్ణయంకోసం రాష్ట్రప్రభుత్వ పరంగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి:—సుమారు వ.ద కోట్ల ప్రాపర్టీ వున్న హైదరాబాదు పబ్లిక్ స్కూల్ కు ప్రభుత్వం బిల్డింగ్స్ ఇచ్చి, ప్రభుత్వ భూములు ఇచ్చి, ప్రతి సంవత్సరం దానిని మెయిన్ టెయిన్ చేయడానికి ప్రభుత్వం గ్రాంట్స్ కూడా ఇస్తారంటే ఈ రోజు కేవలం 15 మంది సభ్యులు వున్న ఒక సొసైటీ దీనిని మొనాపలీ చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకొంది. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ప్రప్రథమముగా ఈ సొసైటిని ఏర్పాటుచేసినప్పుడు బూరుగుల రామకృష్ణారావు, తదితర విద్యావేత్తలు సభ్యులుగా వుండేవారు. గాని ఈనాడు వున్న 15 మందిలో విద్యావేతలు ఎవరూ లేరు. అవుతే పారిశ్రామిక వేత్తలు లేకపోతే భూస్వామ్య, భూస్వామ్య వర్గాలకు చెందిన ప్రతినిధులు ఉన్నారు.

కేవలం 15 మంది సభ్యులు వున్న ఈ సొసైటీలో మరింత మంది సభ్యులుగా చేరడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందా? ఇక రెండవ విషయం ఏమిటంటే దీనిపై ప్రభుత్వ కంట్రోలు ఎంతవరకు ఉంది? డి ఇ ఒ. ఇన్స్పెక్షన్ గాని, తదితర ప్రభుత్వాధికారుల ఇన్స్పెక్షన్ గాని జరుగుతున్నదా? ఈ స్కూల్ బాగోగుల గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుందో చెప్పాలని కోరుతున్నాను.

Mr. Speaker:—Now that the issue is sub-judice there is no question of discussion here. Let the Court give its decision, then the Government will take necessary steps to improve the school.

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి(మలకపేట):— అధ్యక్షా, సబ్ జ్యుడిస్ కాని విషయాలను అడగదలచుకున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. కాశిరెడ్డి:—అధ్యక్షా, ఈ యొక్క పబ్లిక్ స్కూల్ కు యిప్పటివరకు ప్రభుత్వం అప్పుగా యిచ్చింది ఎంత? 1970 నుండి ఇప్పటివరకు ఎంత యిచ్చింది? ఈ స్కూల్ లో ప్రవేశాల విషయంలో రిజర్వేషన్స్ ఖచ్చితంగా పాటించడం జరుగుతున్నదా? పేద వాడు కనీసం ఆ ఆవరణలోనికి పోవడానికయినా వీలు ఉందా? ఇది సంక్షేమ ప్రభుత్వం. పేదవారి, బడుగు వర్గాల వారి సంక్షేమం కోసం పాటు పడుతున్నది.

మిస్టర్ స్పీకర్: ఉపన్యాసాలలోకి పోకుండా, ఫ్యాక్ట్స్ వివరించండి. వారు వేసిన రిట్ పిటిషన్ లో ప్రభుత్వానికి సంబంధం లేదనీ, అది ప్రైవేటు కాబట్టి కనుక ప్రభుత్వం యింటర్ ఫియర్ గాకూడదనీ బేసిక్ గా ఒక క్వశ్చన్ రెయిజ్ చేయడం జరిగింది

శ్రీ యం. కాశిరెడ్డి:—అధ్యక్షా, ప్రభుత్వం ఆ పబ్లిక్ స్కూల్ కు ఎన్ని లక్షల రూపాయలు లోన్ గా యిచ్చింది? ఏవయినా సెక్యూరిటీలు తీసుకొని లోన్ యిచ్చిందా? అనే వివరాలు కావాలి.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :—అధ్యక్షా, నేను కొన్ని సబ్జ్యాడిస్ కాని విషయాలు అడగదలచుకొన్నాను. ఎవరు స్కూల్ అడ్మినిస్ట్రేషన్ చూస్తున్నారో, మొదలయిన పాలనా విషయాలలోకి పోదలచుకోలేదు. ఇంతకు ముందు ప్రభుత్వం వారికి యిచ్చిన భూమి తమ దగ్గర లేదని, తమ దగ్గర యింత మాత్రమే వుందనీ చెబుతూ వారు ప్రకటించారు. మిగతా భూమి ఎక్కడికి పోయింది? ఆ భూమిని ఆక్రమించిన వారు ఎవరు? ఆ విషయంలో ఈ ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తున్నదా? (2) హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బ్రాంచ్‌ను రామానంతపురంలో ఒకటి ప్రారంభించారు. నా కాన్‌స్టిట్యూయెన్సిలో 4, 5, తరగతులు కాగానే విద్యార్థులను అక్కడి నుండి షిఫ్టు చేస్తున్నారే కాని, స్కూల్‌లో తరగతులను పెంచడం లేదు. స్కూల్‌ను పెంచడానికి విద్యాశాఖ మంత్రిగారు ఏమయినా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—అధ్యక్షా, మహిపాల్‌రెడ్డిగారు అడిగిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పరంగా 1972 నుండి 1983 వరకు ఒక కోటి 30 లక్షల రూపాయల వరకు విద్యాసంస్థకు సహాయం అందించడం జరిగింది. 150 ఎకరాల భూమిని సాలీనా ఒక రూపాయి (ఎకరానికి) రాష్ట్రప్రభుత్వానికి చెల్లించే ప్రాతిపదికపైన 150 ఎకరాల భూమిని యిచ్చిన మాట వాస్తవమే. ఒక కోటి 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా రాష్ట్రప్రభుత్వం అందించింది. స్థలానికి సంబంధించి 150 ఎకరాల విషయంలో అనుమానాలు వున్నాయి. సర్వే చేసి రాష్ట్రప్రభుత్వానికి వివరాలను పంపించవలసిందిగా సెటిల్‌మెంట్ వారికి వ్రాయడం జరిగింది. వారి రిపోర్టు అందగానే వారం, పది రోజుల్లో చర్యలను తీసుకుంటాము.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :—అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—ఇంద్రసేనారెడ్డిగారు అడిగిన విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. రామానంతపురం స్కూల్ బ్రాంచ్‌లో తరగతులను పెంచే విషయంలో సమన్వయం చేసి, నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :—అధ్యక్షా, రామానంతపురం స్కూల్ ఆల్‌రెడీ డెవలప్ అయింది. నేను అడిగేది నా కాన్‌స్టిట్యూయెన్సీలోని వనస్థలిపురంలో వున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బ్రాంచ్‌ని గురించి. ఇక్కడ 5 సంవత్సరాల క్రితం బ్రాంచ్ పెట్టినప్పటికి యిప్పటివరకు యింప్రూవ్‌మెంట్ ఏమీ లేదు. క్లాస్‌లను పెంచడానికి ఏమి చర్యలను తీసుకుంటారు అని మంత్రిగారిని అడిగితే, రామానంతపురం విషయం చెబుతున్నారు. నా కాన్‌స్టిట్యూయెన్సీ రామానంతపురం కాదు. నేను నా కాన్‌స్టిట్యూయెన్సీలో వున్న వనస్థలిపురంలోని స్కూల్ గురించి అడుగుతున్నాను.

పి. ఇంద్రారెడ్డి :—హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లోని ఒక భాగం హైదరాబాద్‌లో, రెండవభాగం రామానంతపురంలో వుంది. రామానంతపురం యొక్క బ్రాంచ్ ఒకటి వనస్థలిపురంలో వుంది. దీని విషయంలో ప్రభుత్వం తప్పనిసరిగా చర్య తీసుకోని డెవలప్ చేస్తుంది.

మిస్టర్ స్పీకర్ :— సభ్యుల కోరికపైన ప్రశ్న నెం. 46ను (8338) పోస్టుపోన్ చేస్తున్నాము.

## గుంతకల్ డివిజను కోళ్ల అభివృద్ధిసంస్థలో నిధుల దుర్వినియోగము

47—

*8863—సర్వశ్రీ ఎన్. గాధి లింగప్ప (గుత్తి), జి. నాగిరెడ్డి(ధర్మవరం), యస్. వేణుగోపాలచారి (నిర్మల్), ఎం. బాలకృష్ణారావు (గన్నవరం), ఎన్. రామకృష్ణ (అనంతపూర్), బి జనార్ధన్ (చెన్నూరు), శ్రీమతి పతి మహెమ్మ (పెనుగొండ):—పశు సంవర్ధక, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్ర మాంసం మరియు కోళ్ల అభివృద్ధి సంస్థ యొక్క గుంతకల్ మరియు తాడిపత్రి విభాగం మార్కెటింగు అధికారి (శ్రీ) బి రాముడు, సుమారు 18 లక్షల రూపాయలను దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, ఈ విషయంలో తీసికొన్న చర్య ఏమి ?

పశు సంవర్ధక, మత్స్య పరిశ్రమ శాఖా మంత్రి (శ్రీ ఆర్. సత్యనారాయణ) — (అ) అవునండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాంసం, కోళ్ళ పరిశ్రమాభివృద్ధి సంస్థలో వెటర్నరి ఆఫీసరుగా తాను పనిచేస్తున్న కాలంలో (1977) నుండి 1985 వరకు వివిధ సందర్భాలలో అనేక అపరాధాలకు, నీతి బాహ్యమైన చర్యలకు పాల్పడ్డం ద్వారా ఈ సంస్థకు రూ. 17.61 లక్షల మేరకు నష్టాన్ని ఆ అధికారి కలిగించారు.

(ఆ) ఈ కేసుపై విచారణ పెండింగులో వుండగా 1—3—86 తేదీ నుండి ఆ అధికారిని సస్పెన్షనులో వుంచడం జరిగింది. కర్తవ్యాన్ని ఉపేక్షించిన అధికారిపై మోపిన అన్ని ఆరోపణలు రుజువయ్యాయని విచారణ నివేదిక తెలియ జేసింది. నేర ప్రవృత్తితో ఆయన చేసిన తప్పుడు లావాదేవీలు దుర్వినియోగం మూలంగా ఈ సంస్థకు వచ్చిన అధిక నష్టాలను తిరిగి వసూలు చేయడమే కాకుండా సర్వీసు నుండి బర్తరఫ్ చేయాలనే తాత్కాలిక శిక్షను తెలియపరుస్తూ (సస్పెన్షనులో వున్న) ఆ అధికారికి 26—9—1987 తేదీన సంజాయిషీ నోటీసును జారీ చేయడం జరిగింది. శాఖీయ విచారణ జరపడమే కాకుండా ఈ కేసును నేర పరిశోధన శాఖలోని నేర విభాగానికి పంపడం జరిగింది. ఆ దర్యాప్తు కొనసాగుతుంది. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ సి. సి. ఎ. నియమావళిలోని 17 (1) నియమం ప్రకారం తనకు సంజాయిషీ నోటీసు జారీ చేయడానికి అధికారం

లేనందున, తనను పేరెంటు డిపార్టుమెంటుకు తిరిగి పంపివేయవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నెం. 15'4/ 5 రిట్ పిటిషను ఆ అధికారి దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 26-9-87 తేదీనాటి తమ తీర్పులో ఈ సంస్థ జారీచేసిన సంజాయిషీ నోటీసును త్రోసిపుచ్చి విచారణ రికార్డులతోపాటు ఆ అధికారిని ప్రభుత్వ శాఖకు పంపివేయవలసిందిగా రాష్ట్ర మాంసం, కోళ్ళ పరిశ్రమాభివృద్ధి సంస్థను ఆదేశించింది ఆంధ్రప్రదేశ్ సి. సి. ఎ. నియమావళిలోని 17 వ నియమం ప్రకారం ప్రభుత్వం తగు చర్య తీసుకుంటున్నది. హైకోర్టు ఆదేశించిన విధంగా కూడా ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది

శ్రీ ఎన్. గాది లింగప్ప :— అధ్యక్షా, మీట్ అండ్ పౌల్ట్రీ డిపార్ట్మెంటులో యింకా చాలా మంది ఉద్యోగులు లక్షలాది రూపాయల డబ్బును దుర్వినియోగం చేశారు. అనంతపురంలో ఇలాంటి మరొక అధికారి రూ 24 లక్షలు దుర్వినియోగం చేశాడు. మీట్ అండ్ పౌల్ట్రీ డిపార్టుమెంట్ లో దాదాపు కోటి రూపాయల వరకు దుర్వినియోగం జరిగినట్లు నా అంచనా రైతుల నుండి కోడి గుడ్లు మొదలైనవి తీసుకొని వాటికి చెల్లించకుండా, వీరు దుర్వినియోగానికి పాల్పడ్డారు. వీరిని సస్పెండ్ చేశామన్నారు. రైతులు నష్టపోయిన డబ్బును ఎంత కాలంలోపల ఈ ప్రభుత్వం చెల్లిస్తుంది ?

శ్రీ ఆర్. సత్యనారాయణ :— అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా చాలా వరకు నష్టాలు వచ్చాయి రూ. 1,22 000 మొత్తం దుర్వినియోగం అయింది, 32 మంది అధికారుల మీద చర్యలు తీసుకుంటున్నాము. కొందరిని సస్పెండ్ చేశాము. కొందరు తప్పించుకొన్నారు. కొందరు హైకోర్టుకు వెళ్ళి కేసు దాఖలు చేసుకొన్నారు. వివిధ దశలలో ఉంది. తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. 9-40 ఉదయం

శ్రీ జి. నారాయణప్ప :—చర్యలు తీసుకోవడం సరే. రైతులకు ఇవ్వవలసిన డబ్బు ఎప్పుడు ఇస్తారు ?

(జవాబు లేదు)

మిస్టర్ స్పీకర్ :—క్వ.నెం. 48 (*6981) ప్రభాకరరావుగారు లేనందున వాయిదా వేస్తున్నాను. క్వ నెం.49 (*8546) సభ్యుని కోరికపై వాయిదా వేయడం జరిగింది.

సింగరేణి బొగ్గుగనులలో సమ్మెవలన నష్టము

50—

*7278-సర్వశ్రీ ఎం. మల్లేష్ (ఆసిఫాబాద్) ఎస్. చంద్రమౌళి (చీరాల), బి. జనార్ధన్ :—ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ?

(అ) 1986-87 సం.లో పనివారి సమ్మెవలన సింగరేణి బొగ్గు గనులకు అనేక కోట్ల రూపాయల నష్టం వాటిల్లిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, సమ్మెలను నివారించడానికి మరియు ఉత్పాదనను పెంచుటకు తీసికొన్న చర్య ఏమి ?

ముఖ్యమంత్రి తరపున అటవీ శాఖ మంత్రి (శ్రీ బి.ముద్దుకృష్ణమనాయుడు):—

(అ) అవునండీ.

(ఆ) సమ్మెల — నివారణకు ఈ క్రింది చర్యలను తీసుకోవడం జరిగింది.

1. రాజకీయ నాయకులుగాని, తోటి కార్మికులు గాని మరణించినపుడు కార్మికులు సమ్మెకు పూనుకోరాదని సింగరేణి కాలరీస్ కంపెనీ అధికార్లు కార్మికులకు నచ్చచెప్పారు. అంతేగాక, అట్టి సందర్భాలలో కార్మికులు పనిచేసి, ఆ రోజు తాము ఆర్జించిన వేతనాల నుండి మృతుల కుటుంబాల వారికి ఆర్థిక సాయం అందజేయవలసిందిగా కార్మికులకు సలహా ఇవ్వడం జరిగింది. ఈ సలహా కొంతవరకు సత్ఫలితాలు ఇచ్చింది.

2. చట్ట విరుద్ధమైన సమ్మెలకు సంబంధించి పారిశ్రామిక వివాదాల చట్టంలోని నిబంధనలు, క్రమశిక్షణా నియమావళి ప్రకారం సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదులను దాఖలు చేయడం జరిగింది. కంపెనీ నియమావళి ప్రకారం, విచారణలు జరిపిన తరువాత, సమ్మెలకు ప్రేరేపించి ఉసిగొలపడానికి బాధ్యులైన వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎం. మల్లేష్ :— అధ్యక్షా, మేనేజిమెంటు గవర్నమెంటుకి తప్పుడు సమాచారం ఇచ్చింది. దయచేసి వాయిదా వేయాలి.

మిస్టర్ స్పీకర్ :— వాయిదా వేస్తున్నాను.

(ప్రశ్న నెం. 50—17273—వాయిదా వేయబడినది)

స్వల్ప వ్యవధి ప్రశ్నలు— వాగ్రూప సమాధానములు

---

విద్యార్థి—ఉపాధ్యాయ నిష్పత్తి పెంపు

---

50—ఎ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 10069— ఐ శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల), శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి), శ్రీ వి. నరసింహారావు (కొత్తూరు) గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారము తెలియజేస్తారా !

(అ) విద్యా సంస్థలకు చెందిన అన్ని తరగతులలో విద్యార్థి—ఉపాధ్యాయ నిష్పత్తిలోని అసాధారణంగా పెంచుతూ ప్రభుత్వం ఇటీవల ఉత్తరువులు జారీ చేసినమాట నిజమేనా ?

(ఆ) అయితే, ఇది విద్యార్థుల విద్యపై ప్రతికూల ప్రభావం కలిగించడం లేదా ?

(ఇ) దీని ఫలితంగా ఉపాధ్యాయులను తొలగించడానికి అవకాశం ఏర్పడటం లేదా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ ధర్మారావు :—అధ్యక్షా, గతంలో ఉండే స్టూడెంట్స్, టీచర్స్ రేషియోలో హైస్కూల్సులో, కాలేజీలో స్టూడెంట్స్‌కి సీట్లు తగ్గించేట్లుగా ఇటీవల పత్రికలలో చూశాము. మంత్రిగారు లేదు అంటున్నారు ఒక్కొక్క టీచర్‌కు అదివరకున్న నిష్పత్తి రేటును పెంచుతూ, రూల్స్ సవరించిన వార్త నిజమా? ఆ వార్తను ప్రభుత్వం గమనించిందా? ప్రభుత్వం దానిని ఖండించలేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—గమనించాము. ఆ వార్త నిజం కాదు.

శ్రీ ఎ. ధర్మారావు :—ఇంటర్ మీడియేట్‌కు సంబంధించినంతవరకు సీట్లు 110 వరకు పెంచామన్నారు. అట్లాగే ఎడ్మిట్ చేసుకొంటున్నారు. వాస్తవమా? కాదా?

శ్రీ పి ఇంద్రారెడ్డి :—విద్యాసంస్థల విజ్ఞప్తుల మేరకు ఇంటర్ మీడియేట్ స్థాయిలో విద్యార్థుల సంఖ్య పెంచడం జరిగింది. 80 నుంచి 110 వరకు విద్యార్థుల సంఖ్య పెంచాము. తల్లిదండ్రుల, కళాశాలల ప్రిన్సిపాల్స్ విజ్ఞప్తి మేరకు ఆ విధంగా పెంచడం జరిగింది. విద్యాసంస్థలు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తే, ఎడిషనల్ గా సెక్షన్లు పెంచడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి —విద్యార్థి—ఉపాధ్యాయుల నిష్పత్తి విషయంలో మొన్న ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ పంచాయతీరాజ్ మంత్రిగారు, విద్యా శాఖ ఆటకం పెట్టడంవల్ల స్పెషల్ టీచర్లని తీసేసామన్నారు. దానివల్ల ప్రాథమిక పాఠశాలలో సింగిల్ టీచర్స్ స్కూల్స్‌లో 150 నుంచి 180 వరకు స్ట్రెంగ్త్ ఉన్నప్పుడు కేవలం ఒక టీచర్ అంటే కాయడానికే పనికి వస్తారు కానీ చదువుకోడానికి కాదు. దానిని ప్రభుత్వం గుర్తించి 20 వేల పోస్టులకు భర్తీ చేయడానికి ఆదేశించాలి

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— పంచాయతీరాజ్ శాఖామంత్రి గారికి స్పష్టం చేయడం జరిగింది 21 850 స్పెషల్ టీచర్స్‌ను నియమించడం జరిగింది. వారిలో 10 వేల మందికి పర్మనెంట్ పోస్టులలో ఉద్యోగాలు ఇవ్వడమైనది. ఆ 10,000 పోస్టులలో సింగిల్ టీచర్స్‌ను భర్తీ చేయడానికి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి అప్షన్ తొలగించి, ఈ కార్యక్రమం చురుకుగా చేపట్టడం కోసం ప్రయత్నిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఏకోపాధ్యాయ పోస్టులను బహు ఉపాధ్యాయ పోస్టులుగా చేస్తామన్నారు. వారికి ప్రమోషన్ ఇచ్చినప్పుడు, ఇవి ఖాళీగా ఉంచారు. గత సంవత్సరం నుంచి ఖాళీగా ఉన్నాయి. విద్యా

కాకుండా పోతున్నది. ఆ నాడు ముఖ్యమంత్రి గారు కూడా అంగీకరించారు. కనుక విద్యాశాఖ మంత్రి గారు, పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు కలిసి ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లి ఆ పోస్టులను భర్తీ చేసేలా చేయాలి. డి.ఎస్.సి అయిన తరువాత చేయాలి మళ్ళీ అంటే ఎట్లా? ఈ సంవత్సరం వృధా కాకుండా చేస్తారా

శ్రీ పి. ఇంద్రారెడ్డి: పంచాయతీరాజ్ శాఖ మరియు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు అధ్యాపకులను నియమించే కార్యక్రమం చురుకుగా సాగేట్లు చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):—ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తిని అధికారయుతంగా మార్చాలి అనధికారయుతంగా బాగా పెంచారు. 40 మంది పిల్లలకు ఒక టీచర్, కాదు, 100 పిల్లలకు ఒక్క టీచరు కూడా లేని దుస్థితి ఇప్పుడు కొనసాగుతున్న మాట వాస్తవమా? ఈ మధ్య మంత్రిగారు ఇంటర్ మీడియట్ లో దరఖాస్తు పెట్టుకొన్న ఏ విద్యార్థికైనా సీటు దొరకదు అనే మాట లేకుండా చేయడం జరుగుతుందని ప్రకటించారు. అటువంటప్పుడు ఆ నిష్పత్తి ప్రకారం టీచర్లని పెంచుతారా? ప్రత్యామ్నాయ మార్గం ఏమిటి? ఇదివరకున్న స్టాఫ్ అయితే, తాము వర్క్ చెయ్యలేమని, ఈ భారం మొయ్యలేమని అంటు న్నారు నిర్ణయం ఏమిటి?

శ్రీ పి. ఇంద్రా రెడ్డి : ఈ ప్యూపుల్, టీచర్ రేషియో. హయ్యర్ ఎడ్యుకేషన్ కు వర్తించదు కాకపోతే జూనియర్ కాలేజీలలో, కళాశాలల సంఖ్య, విద్యార్థుల సంఖ్య సర్వే డిమాండ్ చేయడం జరిగింది. అక్టోబరు, మార్చిలలో ఎస్.ఎస్.సి.లో 2,70,000 మంది విద్యార్థులు పాసయితే వారిని అందరినీ ఎకామడేట్ చేయడానికి జూనియర్ కాలేజీలున్నాయి. ఎక్కడా కూడా ఎడ్మిషన్ దొరకదు అనే ప్రశ్న లేదు. కాకపోతే ఒకే కాంబినేషన్ ఒకే కాలేజీలో ప్రవేశం దొరకడం అంటే సాధ్యం కాదు పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల విషయంలో డైరెక్టరుతో సమావేశం ఏర్పాటు చేసి, చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుంది.

శ్రీ. ఎం. ఓంకార్ :— ప్రాథమిక విద్య విషయంలో విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి విషయంలో వారు కాదన్నారు. వీరు అవునన్నారు. సరే, జూనియర్ కాలేజీలలో దరఖాస్తు పెట్టుకొన్న విద్యార్థులందరికి మొత్తంమీద ఆ కళాశాలల్లో కాకున్నా, మరొక వాటిలో చేర్పిస్తామన్నారు అది హామీగా తీసుకోవచ్చా? ఎం.పి.సి., సి.ఇ.సి గ్రూపులలో కొందరు విద్యార్థులు అప్లికేషన్ పెడితే, దొరకనపుడు మరొకదానిలో ఎడ్జెస్టు చేయడానికి దరఖాస్తులో తెలపకున్నా, ఉదారంగా ఆలోచించి అవకాశం ఇస్తారా?

శ్రీ పి ఇంద్రారెడ్డి : ప్రభుత్వం ఇచ్చిన హామీకి ఏ మాత్రం వెనక్కి తగ్గేది దు. వివిధ కాంబినేషన్స్‌లో, వివిధ కళాశాలలలో అం
తే ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ పి. వెంకటపతి :—కాలేజీలకు దరఖాస్తు పెట్టుకునేందుకు రేపు ఆఖరు
ది. కనుక డేట్ ఎక్స్‌టెండ్ చేయమనండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—ప్రత్యేకమైన పరిస్థితులలో రెండు రోజులలో
దా వారం రోజులలో కావాలి అంటే ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకో
నికి సిద్ధంగా వుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఇదివరకు ప్రభుత్వం విద్యార్థుల, టీచర్ల రేషియో
0 1 గా ఖచ్చితంగా ఆదేశాలిచ్చింది దానిని ఇప్పుడు పాటించడం లేదు.
దయినా పెంచాలా దానిని అంటే లేదు అన్నారు. పాత రేషియోనే ఉండటానికి
ప్రభుత్వం నిర్ణయిస్తుందా? ఒక వేళ ఉండే విద్యార్థుల సంఖ్యని బట్టి, పెంచడానికి
ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఒక వేళ ఆ విధంగా ఆలోచిస్తే ఎప్పటికి పూర్తి
స్తారు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అధ్యక్షా, మనకు తెలిసిన విషయమే. పెరుగు
న్న విద్యార్థులతోపాటు అధ్యాపకుల నియామకం చేయవలసిన మాట
ాస్తవమే. కానీ ఇక్కడ ఈ దేశ పరిస్థితులను బట్టి 1 40 టీచర్—విద్యార్థుల
రేషియో మెయిన్‌టెయిన్ చేయడం కష్టం. ఇంతమంది విద్యార్థులు ఉంటే
ంతమంది టీచర్స్ కావాలనేది ఉంది కానీ అలా చేయలేని పరిస్థితి ఉంది. కనుక
ఖాళీలున్న చోట్ల అధ్యాపకులను త్వరిత గతిని నియమిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— 40:1 అనేది హైస్కూల్ రేషియో.
ాలేజీలకు కూడా వర్తిప చేస్తారా?

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. గవర్న
మెంటు ఆర్డర్స్ ఉన్నాయి. 10:1 చేయమని.

మిస్టర్ స్పీకర్ :— సమాధానం చాలా క్లియర్‌గా వచ్చింది. 1:40
ండాలని కానీ మన దేశంలో అంతమంది టీచర్సును అపాయింట్ చేసే పరిస్థితి
లేదు. అందువల్ల విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది — కాలేజీల్లో గానీ,
స్కూల్స్‌లో గానీ.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కరవాన్) :— ఇప్పుడు హైదరాబాదు నగరం
పరిస్థితి చూస్తుంటే ప్రభుత్వ పాఠశాల్లో, ప్రైమరీ స్కూల్స్‌లో గానీ, మిడిల్
స్కూల్స్, హైస్కూల్స్ షిఫ్ట్ సిస్టం నడుస్తున్నది. 1000, 1200 మంది
విద్యార్థులు ఉంటున్నారు. వర్షాలు వస్తే పైన కప్పులు లేవు 1:40 అంటు
న్నారు కానీ 1 160 వరకూ సంఖ్య ఉన్నప్పటికి ఆ పాఠశాలల్లోని విద్యార్థుల
జల్ట్స్ జీరోగా ఉంటోంది. వీటిని సక్రమంగా నడిచేటట్లు చేస్తారా? జూనియర్
కాలేజెస్‌లో స్ట్రెంగ్తు పెంచమన్నారు. పెంచినప్పటికీ అక్కడ ఉన్నటువంటి
యాజమాన్యం పిల్లలను చేర్చుకోవడం లేదు. సీట్లు అయిపోయాయి అంటున్నారు.
11వ తేదీ వరకూ కూడా తీసుకొంటారన్న నమ్మకం లేదు. అందరికి అడ్మిషన్స్
ొరికేలా హామీ ఇచ్చి, టైం ఎక్స్‌టెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—పాసయిన అందరికి సీట్లు రావు. ఎలిజిబుల్ క్యాండిడేట్స్‌కు మాత్రమే ఇస్తారు. తక్కువ మార్కులు వచ్చిన వారికి ఎలా ఇస్తారు?

శ్రీ బి. బాల్ రెడ్డి :—సబ్జెక్ట్‌వైజ్, మెరిట్ ప్రకారం ఇస్తే ఇవ్వండి. కానీ అన్ని కాలేజెస్‌లోనూ పిల్లలకు సీట్లు దొరకడం లేదని గొడవ పెడుతున్నారు. స్టూడెంట్స్‌కు సరిపడా కాలేజీలున్నాయి. కానీ సీట్లు దొరకడం లేదు. దీని విషయంలో మేము కూడా ఒక మెమోరాండం ఇచ్చాము. దానికి వారు హామీ ఇచ్చారు. రోజూ వందల మంది మా వద్దకు వస్తున్నారు. మిగతా ఎం. ఎల్. ఏస్ వద్దకు కూడా వస్తున్నారు. అధ్యక్షా, మీ వద్దకు కూడా రికమెండేషన్ల కొరకు వస్తూండవచ్చు. దీనిని తట్టుకోలేక పోతున్నాము. ఎం. ఎల్. ఏ. గా ఉండికూడా రికమెండేషన్ చేసినా సీట్లు దొరకడం లేదు కనుక టైం ఎక్స్‌టెండ్ చేయమని అడుగుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఇంటర్‌మీడియట్‌లో ప్రవేశం కోరే విద్యార్థులకు ఒకే కళాశాలలో ఒకే కాంబినేషన్‌లో అడ్మిషన్స్ దొరకవు. అన్ని కళాశాలల్లోనూ అందరికీ సీట్లు ఇస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—సీట్లు ఎక్కడ ఖాళీగా ఉన్నాయో చెబితే, ఏ ఏ కాలేజెస్‌లో ఖాళీలున్నాయో మంత్రిగారు చెబితే, సీట్లు దొరకని విద్యార్థులను అక్కడికి పంపడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—ఇంటర్‌మీడియట్ బోర్డులో ప్రత్యేకంగా దీనికి ఒక సెల్ ఏర్పాటు చేసాము. రీజినల్ ఇంస్పెక్టింగ్ ఆఫీసరు ఉన్నారు. అక్కడికి వెళితే వారు వివరాలు చెబుతారు.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— జూనియర్ కాలేజెస్‌లో గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడయితే ఎక్కువ రష్‌గా ఉండి అడ్మిషన్స్ దొరకవో, అలాంటి చోట్ల ఆ కాలేజీ వాళ్లు అడిగితే అదనపు సెక్షన్ పెట్టడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇస్తుందా? ఎంతోమంది, బిసిలు, ఎస్.సిలు, ఎస్.టిలు సీట్లు దొరకక ఇబ్బంది పడుతున్నారు. అలాగే కోఆపరేటివ్ సెక్టారులో కాలేజెస్ పెట్టుకోవచ్చు అన్నారు. దానికి ఒక జి.ఓ. ఇష్యూ చేసారు. కొంతమంది కాలేజెస్ కొరకు అప్లికేషన్స్ పెట్టుకొన్నారు. ఎంక్వయిరీ రిపోర్ట్సు రావడం ఆలస్యం అయినందువల్ల అవి ఓపెన్ చేయలేదు. వాటికి ఆగస్టు వరకూ టైం ఎక్జెంప్షన్ ఇచ్చి, అడ్మిషన్లు తీసుకోవడానికి కూడా ఆగస్టు నెలాఖరు వరకూ పర్మిషన్ ఇస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—గ్రామీణ ప్రాంతాలలోని కాలేజెస్ విషయంలో ఆయా కాలేజీ ప్రిన్సిపల్స్‌తో ఒక సమావేశం ఏర్పాటు చేసాము. కోఆపరేటివ్ సెక్టార్ల విషయం నుంచి ప్రశ్న. కోఆపరేటివ్ సెక్టార్లలో జూనియర్ కళాశాలలు స్థాపించడం జరుగుతుంది. క్రొత్తగా పెడుతున్నారు కాబట్టి సమయం కావాలన్నారు. అవసరం అనుకొంటే సిలబస్ పూర్తి చేయడానికి కూడా ఏర్పాటు చేస్తాము.

జూనియర్, డిగ్రీ, ప్రాచ్యకళాశాలల్లో
ప్రవేశానికై విద్యార్థులు పడుతున్న
కష్టాలకు సంబంధించి.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 10/88-టి.:-శ్రీ కె ఆదెన్న (సంతనూతలపాడు) :— గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(ఎ) ఉపాధ్యాయుల నియామకంపై ప్రభుత్వం ఆంక్షలు విధించిన మాట నిజమేనా ?

(బి) ఉపాధ్యాయుల కొరత వలన అనేక ప్రభుత్వ పాఠశాలలో బోధనా పనికి అంతరాయం కల్గిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

(సి) అయితే, ఈ ఆంక్షలను ఎత్తివేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— (ఎ) అవునండీ.

(బి), (సి) బోధనా పనికి అంతరాయం కలగరాదనే విషయం దృష్టిలో ఉంచుకొని ఉర్దూ ఉపాధ్యాయుల నియామకంపై ఇప్పటికే ప్రభుత్వం ఆంక్షలను తొలగిస్తూ ఉత్తరువులను జారీ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలలోని అన్ని ఇతర ఉపాధ్యాయుల పదవుల నియామకలపై ఆంక్షలను ఎత్తివేయడానికి సంబంధించి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :— స్వల్ప వ్యవధి ప్రశ్నలు—వ్రాతపూర్వ సమాధానములు ముగిసినవి.

సభా కార్యక్రమము

శ్రీ ఏ. నరేంద్ర :— రూల్ 304 లో జూనియర్ కాలేజెస్‌తో బాటు, ఓరియంటల్ కాలేజెస్‌కు కూడా సంబంధించి ఉంది. దానికి కూడా అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— రూల్ 74 లో విద్యార్థులకు సంబంధించిన విషయాలే కాకుండా టీచర్స్ విషయం కూడా ఉంది. ఆ విషయమై ఆన్సర్ చేయడం జరిగింది. ఇంకేమయినా డౌట్స్ ఉంటే క్లియర్ చేస్తాను. ఓరియంటల్ కాలేజెస్ విషయం కూడా చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :— రూలు — 304 క్రింది అంశంలో, కాల్ ఎటెన్షన్‌లో కూడా స్టూడెంట్స్ అడ్మిషన్స్ గురించి, వారి ఇబ్బందుల గురించే వుంది కాబట్టి, అన్నీ కలిపి తీసుకుంటాము.

1. రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము.

జూనియర్, డిగ్రీ, ప్రాచ్యకళాశాలలలో ప్రవేశానికై విద్యార్థులు పడుతున్న కష్టాలకు సంబంధించి.

## 2. ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయము

### (1) జూనియర్ కళాశాలల్లో సీట్లను పెంచుటను గూర్చి

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :— అధ్యక్షా, మీరు అన్నీ కలిపి తీసుకున్నందుకు సంతోషం. ఇప్పటివరకూ జరిగిన చర్చలలో సభ్యులందరూ ఆందోళన వెలిబుచ్చారు. ప్రధానంగా జిల్లాలలో కానీ, పెద్ద పెద్ద పట్టణాలలో కానీ—కాలేజస్‌లో కాని, స్కూల్స్‌లో గానీ విద్యార్థులు చాలా మంది ప్రవేశానికి నోచుకోవటం లేదు. తీవ్రమైన ఆందోళన పరిస్థితి. బడ్జెటు సమావేశం సందర్భంలో కూడా చెప్పాము. ప్రైమరీ స్కూల్స్‌లో 25 వేల టీచర్లు ఖాళీలుంటే వాటిని ఫిలప్ చేయడం లేదు. ఒక్కొక్క స్కూల్‌లో 300 మంది ఉన్నప్పటికి ఒక్క టీచర్ కూడా లేని పరిస్థితి వుంది. త్రీ డేస్ బ్యాక్ మధిర నుంచి అకామడేషన్‌కు అవకాశం వుంది ఇంటర్ మీడియట్‌లో ఇంకొక సెక్షన్ చేయమని అడిగితే నిర్దాక్షిణ్యంగా డైరెక్టర్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ దానికి సరయిన సమాధానం ఇవ్వలేదు. ఓపెన్ కూడా చేయలేదు. విద్యార్థులు, కాలేజస్‌లో ఇంటర్మీడియట్ సీట్లలో కానీ, ప్రైమరీ స్కూల్స్‌లో గానీ, ఓరియంటల్ కళాశాలల్లో గానీ అడ్మిషన్స్ లేకుండా ఎన్నెన్నో అవస్థలు పడుతున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా వుంది. విద్యాశాఖ మంత్రిగారు చెప్పడమే తప్ప, టీచర్లను నియమించడం కాని, విద్యార్థులకు తగినన్ని సీట్లు ఏర్పాటు చేయడం గాని లేదు. ఈ నాడు ఫస్టు క్లాస్ స్టూడెంట్స్‌కు గానీ, సెకండ్ క్లాస్ స్టూడెంట్స్‌కు గాని కాలేజీలలో సీట్లు దొరికే అవకాశము లేదు. విద్యార్థుల అగచాట్లు అధ్వాన్నంగా వున్నాయి దీని మీద మంత్రిగారు స్పష్టమైన హామీ యివ్వాలి, ముఖ్యంగా ఓరియెంటల్ స్కూల్సులోగాని కాలేజీల్లో గాని సీట్లు యివ్వకుండా నిరాకరిస్తున్నారు. పరిస్థితి దారుణంగా వుంది. సాయంకాలం కాలేజీల్లో అడ్మిషన్స్ లేకుండా ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ప్రభుత్వము స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను. ఈ అవకాశము లేనందువల్ల చాలా మంది విద్యార్థులు నిస్పృహ చెందారు. ఇప్పటివరకు ఆలస్యంగా రిజల్ట్సు పబ్లిష్ చేసిన వాని విషయంలో వారినందరిని స్కూల్సులోగాని, కాలేజీలలోగానిచేర్చుకొనేటట్లు ఉత్తరువులు జారీ చేయాలి. కొత్త సెక్షన్స్ ఏర్పాటు చేయాలి. అందరికీ సీట్లు దొరికే అవకాశము కల్పించాలని మరొకసారి కోరుతూ దీనిపై స్పష్టమైన ఆదేశాలివ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు):—మంత్రిగారు అందరికి కాలేజీల్లో అన్ని సెక్షన్స్‌లో సీట్లు యిచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఒక విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అన్ని స్కూల్సు గాని అన్ని కాలేజీల్లో గాని రద్దీ లేదు. కొన్ని మాత్రమే రద్దీగా వున్నాయి. కొన్ని కాలేజీలలో లెక్చరర్స్ లేరు. ఉదాహరణకు నెల్లూరు జిల్లాలో బిట్రగుంట జూనియర్ కాలేజి, నా నియోజక వర్గం ఆత్మకూరు-ఉదయగిరి, రాపూర్ జూనియర్ కాలేజీలలో

లెక్చరర్ పోస్టులు 4 సంవత్సరాల నుండి ఖాళీగా వున్నాయి. ఇదివరలో ఎక్కడయినా లెక్చరర్ పోస్టులు ఖాళీగా వుంటే, అక్కడ వుండే ప్రిన్సిపాల్ పార్టుటైం క్రింద లెక్చరర్స్‌ను ఎపాయింట్ చేసుకొనే వారు ఇపుడా అవకాశం లేదు. ఇటీవల డైరెక్టర్, హయ్యర్ ఎడ్యుకేషన్ నుండి పార్టుటైం లెక్చరర్స్‌ను ఎపాయింట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. లెక్చరర్స్ లేని కాలేజీలకు విద్యార్థులు వెళ్లడం లేదు. దీనివల్ల లెక్చరర్స్ వున్న కాలేజీలలో రద్దీ ఎక్కువయింది. లెక్చరర్ పోస్టులు ఖాళీగా వున్నచోట రద్దీ లేదు. ఉదాహరణకు—ఆత్మకూరులో 240 సీట్లు వుంటే 60 అప్లికేషన్స్ వచ్చాయి. ఉదయగిరిలో అదే పరిస్థితి వుంది. అనేక కాలేజీలలో సీట్లున్నాయి. లెక్చరర్స్ లేరు. ఇంగ్లీషు, మాత్స్, లెక్చరర్స్ లేకపోతే, విద్యార్థులు ముందుకు రారు. అలాంటప్పుడు అన్ని కాలేజీల్లో అడ్మిషన్స్ ఇస్తామని చెప్పడం సమంజసంగాలేదు. పార్టుటైం లెక్చరర్స్‌ని ఎపాయింట్ చేసే అవకాశం ఇపుడు లేదు, కనీసం పార్టుటైం లెక్చరర్స్‌ని ఎపాయింట్ చేసుకోడానికి అవకాశం కల్పించి, ఇపుడు యిచ్చిన ఆర్డర్సును విత్‌డ్రా చేయాలని కోరుతున్నాను. టవున్స్‌లో డిగ్రీ, జూనియర్ కాలేజీలు ఎక్కువ రద్దీగా వుంటున్నాయి. ఈవినింగ్ కాలేజీలను రద్దు చేశారు. కాలేజీల్లో సీట్లు పెంచలేదు దీనివల్ల రద్దీ ఎక్కువయింది. అడిషనల్ సెక్షన్స్ కొన్ని ఏర్పాటు చేయాలి.

ఇటీవల ఎస్ ఎస్.సి రిజల్ట్సు ఆలస్యంగా ప్రకటించారు. ఉదాహరణకు మా జిల్లాలో కావూరు, పొదలకూరులో లేట్‌గా ఫలితాలు ప్రకటించారు అడ్మిషన్స్‌కు దరఖాస్తులు పెడితే ప్రిన్సిపాల్ తీసుకోవడం లేదు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మేము తీసుకోడానికి వీలులేదని అప్లికేషన్స్ రిజెక్ట్ చేశారు. లేట్‌గా ఫలితాలు వచ్చిన వారి విషయంలో ఎగ్జెంప్షన్ యిచ్చి, చేర్చుకునేటట్లు ప్రిన్సిపాల్స్‌కు డైరెక్షన్ యివ్వాలని కోరుతున్నాను. 80 సీట్ల నుండి 110 సీట్లకు పెంచామని అన్నారు. అది కూడా చాలడం లేదు. పోయినసారి 180 సీట్లు వరకు కూడా పెంచారు. ఇటీవల 120 సీట్ల వరకు పెంచిన సందర్భాలున్నాయి. 110 సీట్లను తిరిగి ఒకతూరి 80 సీట్లకు తగ్గించడం, స్టూడెంట్స్ అజిటేట్ చేయడం, మేము రెప్రజెంట్ చేయడం, మరల సీట్లు పెంచడం ఈ విధంగా ప్రతి సంవత్సరం ఇది రికరింగ్ ఫీచర్ అయింది. ఎక్కడయితే అన్ని సదుపాయాలున్నాయో, ఎకామొడేషన్ వుందో అక్కడ ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు కేటాయించాలి. ఎక్కడయితే అకామొడేషన్ వుందో అక్కడ అడిషనల్ సెక్షన్స్ మంజూరు చేయండి. ఈవినింగ్ కాలేజీలు తిరిగి రన్ అయ్యేటట్లు చూడండి. 60—70 శాతం విద్యార్థులకు సైన్సు సబ్జెక్ట్సులో సీట్లు దొరకలేదు. అడిషనల్ సెక్షన్స్ ఏర్పాటు చేయండి. షిఫ్ట్ సిస్టం పెట్టండి. అదనంగా కాలేజీలను ఏర్పాటు చేయడానికి వీలులేకపోతే, జూనియర్, డిగ్రీ కాలేజీలలో ఎక్కడయితే బస్సు సౌకర్యాలు వున్నాయో అక్కడికే ఎక్కువగా విద్యార్థులు వెళ్ళడం అక్కడ రద్దీ కావడం జరుగుచున్నది. ఒకసారి అన్ని కాలేజీలలో సీట్లను లెక్కపెట్టడం జరిగితే, ఎక్కడ ఖాళీలున్నాయి, ఎక్కడ రద్దీ వుందనేది తెలుస్తుంది. సీట్లు ఎక్కువ పెంచాలని కోరుతున్నాను.

తిరుపతి, కాళహస్తి ప్రాంతాలలో ఎస్.ఎస్.సి. రిజల్ట్సు లేట్‌గా వచ్చాయి. అటువంటి వాళ్లకు ఎక్స్‌టెంషన్ ఏర్పాట్లు చేసి, సీట్లు ఇప్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— అధ్యక్షా, ముఖ్యంగా జూనియర్ కాలేజీలలో సీట్లు దొరకడం లేదు. ఇక్కడ రెండు విషయాలు చూడవలసి వుంది. ముఖ్యంగా పదవ క్లాసు పరీక్ష కొన్ని సెంటర్స్‌లో మాస్‌గా కాపీయింగ్ జరిగి ఎక్కువ మంది విద్యార్థులు ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. దానిమూలాన, స్ట్రిక్ట్‌గా వుండే విద్యార్థులు (మెరిట్ విద్యార్థులు) తక్కువ మార్కులు తెచ్చుకున్నారు. కాపీ కొట్టిన విద్యార్థులే మెరిట్‌ను సంపాదించారు. రొటీన్‌గా వచ్చే మెరిట్ స్టూడెంట్స్ ప్రవేశ అర్హత కోల్పోయారు. సీట్లు కోల్పోయారు. షిఫ్ట్ సిస్టం అయినా పెట్టి అందరికి సీట్లు వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను.

ప్రభుత్వము కో-ఆపరేటివ్ జూనియర్ కాలేజీలను పెట్టింది. నాకు తెలిసినంతవరకు అది ఆచరణ సాధ్యము కాదని, అభిప్రాయపడుతున్నాను. కర్నూలు జిల్లాలో కొలిమిగుండ్ల, ఔకులో 10వ క్లాసు ఫలితాలు ఈ రోజువరకు కూడా పబ్లిష్ చేయలేదు. వారికి ఈ సంవత్సరం అడ్మిషన్స్ దొరక్కపోతే మొత్తం వారి భవిష్యత్తు దెబ్బతింటుంది. అవకతవకలు జరిగినా వారి భవిష్యత్తును నాశనం చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

ఆ సెంటర్సుకు సంబంధించి మిగిలిన 10వ తరగతి రిజల్ట్సును వెంటనే ఎనౌన్సు చేయాలి.

మిస్టర్ స్పీకర్ :— ఇది సీట్లకు సంబంధించిన సమస్య. మీరు చెప్పేది వేరే సమస్య.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—వారి రిజల్ట్సు ఎనౌన్సుచేసి వారికి కూడా ఇంటర్‌మీడియట్‌లో అవకాశం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కనీసం కొన్ని జూనియర్ కాలేజీలలో అయినా షిఫ్టు సిస్టం ఇంట్రడ్యూస్ చేస్తే తప్ప అందరికీ అడ్మిషన్సు ఇప్పించలేరని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. చెంచురెడ్డి (కాళహస్తి) :—నా నియోజక వర్గంలో ఇంతవరకు 50 మంది రిజల్ట్సు రిలీజు చేయలేదు. మాల్‌ప్రాక్టిస్‌లో ఇన్‌వాల్వు కాని వారి రిజల్ట్సు కూడా ఇంతవరకు రిలీజు చేయలేదు. వారి రిజల్ట్సు వెంటనే ఎనౌన్సు చేయించి వారు ఇంటర్మీడియట్‌లో జాయిన్ కావడానికి టైము ఎక్స్‌టెండు చేయాలని కోరుతున్నాను. శ్రీ కాళహస్తిలో ఇటీవల ఒక కాలేజీ ఓపెన్ చేశారు. దానికి ఫండ్సు కాని స్టాఫ్‌ను కాని ఎలాట్ చేయలేదు. వెంటనే ఫండ్సు ఇచ్చి స్టాఫ్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

జూనియర్ కళాశాలల్లో సీట్లను పెంచుటను గూర్చి

శ్రీ ఎస్. రాఘువరెడ్డి :- జూనియర్ కాలేజీలలో కాని డిగ్రీ కాలేజీలలో కాని అడ్మిషన్సు పెద్ద సమస్యగా తయారైంది. ఫస్టు క్లాసు వచ్చినవారికి సీట్లు దొరకడం లేదు, ఫస్టు క్లాసు వచ్చినవారిలో కొంతమందిని తీసుకొని మిగిలిన వారిని తీసుకోవడం లేదు. ఏడవ తరగతి పాస్ అయినవారికి ఈనాడు 8వ తరగతిలో సీటు దొరకడం లేదు 10వ తరగతి పాస్ అయినవారి పరిస్థితి కూడా అలాగే ఉంది 10వ తరగతి పాస్ అయిన వారికి జూనియర్ కాలేజీలో సీటు దొరకడం లేదు. పోయిన సంవత్సరం జూనియర్ కాలేజీలకు శాంక్షను ఇచ్చి ఇంతవరకు టీచర్లను శాంక్షను చేయలేదు. ఆ కాలేజీలకు అడ్మిషను ఇమ్మని పక్కన ఉన్న కాలేజీల వారికి చెబితే వారు తీసుకున్నారు. కాని ఇంత వరకు ఆ కాలేజీలలో టీచర్సును వేయలేదు. ఆ విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉంది. భారత దేశంలో యావరేజి లిటరసీ 36 అయితే ఆంధ్రప్రదేశ్ 29 ఉంది. హైదరాబాద్ కలుపుకొని చూస్తే 29, తెలంగాణా జిల్లాలను కలుపుకొని చూస్తే 16, 16 ఉంటుంది అది అందదని బావి పూడ్చినట్లు ఉంది. స్పెషల్ టీచర్సును కట్ చేసారు. హైస్కూలు అప్‌గ్రెడేషను అంగీకరించి 5 సంవత్సరాలు అయింది ఇప్పటికీ అక్కడ టీచర్సు లేరు. పేద వారికి చదువు లేని పరిస్థితి వస్తున్నదని చెప్పవలసి వస్తున్నది. ఈ కొరతకు పరిష్కారం ఏమిటి? అధ్యాపకుల విషయం, సీట్ల విషయం గురించి మంత్రిగారు చెబితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. బి. చౌహాన్ (దేవరకొండ) :— ఇంటర్మీడియట్ ఫస్టు ఇయర్ అడ్మిషన్సుకు సెక్షను స్ట్రెంగ్త్ 80 అయితే దానిని 110 చేసినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. నేను నాంపల్లి గవర్నమెంటు జూనియర్ కాలేజీకి వెళ్లి అడిగితే ఎక్కడ తీసుకుంటాము, నాకు చెయిర్ లేదు. రూమ్ లేదని అంటు న్నారు. అందుచేత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్సును తుచ తప్పకుండా ఇంప్లిమెంటు చేయిస్తారా? నా నియోజక వర్గానికి మంత్రిగారు వచ్చినప్పుడు ఒక హామీ ఇచ్చారు. సి.ఇ.సి. కి ఎడిషనల్ సెక్షను ఇస్తామని చెప్పారు, నేను సంతోషించాను. కాని ఇంతవరకు ఇవ్వలేదు. రేపు చివరి రోజు, అందుచేత ఆ ఎడిషనల్ సెక్షను ఇస్తారా? డిగ్రీ కళాశాలలలో ప్రతి సెక్షనుకు 60 మందిని మాత్రమే తీసుకొంటున్నారు. గత సంవత్సరం 80 ఇచ్చారు. జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీల అడ్మిషన్సుకు రేపు ఆఖరు రోజు అందుచేత కనీసం వారం రోజులు అయినా పొడిగించి ఈ రాష్ట్రంలో ఎస్.ఎస్.సి. పాసై ఇంటర్మీడియట్‌లో సీటుకోసం, ఇంటర్మీడియట్ పాసై డిగ్రీ సీటుకోసం అప్లయి చేసిన ప్రతి విద్యార్థికి అడ్మిషను ఇప్పిస్తారా?

శ్రీ యు. సంబయ్య (నేరెళ్ల) :- గౌరవసభ్యులు శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పినట్లు గతంలో జూనియర్ కాలేజీలో శాంక్షను అయిన స్ట్రెంగ్తును బట్టి టీచర్సు లేరు. నా నియోజక వర్గంలో గంభీరరావుపేటలో ఒక కాలేజీ ఉంది, దానిలో

లెక్చరర్ టీచరు లేదు, సైన్సు టీచరు లేదు, ఇంగ్లీషు టీచరు లేదు. ఇక దాని పరిస్థితి ఎట్లాగ ఉంటుందో ఆలోచించండి. ఒక సంవత్సరంనుంచి ఆ పోస్టులు ఫిలప్ చేయలేదు మిగిలినచోట్ల కూడా అదే పరిస్థితి ఉంది. ఇప్పుడు సీట్లు పెంచుతామని అంటున్నారు. సీట్లు పెంచేముందు విద్యార్థులందరికీ కూర్చునే వసతి, బిల్డింగు వసతి కల్పించుటకు ఈ బడ్జెటులో కేటాయింపు చేసి టీచర్సును ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి హెచ్. జయరాంబాబు(గుంటూరు-2) —గుంటూరులో 5 కాలేజీలు ఉన్నాయి. అందులో గవర్నమెంటు ఉమెన్సు కాలేజీ కూడా ఉంది. రెసిడెన్షియల్ కాలేజీలు పెట్టడం చాలామంది బాయిస్ అక్కడ చేరుతున్నారు. కాని గరల్సుకు ప్రాబ్లం అవుతున్నది. ఉమెన్సు కాలేజీలో సెకండుకు 110 సీట్లు ఇచ్చినా చాలదు. అందువల్ల దాని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 110 సీట్లు కాకుండా ఇంకా ఎక్కువ చేస్తారా ?

శ్రీ మహమ్మద్ జానీ :—ఇంటర్మీడియట్ ప్రవేశం కోసం చాలా డిమాండు ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో డిమాండు ఎక్కువగా ఉంది. అనేక కళాశాలలలో స్ట్రెంగ్తు పెంచాలని ఆ యాజమాన్యం వారు అడగడం జరిగింది. అందులో గుంటూరులోని హిందూ కాలేజి, ఎ.సి. కాలేజీలవారు తమ సంఖ్య పెంచాలని అడగడం జరిగింది. వారికి ఇంతవరకు పర్మిషను ఇవ్వలేదు అందు చేత ఈ సంఖ్య పెంచడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొంటుందా ? కళాశాలలలో ప్రవేశానికి 30 వ తేదీ చివరిరోజుగా పెట్టారు. దానిని ఇంకొక 10 రోజులు ఎక్స్టెండు చేస్తూ ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, ఈ సీట్ల కొరత సమస్య, ఇంకా అనేక విషయాల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. హైస్కూలు, జూనియర్ కాలేజీ కలసి ఉన్న సందర్భాలు కొన్ని ఉన్నాయి. అలాగే కొన్నిచోట్ల జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలు కలసి ఉన్న సందర్భాలు ఉన్నాయి 10 వ తరగతి పాసైన విద్యార్థికి ఆ జూనియర్ కాలేజీలో సీటు దొరకకపోవడం, అలాగే జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థికి ఆ కాలేజీలో డిగ్రీ చదువుటకు సీటు దొరకకపోవడం చాలా అన్యాయం. ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక పాలసీ నిర్ణయం తీసుకోవాలి. ఆ కాలేజీలో పాసైన వారికి ఆ కాలేజీలో పై తరగతికి సీటు నిరాకరించడం చాలా అన్యాయం. దానిని పరిశీలించాలి. ఫస్టు క్లాస్ వచ్చినవారికి సీట్లు ఇస్తామని చెబితే అక్కడ చదివిన వారు ఎక్కడికి వెళ్లాలి ? అందువల్ల వాస్తవంగా ఆచరణలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— గౌరవ సభ్యుల ఆందోళన, సీట్లు పెంచే కార్యక్రమము గురించి, అధ్యాపకుల కొరత విషయ లో తెలియజేయడం జరిగింది. కొంత మంది గౌరవ సభ్యులు ఎస్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు కొన్ని

ప్రజా ప్రాముఖ్యంగల విషయములు :
జూనియర్ కళాశాలల్లో సీట్లను పెంచుట గూర్చి.

ఇంతవరకు ప్రకటించ లేదని, ప్రకటించినప్పటికి జాప్యం జరిగిందని, అడ్మిషన్ల విషయములో యిబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఓరియంటల్ కాలేజీలకు సంబంధించి చెప్పాలంటే–రాష్ట్రములో వున్న ఓరియంటల్ కళాశాలల్లో వున్న విద్యార్థుల సంఖ్యను అక్కడ వున్న పరిస్థితులను అవగాహన చేసుకుంటే, వాటిల్లో కనీస విద్యార్థుల సంఖ్య లేకపోగా ఉన్నటువంటి అధ్యాపకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన గ్రాంట్ల మేరకు విద్యా బోధన చేసే పరిస్థితి లేనప్పుడు – రాష్ట్రములో వున్న 52 ఓరియంటల్ కళాశాలల్లోని 50 కళాశాలల్లో కనీస విద్యార్థులు లేకపోవడమనే పరిస్థితిని–రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని ఒక రిపోర్టును, రాష్ట్రప్రభుత్వపరంగా పరిశీలించడం జరుగుతోంది, అయితే ఆ ఓరియంటల్ కళాశాలలకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోలేదు. అయితే యీ విద్యా సంవత్సరానికి అడ్మిషన్సు నిలిపి వేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అయితే – జిల్లావారీగా జిల్లాకు ఒక ఓరియంటల్ కళాశాల వుండాలని రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుంటుంది. అక్కడక్కడ విద్యార్థుల సంఖ్య వుంటే అధ్యాపకులకు సంబంధించిన విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఓరియంటల్ కళాశాలలను రద్దు చేస్తే అధ్యాపకుల పరిస్థితి, అధ్యాపకేతర సిబ్బంది పరిస్థితి ఏమిటి అనే ఆందోళన వుంది. దానికి యిదివరకే రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం జరిగింది – ఎక్కడైతే ఓరియంటల్ కళాశాలల్లో ఉపాధ్యాయులు పని చేస్తున్నారో, వయబులిటి లేనందువల్ల కొనసాగించలేని పరిస్థితి వుంటే, అలాంటి అధ్యాపకులకు అధ్యాపకేతర సిబ్బందికి వుద్యోగాలు కల్పించడం జరుగుతుంది, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని – అధ్యాపకులకు వుద్యోగాలు కల్పించే విషయములో ప్రభుత్వం వెనక్కు పోదని మనవి చేస్తున్నాను. ఇక సాయంకాల కళాశాలల సంగతి అందరికి తెలుసు. రాష్ట్ర స్థాయిలో నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం వుండాలంటున్నాము – ఒకటి నుండి 10వ తరగతి వరకు రాష్ట్రాల ప్రాతిపదికన అందించాలి. ఈనాడు సార్వత్రిక విశ్వవిద్యాలయము స్థాపించడం జరిగింది. దానిలో పెట్టిన కోర్సులను కలిగించిన అవకాశాలతో సాయంకాల కళాశాలల పరిస్థితిని సమన్వయపరిచి చూస్తే అర్థం అవుతుంది. వాటిల్లో కూడ పరిస్థితి అదే విధంగా వుంది. సాయంకాల కళాశాలల్లో చేరినవారు తరగతులకు హాజరు కాకపోవడం, వయబిలిటి లేకపోవడం అనే పరిస్థితి వుంది. మనకు 26 సాయంకాల కళాశాలలు వున్నవి. అందులో ఆరు జూనియరు కళాశాలలు వున్నవి. సాయంకాల జూనియరు కళాశాలలను నడుపుతామని మనవిచేస్తున్నాను. డిగ్రీ స్థాయిలో సాయంకాల కళాశాలలకు ప్రత్యామ్నాయంగా సార్వత్రిక విశ్వ విద్యాలయం యొక్క అధ్యయన కేంద్రాలను పెట్టి ఉన్నత విద్యను అందించే అవకాశం వుంది. ఎక్కడైతే సాయంకాల కళాశాల కొరకు విద్యార్థులు ప్రవేశం కోరుతారో – ప్రైవేటు మేనేజ్‌మెంటుకు, ఎడిషనల్ సెక్షన్సు యిచ్చి విద్యార్థులను చేర్చుకోడానికి వుండే అవకాశాన్ని ప్రభుత్వం ఆలోచించడం జరుగుతుంది. ఇంటర్మీడియట్ స్థాయి గురించి యింతవరకు చెప్పడం జరిగింది. ఆ

కళాశాలల్లో అందరికి యం.పి.సి,బి.పి.సి. కాంబినేషను దొరకాలంటే సాధ్యమయ్యే పనికాదు. జిల్లాలవారిగా డిమాండు సర్వే చేయడం జరిగింది. ఎస్.ఎస్.సి. అక్టోబరులో మార్చిలో పాసు అయిన విద్యార్థుల సంఖ్య సరిసమానంగా వుంది. 2 లక్షల 40 వేల మంది పాసు అయితే 764 కళాశాలల్లో 2 లక్షల 72 వేల విద్యార్థులకు ప్రవేశంకల్పించే విద్యాసంస్థలు వున్నాయి. అందరు కూడ పట్టణాలలో ప్రవేశాలు కావాలంటారు, గుంటూరు, హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణంలాంటి పట్టణాలలో డిమాండు ఎక్కువ వున్న మాట వాస్తవము. ఇక్కడ అధ్యాపకుల నియామకము విషయములో అయితేనేమి ఉన్నత విద్యా ప్రమాణాల విషయములో అయితే నేమి బాగా మెంటేన్ చేయబడుతాయని అలాంటి విద్యా సంస్థలలో ప్రవేశాలు కావాలని విద్యార్థులు కోరుకుంటూ వుంటారు. దాని విషయములో చొరవ తీసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం అని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు పరిస్థితిని అంచనా వేస్తే అన్ని పట్టణాలలో అన్ని జిల్లాకేంద్రాలలో విద్యా శాఖ పరంగా ఒక డిమాండు సర్వే చేసి యింటర్మీడియట్ స్థాయిలో ప్రవేశం కోరేవారందరికి ప్రవేశం కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది, ఆ బాధ్యతను అమలుపరచడానికి చర్య తీసుకుంటాము. చౌహాన్ గారు నాంపల్లి కళాశాలలో 80 నుండి 110 కి పెంచారు, అయితే అక్కడి ప్రిన్సిపాల్ భవనాలు లేవు, కుర్చీలు లేవు అన్నారని చెప్పారు. అలాగే గుంటూరు, నెల్లూరు గురించి జానీ గారు మిగతా వారు చెప్పారు. స్పెసిఫిక్ యిన్సిడెంట్సు గురించి గౌరవ సభ్యులు చెబితే వాటిని పరిగణలోకి తీసుకొని సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్సుకు ప్రభుత్వ నిర్ణయం అమలు చేయాలని ఆదేశాలు యిచ్చి, ఒకవేళ ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్య తీసుకుంటామని, విద్యార్థి అందరికి ప్రవేశము కల్పించడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఇక అడ్మిషన్సు కొరకు చివరి తేదీ 31 అని చెప్పడం జరిగింది. కొన్ని విశ్వ విద్యాలయాల పరిధిలో వున్న కళాశాలలు విద్యా సంవత్సరమును కాపాడడానికి అడ్మిషన్సును సెప్టెంబరు వరకు వుంచితే కొన్ని అక్టోబరు వరకు వెడుతున్నాయి. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో యీ రోజు డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు జరుగుతున్నాయి అందరు వైస్ ఛాన్సలర్సుకు విజ్ఞప్తి చేసి అవసరమైతే—ప్రవేశాలకు వారం రోజులు కావాలని చెప్పారు గాబట్టి—ప్రభుత్వం ఆ విషయం పరిశీలిస్తుంది, ప్రవేశాలు కల్పించే దానిలో ప్రభుత్వం వెనుకంజ వేసే పరిస్థితి లేదు. రాంభూపాల్ చౌదరిగారు, చెంచురెడ్డిగారు ఎస్. ఎస్. సి. పరీక్షల గురించి చెప్పారు. వారికే బాగా తెలుసు. ఆ కేంద్రాలలో ఏమి జరిగిందనేది నాకంటే ఆ గౌరవ సభ్యులకే బాగా తెలుసు, ఎందుకంటే డైరక్టుగా వారు ఆ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎస్. ఎస్. సి. పరీక్షల నిర్వాహణ కార్యక్రమములో ఏమి జరిగిందో ప్రభుత్వానికంటే నేరుగా వారికే తెలుసు. చెంచురెడ్డి గారు వెంకటగిరి,

శ్రీకాళహస్తిలలో ఎస్. ఎస్. సి. పరీక్షల సమయములో జరిగిన సంఘటనల గురించి చెప్పారు. కొన్ని కేంద్రాలలో జరిగిన అక్రమాల గురించి వెంటనే పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. జాప్యంగా ఫలితాలను ప్రకటించినా ఎస్. ఎస్. సి. పాసు అయినవారికి ఆయా ప్రిన్సిపాల్స్‌కు పది రోజుల సమయం యిచ్చి ప్రవేశం అందించే ప్రయత్నం చేస్తాము. సుందర రామిరెడ్డి గారు చెప్పారు—పార్ట్ టైము లెక్చరర్స్ నియామకాలను రద్దు చేయాలని డి. హెచ్. గారు ప్రకటన చేశారు అని—ప్రకటన యిచ్చిన మాట వాస్తవమే. అయితే వెంటనే, 15 రోజుల క్రితము ఆదేశాలు జారీ చేయడం జరిగింది, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ పార్ట్ టైము బేసిస్ మీద అధ్యాపకులను నియామకము చేయాలని, అవసరమైన ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని—గతములో పార్ట్ టైము లెక్చరర్స్‌కు 8 రూపాయలు యిస్తే, అధ్యాపకులు ముందుకు రావాలనే వుద్దేశముతో గంటకు 20 రూపాయలు యివ్వడం జరిగింది. ఆయా ప్రిన్సిపాల్స్‌కు అధికారములు ఇవ్వడం జరిగింది. ప్రతి దానికి సెక్రటేరియట్‌కు, డైరక్టరేట్‌కు రావలసిన అవసరం లేకుండా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ఆదేశాలు జారీ చేయడం అయింది, పార్ట్ టైము లెక్చరర్సును నియామకము చేసుకోడానికి, దానికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది.

శ్రీ యం. బాగారెడ్డి :— గౌరవనీయ మంత్రిగారు సమాధానం చెప్పారు, చాలా బాగా వుంది. రేపు ఎల్లుండి సెషను వుండదు, గ్రామాలకు వెళ్లవలసి వుంటుంది. వెళ్లాలా లేదా అనే భయం వుంది. అక్కడికి వెళ్లడముతోనే—ముఖ్యంగా లో యెస్ట్ పర్సంటేజ్ అఫ్ లిటరసీ వున్న మహబూబ్‌నగర్, మెదక్ లాంటి ప్రాంతాలలో కాలేజీల్లో ఎన్ని సీట్లు అయితే వున్నాయో వాటికి రెండింతలు, మూడింతలు అప్లికేషన్సు రావడం జరిగింది, అందుకని మమ్ములను అడుగుతారు. మంత్రిగారు హామీ యిచ్చారు అని అందరికి సీట్లు రావాలని ప్రిన్సిపాల్స్‌ను అడుగుతారు, మమ్ములను— మేము ఏ పార్టీకి చెందినవారమైనప్పటికీ—కూడా విద్యార్థులు పట్టుకొని మీరు ఏమి చేస్తున్నారు అని అడుగుతారు, మీరు ఎందుకు అడ్మిషన్సు యిప్పించడం లేదంటారు, ఆ ప్రాంతాలకు చెందినవారము గాబట్టి మాకు కొంత బాధ్యత వుంటుంది. అటువంటి పరిస్థితులలో ఎడిషనల్ సెక్షన్సు అయినా పెట్టండి, లేకపోతే షిఫ్ట్ సిస్టం అయినా పెట్టండి లేకపోతే ప్రైవేటు కాలేజీలకు పర్మిషను యివ్వండి, ఏమైనా చేయండి. మొత్తానికి అందరికి సీట్లు దొరికే విధంగా, శాసనసభ్యులకు ఇబ్బంది లేని విధంగా చూడవలసిన అవసరం ఉంది. పార్టుటైం లెక్చరర్సును తీసుకొని ప్రభుత్వ ఖజానా నుంచి వారికి గంటకు 20 రూపాయలు ఇస్తామని చెప్పారు, చాలా మంచిది, ధన్యవాదాలు, మా ఇంటి ముందు కాలేజీ ఉంది, వారు గత సంవత్సరం పార్టు టైం లెక్చరర్సును వేసుకున్నారు, కాని గవర్నమెంటు వారికి డబ్బు ఇవ్వలేదు. విద్యార్థులు ఇచ్చే ఫీజులనుంచి చెల్లించవలసి వచ్చింది. మా దగ్గర డబ్బులేదు, ప్రభుత్వం ఇవ్వడంలేదు, మేము ఏమి చేస్తాము అంటున్నారు. ప్రభుత్వ వాగ్దా

నాలు చేస్తున్నది, డబ్బు రిలీజు చేయడం లేదనే అభిప్రాయానికి ఆ ప్రిన్సిపాల్సు వచ్చి పార్టుటైం లెక్చరర్సును వేసుకొనడానికి ఉపయోగించుకుంటున్నారు. అందువల్ల వారికి ఆ డబ్బు రిలీజు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘు రెడ్డి:—సాయంకాలం కళాశాలలను ఎందుకు మూసి వేస్తున్నారు? ఎక్కడైనా పనిచేసుకొంటూ సాయంత్రంపూట అక్కడకు పోయి చదువుకుంటారనే ఉద్దేశంతో పెట్టిన కళాశాలలను ఎందుకు మూసివేస్తున్నారు? వాటిని అయినా ఉంచండి. మన రాష్ట్రంలో ఎంత మంది అడ్మిషన్సుకు అప్లయి చేసారు, మీరు ఎంతమందికి సీట్లు ఇచ్చారు, ఎంతమందికి రిజక్టు చేసారు—అన్ని కాలేజీలలో—అనే వివరాలు తీసుకొని మాకు ఇవ్వండి, మాకు తెలుస్తుంది. మా కెపాసిటీ 2 లక్షలు, పాస్ అయింది 2 లక్షల చిల్లర అని చెప్పారు. ఆ వివరాలు మాకు ఇస్తే అది నిజమా కాదా అని తెలుస్తుంది. ఆ వివరాలు శాసనసభ ముందు పెట్టండి. ఈ ప్రశ్న వచ్చిన తరువాత ఆ వివరాలు తెప్పించి ఉంటారు. సాయం కాలం కాలేజీలు ఉంటాయని అయినా మాకు హామీ ఇవ్వండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—శ్రీ బాగారెడ్డిగారు వెనుకబడిన జిల్లాలలో ఎస్.ఎస్.సి. లో ఎక్కువమంది విద్యార్థులు పాస్ కావడంవల్ల ఇంటర్మీడి యట్ లో అధిక సంఖ్యలో ప్రవేశం కోరుతున్నారని, అందువల్ల అక్కడ ఎడిషనల్ సెక్షన్సు తెరవాలని చెప్పారు. వారం రోజుల క్రితం నిర్ణయం తీసుకున్నాము. ప్రయివేటు యాజమాన్యం నిర్వహిస్తున్న కళాశాలలన్నింటికి గరిష్టాన్ని పెట్టిన 2 గంటలలో ఎడిషనల్ సెక్షన్సుకు అనుమతి ఇవ్వాలని డైరక్టరుకు చెప్పడం జరిగింది. నాకు తెలిసినంతవరకు 20 నుంచి 30 సెక్షన్సుకు అనుమతి ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—అడగని ప్రయివేటు సంస్థలకు కూడా అడిషనల్ సెక్షను ఇచ్చారు. అక్కడ ఎకామడేషను లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—ఇస్తే తప్పేముంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఎకామడేషను లేకుండా ఇస్తే ఎలాగ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— అది వాస్తవం కాదు, బలవంతంగా ఎవరికి ఇవ్వడం లేదు, సభ్యులు అనవసరంగా చెబుతున్నారు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—ప్రయివేటుగా జూనియర్ కళాశాలలు పెట్టు కొనడానికి పర్మిషను ఇస్తారా? లేకపోతే రు. 5 లక్షలు, 10 లక్షలు అడుగుతారా? వారు ఖర్చు పెట్టుకుంటారు—మీరు పర్మిషను ఇస్తారా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—సభ్యులు అనవసరంగా చెబుతున్నారని అంటున్నారు. రామభద్ర కాలేజీలో ఎక్స్ట్రాగా సెక్షను పని చేయాలని ఇనస్ట్రక్షన్సు వచ్చాయి. మా దగ్గర ఎకామడేషను లేదు, మేము చేయము అని వారు మొత్తుకొంటున్నారు. చేస్తారా, లేదా అని మీరు అడుగుతున్నారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి : అది వాస్తవం కాదని తెలియజేస్తున్నాను బలవంతంగా సెక్షన్స్ తెలవాలని మేము చెప్పలేదు. అది నేను ఖండిస్తున్నాను. పార్టుటైం లెక్చరర్సును నియామకం చేసిన తరువాత ఆర్థికవనరులు విడుదల చేయడం లేదని చెప్పారు. స్పెసిఫిక్‌గా చెబితే వాటికి వెంటనే డబ్బు విడుదల చేయడం జరుగుతుంది. సాయంకాలం కళాశాలల గురించి శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పారు. మనం తక్కువ ఖర్చుతో సార్వత్రిక విశ్వవిద్యాలయం స్థాపించుకోవడం జరిగింది ఉన్నత విద్యను అందజేయడానికి అధ్యయన కేంద్రాలు రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసుకున్నాము. సాయంకాలం కాలేజీల విషయంలో—ఇంటర్మీడియట్ స్థాయిలో కంటిన్యూ చేస్తున్నాము. డిగ్రీ కాలేజీల విషయంలో క్యాబినేట్ ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. సాయంకాలం డిగ్రీ కాలేజీలను నడిపిస్తామని హామీ ఇవ్వలేను. సమిష్టి బాధ్యతతో కూడినది. అవసరమైతే క్యాబినెట్‌లో పెట్టి చర్చించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:—డిమాండు ఉన్నచోట ఆయా కళాశాలలవారు తమ విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అటువంటప్పుడు వారికి పర్మిషను ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి? గుంటూరు పట్టణంలో హిందూ కళాశాల, ఎ. సి. కళాశాలవారు తమ విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—ప్రభుత్వానికి విజ్ఞప్తి రాలేదు. వారికి అడిషనల్ సెక్షన్సు కావాలని అడగలేదు. అడిగితే పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ జానీ—అడిగారని నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—అడిగితే అనుమతి ఇస్తామని చెప్పారు కదా.

శ్రీ ఎ. నరేంద్ర—అడ్మిషన్సుకు అవసరమైతే వారం, 10 రోజులు పెంచడానికి రేపు ప్రభుత్వం ఆలోచిస్తుందని మంత్రిగారు అన్నారు. ఆ వ్యవధి గురించి మంత్రిగారు స్పెసిఫిక్‌గా ఇక్కడ ఎనౌన్స్ చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే రేపు, ఎల్లుండి మనకు అసెంబ్లీ సెషను లేదు. రేపటితో అడ్మిషన్సుకు టైము అయిపోతున్నది. ఇప్పుడు కొన్ని వేలమంది విద్యార్థులు ఇంకా అడ్మిషన్సు దొరకకుండా ఉన్నారు. ఇది వాస్తవమైన విషయం. అందువల్ల వారం రోజులలో అడ్మిషన్సు పెంచుతామని చెప్పాలి. సాయంకాలం కాలేజీలు మూసివేయడానికి గల కారణం ఏమిటో చెబుతారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—వారం రోజులు అడిగారు. దాని విషయంతో సంబంధించిన అధికారులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అసలు అవసరం ఉందో లేదో మేము తెలుసుకోవాలి. అవసరమైతే 10 రోజులు ఇస్తాము.

( అంతరాయము )

శ్రీ ఎ. నరేంద్ర:—ఎంతోమంది ఆందోళన పడుతున్నారు. అవసరమైతే అంటారేమిటి? అవసరం అని మేము చెబుతున్నాము

శ్రీ మహమ్మద్ జానీ:—294 మంది శాసన సభ్యులం చెబుతున్నాము. ఇంతకన్నా ఎవరు అడగాలి? 10 రోజులు టైము ఫలానా తేదీ వరకూ అని ఇక్కడ డిక్లేర్ చేయండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఆగష్టు 7 చివర తేదీగా నిర్ణయం తీసుకుంటాము. ఆగష్టు 7 వరకు ప్రవేశం కోరేవారందరికీ చివరి తేదీగా పెడతాము

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—ఏఏ కాలేజీలలో ఎన్నెన్ని సీట్లు ఉన్నాయో పేపర్ల ద్వారా, టి. వి. ద్వారా ప్రచారం చేయండి. వారు అప్లికేషన్సు పెట్టుకుంటారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఒకరు సాయం కళాశాలల విషయం అడిగారు. అక్కడ వయబిలిటీ అనేది ప్రాతిపదికగా తీసుకోవడం జరిగింది. కొన్నిచోట్ల మినిమం స్ట్రెంగ్తు ఉండవచ్చు. కాని మెజారిటీ విద్యాసంస్థలలో నామమాత్రంగా విద్యార్థులు ఉంటున్నారు. విద్యార్థుల కనీస సంఖ్య లేకపోవడంవల్ల వయబిలిటీ ప్రాతిపదికగా సాయం కళాశాలలు మూసివేయాలని నిర్ణయించడం జరిగింది ఇది పునఃపరిశీలిస్తాము. ఇంటర్మీడియట్ కళాశాలలు కొనసాగించాలని నిర్ణయించాము. డిగ్రీ స్థాయిలో కనీస సంఖ్య లేకుండా 2 కోట్ల 80 లక్షల రూపాయలతో ప్లాన్ అండ్ నాన్‌ప్లాన్ వృధాగా పోతున్నటువంటి పరిస్థితి ఉంది. అధ్యాపకులకు పని లేకుండా పోతున్నటువంటి పరిస్థితి ఉంది.

శ్రీ ఎ. నరేంద్ర: వారు చెప్పినట్లుగానే వైబుల్ ఉన్నటువంటి సాయం డిగ్రీ కళాశాలలు మూయకుండా ఉంచుతామని చెప్పమనండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—పరిశీలిస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర:—సాయం కళాశాలలు ప్రభుత్వము మూసివేయడానికి నిర్ణయము తీసుకున్నది మంత్రిగారు వైబుల్ కళాశాలలు మూసివేయము అన్నారు. ఆ విధంగా ఆ సాయం కళాశాలలనైనా మూసివేయము అని మంత్రిగారినే చెప్పమనండి

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—ఎగ్జామిన్ చేయాలి. రాష్ట్రములో 26 సాయం కళాశాలలు ఉన్నాయి. ఏ కళాశాల వైబుల్ ఏమిటో ముందుగా తెలుసుకోవాలి.

శ్రీ ఎ నరేంద్ర:—హైదరాబాదులో సాయం కళాశాలలు ఉన్నాయి. ఇక్కడ ఉద్యోగస్థులు సాయంకాలం చదువుకుంటున్నారు. స్ట్రెంగ్త్ ఉంటున్నది. వీటిని మూసి వేయము అని మంత్రిగారిని చెప్పమనండి.

జూనియర్ కళాశాలల్లో సీట్లను పెంచుట గూర్చి.

మిస్టర్ స్పీకర్ :—ఫస్టునో, సెకండునో ఆలోచించి చెప్పండి మంత్రిగారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:—సభముందు అందరూ అనేక విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చారు. మంత్రిగారు సాయంత్రం కళాశాలలు రద్దు చేయబోము, వైటబుల్ గా ఉన్నవి ఉంచుతామని చెబుతున్నారు. చాలామంది సూచనలు చేసారు. నా సూచన ఏమిటంటే ఏ కళాశాలలో 10వ తరగతి చదివిన స్టూడెంట్ ఉంటాడో ఆ కళాశాలలోనే ఇంటర్మీడియేటులో సీటు యివ్వాలని నేను సూచిస్తున్నాను. ఎందుకంటే చాలాచోట్ల సీకు ఫస్టుక్లాసు రాలేదని, సెకండు క్లాసు రాలేదని వారిని వేరే చోటకు పొమ్మంటున్నారు అక్కడున్నటువంటి ప్రిన్సిపాల్స్. వారికి అక్కడ సీట్సు యివ్వకపోవడం అనేది సరియైన పద్ధతి కాదు. ఏ కాళాశాలలో చదివి పాసుఅయినాడో ఆ కళాశాలలోనే ఆ స్టూడెంటుకు సీటు ఇవ్వాలి. ఆ విధంగా ఆ స్టూడెంటుకు అక్కడ చదువుకునే అర్హత కలిగించాలి. అట్లాగే డిగ్రీ ఉన్నచోట డిగ్రీ చదవడానికి అవకాశం కల్పించాలి. నా నియోజకవర్గమునకు పోతే అక్కడ స్టూడెంట్సు నా వెంటపడే పరిస్థితి ఉంది. ఇంటర్మీడియేటులో ఎడ్మిషన్సు పొడిగించండి.

శ్రీ ఎ. నరేంద్ర:—మంత్రిగారు ఆగస్టు 7వ తేదీవరకు పొడగిస్తూ యిప్పుడే ఈ సభలో ఎనౌన్సు చేసారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:—ఆగస్టు 7వ తేదీ వరకు ఎడిషన్సు గురించి పొడిగించినందుకు చాలా సంతోషం. మధిర కళాశాలలో క్రొత్తగా సెక్షను ఓపెన్ చేయడానికి పర్మిషను అడిగితే డి. హెచ్. ఇ. పర్మిషను యివ్వలేదు. అక్కడ క్రొత్తగా సెక్షను ఓపెన్ చేయడానికి పర్మిషను యిప్పించాలి. దీని గురించి మంత్రిగారు సరియైన సమాధానం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— వెంకటపతి గారు, వెంకటేశ్వరరావు గారు ఇంటర్మీడియేట్, డిగ్రీ కళాశాలలో ప్రవేశము గురించి చెప్పినారు. వారు కొన్ని సూచనలు చేశారు. నేను వాటిని పరిశీలిస్తాను. దాని విషయంలో నేను యిక్కడే వెంటనే నిర్ణయం చేయలేను. వెంకటపతి గారూ, మీరు చెప్పినంత సులభం కాదు. కామర్సు, సైన్సు అని ఈ విధంగా డిఫరెంటు సబ్జక్టు ఉంటాయి. వాటి అన్నింటి గురించి తత్సంబంధిత అధికారులతో చర్చించి ఒక నిర్ణయము తీసు కోవాలి. లేదా నేను యింకోక సబ్జక్టుకు వెళ్ళిపోవాలి తొందరగా అంటే.

శ్రీ పి. వెంకటపతి :— యిస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— యిస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మహబూబునగరు, రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో జూనియరు కళాశాలలోను వచ్చినటువంటి అప్లికేషన్సు సంఖ్య ఎంత ? ఎంతమందికి అక్కడ సీట్సు యిచ్చారు ? అక్కడ ఏదైనా సీట్సు పెంచితే

పెంచిన సంఖ్య ఎంత ? దొరకని చోట్ల ఎడ్మిషన్సు గురించి ఏమి చర్యలు తీసు కుంటున్నారు. ఏ కాలేజీ ప్రిన్సిపాల్ కు ఆ కాలేజి పరిధిలో స్థానికులందరికీ సీట్సు లేవనే మాట లేకుండా అందరికి సీట్సు యిచ్చే పరిస్థితి కల్పిస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— మూడు జిల్లాలలో అదనంగా సీట్సు గురించి కోరలేదు. అక్కడ సంపడినంత స్ట్రెంత్ కూడా లేదు.

Sri D. K. Samarasimha Reddy :— The Minister is probably wrongly informed. మహబూబునగరు జిల్లాలోని గవర్నమెంటు జూనియరు కళా శాలలోను, డిగ్రీ కళాశాలలోను సీట్సు లేక ఎడ్మిషన్సు దొరకని పరిస్థితులు ఉన్నాయి. అందువలనే నేను రేపు శనివారం నాడు మా ఊరు వెళ్లడం కూడా మానుకుంటున్నాను అక్కడ వెళ్లడానికి భయపడుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— 80 నుంచి 110 పెంచేదానికి నిర్ణయం తీసు కున్నాము. శ్రీ వెంకటేశ్వరరావుగారు లేవనెత్తిన మిగతా విషయం ఆలోచిస్తాము.

( Interruptions)

Mr. Speaker:— The Hon. Minister has been magnanimous in giving his replies.

( Interruptions )

For all the questions you put, do you expect an assurance ? Let the Minister also consider all these things take a definite and pucca stand so that...

( Interruptions )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— స్ట్రెంత్ తక్కువ ఉన్నారని మంత్రిగారు అంటున్నారు. అది కరెక్టు కాదు.

Mr. Speaker:— I will get you the answer.

శ్రీ పి ఇంద్రారెడ్డి :— వైస్ ఛాన్సలర్స్ తో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— డైరెక్టరు ఆఫ్ హైయరు ఎడ్యు కేషనువారు ఈ మధ్యన ఒక సర్క్యులరు ఇష్యూ చేశారు. కాలేజీలలో సబ్జక్టులో 40 మంది స్టూడెంట్స్ లేకపోతే ఆ సబ్జక్టు తీసివేయమని ఒక సర్క్యులరు ఇష్యూ చేయడం జరిగింది. దానివలన ఇన్ కన్వీనియన్సు వస్తున్నది. కాబట్టి మంత్రి గారు ఆ సర్క్యులరు రద్దుచేయించాలని కోరుతున్నాను.

(సమాధానం లేదు.)

Mr. Speaker:— You cannot force and get answers. I have shown indulgence and allowed so many questions.

శ్రీ ఏ. బాపిరాజు (కైకలూరు) :— మిమ్మల్ని ఎవరు ఫోర్స్ చేశారు. సార్, దయచేసి మాకు సమాధానం యిప్పించండి మంత్రిగారి చేత.

మిస్టర్ స్పీకర్ :— యిక్కడ పేరు లేదు. అయినా కూడా చాన్సు యిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ — కూర్చోండి. అన్ని పార్టీల వారికి సంబంధించింది ఈ ఇస్యూ, అందరికీ అవకాశమిస్తున్నాను. అనవసరమైన కామెంట్స్ చేయకూడదు. 294 మంది సభ్యులలో ఎందరికి అవకాశము దొరుకుతుందో ఒకసారి ఆలోచన చేయండి. ట్రయిబల్ మెంబరు వారు అడుగుతున్నారు. వారికి కూడా అవకాశం ఇస్తాను.

శ్రీ సి హెచ్. జోగారావు(ఎల్లవరం):—సప్లిమెంటరీలో పాసయిన గిరిజన పిల్లలు చాలా మంది వున్నారు. ఫస్టు, సెండ్ క్లాస్, మరియు ఒకేసారి పాసయిన వారినే తీసుకొంటామని, సప్లిమెంటరీలో పాసయిన వారిని తీసుకోమని అంటున్నారు. రంపచోడవరం ఏజన్సీ ఏరియాలో జూనియర్ కాలేజీలోని సంఘటన ఇది వెనుకబడిన ఏరియా, గిరిజన ప్రాంతములో ఈ కాలేజీ గిరిజనులకు అందుబాటులో వుంటుంది అని చెప్పి ఓపెన్ చేయడం జరిగింది అక్కడ మెరిట్ లో వున్నవారినే తీసుకోవాలని ఉత్తరువులున్నాయని ప్రిన్సిపాల్ అంటున్నారు. అలాంటప్పుడు బయటి పిల్లలనే ఎక్కువగా మెరిట్ లో తీసుకొనే దాని అవకాశం వుంది. మెరిట్ లో రానటువంటి గిరిజనులకు స్థానికులు అయినప్పటికీ సీటు దొరకడం లేదు. గిరిజన ప్రాంతములోని కాలేజీ కనుక, స్థానికులైన గిరిజన విద్యార్థు అందరకు సీట్లు ఫస్టు ప్రిఫరెన్స్ లో దొరికేటట్లు ఉత్తరువులు జారీ చెయ్యాలని మనవి చేస్తున్నాను. ఎందుకనగా సప్లిమెంటరీలో పాసయిన విద్యార్థులు చాలా మంది వున్నారు. సీట్లు దొరకక అక్కడ చాలా ఆందోళనగా వుంది. మా ఇండ్ల చుట్టూ గిరిజన విద్యార్థులు వచ్చి వెళ్లుతున్నారు. మేము చెప్పుకోలేకపోతున్నాము. ఐ.టి.డి ఎ. ప్రిన్సిపాల్ ను కూడా కలిశాను. మేము ఏమీ చేయలేమని, రూల్సు ప్రకారం పాటిస్తున్నామని చెప్పారు. రూల్సును సడలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ —ఎడ్యుకేషన్, విద్యార్థుల అడ్మిషన్స్ కు సంబంధించింది వచ్చింది కాబట్టి లిబరల్ గా వుండి చాలా వరకు ఎక్కువ మంది సభ్యులకు అవకాశము ఇస్తూ వస్తున్నాను. అయినా హౌస్ కోపరేట్ చేయడం లేదు.

(ఇంటరప్షన్స్)

కోపరేట్ చేయకపోతే ఆ పరిస్థితులలో ఏమి చేయాలో రూల్సులో ప్రొవయిడ్ చేయబడి వుంది. ఇప్పటికే చాలావరకు ఎక్కువ టైం ఇచ్చాను. ఇంకా కోపరేట్ చేయకపోతే అర్థం లేదు. కావాలంటే 2 గంటల వరకయినా కూర్చోమంటే కూర్చుంటాను. కాని లిమిట్ అనేది వుండాలి.

( ఇంటరప్షన్స్ )

I am here to serve the House and not to dictate the House. రెండు మూడు రోజులలో పాలసీ నిర్ణయం తీసుకొని ఇంకా ఏమైనా మెంబర్సు యొక్క ఆంకాళనను కూడా దృష్టిలో పెట్టుకొని He will take steps.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—గిరిజన ప్రాంతానికి సంబంధించిన కాలేజి కాబట్టి గిరిజన విద్యార్థులందరుకు అడ్మిషన్స్ యివ్వాలని జోగారావుగారు అడిగారు. గిరిజనులకు, వాస్తవంగా అందరికి అందించవలసిన పరిస్థితిని కల్పించడం కోసము సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని మనవి చేస్తున్నాను. అందరికీ అవకాశాలు కల్పిస్తాము. విద్యాసాగరరావుగారు పాలసీకి సంబంధించి మాట్లాడారు. డిగ్రీ కాలేజీలలో 40-30 విద్యార్థులు వుంటేగాని క్లాస్ నిర్వహించడము కోసము అనుమతి యిమ్మని డి.హెచ్. యిచ్చిన ఆదేశాలు. ఒక క్లాస్ ఓపెన్ చేయాలంటే 40-30 మంది విద్యార్థులుండాలి. పోయిన సంవత్సరం కాదు, ఈ విద్యా సంవత్సరం నుండి పాటించడానికి యిచ్చిన ఆదేశాలు. పోయిన సంవత్సరములో వున్నటువంటి-కనీసం 40-30 మంది విద్యార్థులువున్నా లేక పోయినా అక్కడ కంటిన్యూటీ వుంటుంది. ఈ విద్యా సంవత్సరం నుండి దీన్ని పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. వయబిలిటి వుండాలి. అట్లాకాకుండా, 3-2 విద్యార్థులకు సెక్షన్ చేయండని అంటే ఎట్లా? 30-40 విద్యార్థులు దానిని వయబిలిటీగా తీసుకొన్నాము. కొన్ని వెనుకబడిన ఏరియాలలో 30-40 మంది విద్యార్థులు రావడం లేదు. అక్కడ ప్రత్యేకంగా కన్సిడర్ చేసి ఆ సెక్షన్స్ని కంటిన్యూ చేస్తామని విద్యాసాగరరావుగారితో మనవి చేస్తున్నాను.

شری ابراہیم بن عبداللہ مسقطی :— اردو کے تعلق سے چیف منسٹر صاحب کو چاہئیے کہ وہ آج ہی اسٹیٹمنٹ دیں کیونکہ اردو کے تعلق سے بھوک ہڑتال اور جلوس وغیرہ نکالے جارہے ہیں۔ یہ بہت ہی اہم مسئلہ ہے ضرور آج ہی کوئی اپنا بیان دینا چاہئیے ۔

مسٹر اسپیکر :— میں اس سوال کو پیر کیلئے ملتوی کررہا ہوں ۔

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— నేను యు.జి.సి. స్కేల్స్‌ను గురించి ఇచ్చాను. దాన్ని ఏమి చేశారు ?

మిస్టర్ స్పీకర్ :—బి.ఎ.సి.లో నిర్ణయిస్తాము.

రూలు-304 క్రింద వున్న మొదటి అంశం సోమవారం నాడు తీసుకుంటాను. కాలింగ్ ఎటెన్షన్ క్రింద అంశం(3) వాయిదా వేయబడుతున్నది. ఇప్పుడు కాలింగ్ ఎటెన్షన్ క్రింది అంశం (1) తీసుకోవడం జరుగుతున్నది.

(2)—ఖమ్మం జిల్లా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డిని, కొత్తగూడెం శాసనసభా నియోజకవర్గం జనతాపార్టీ కన్వీనర్ శ్రీ అనంతరాములును ములకపల్లి పోలీసుస్టేషనులో అరెస్టు చేయుటను గూర్చి.

డా. కె. శివప్రసాదరావు. - అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశం వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ నివాసి సూర్యనారాయణ కుమారుడు కనగాల అనంతరాములు, పాల్వంచ నివాసి నరసింహారెడ్డి కుమారుడు సత్యనారాయణరెడ్డి, వీరిద్దరు కూడా హింసా పద్ధతుల గురించి ములకాలపల్లెలో ప్రచారము చేస్తూ ఉండగా వారిని 26-7-1988వ తేదీ తెల్లవారుజామున 1.15 నిమిషాలకు అదే గ్రామంలో అరెస్టు చేయడం జరిగింది. ములకాలపల్లి పోలీసు స్టేషనులో సిఆర్.పి.సి. 108 సెక్షను క్రింద నేరము 16/88,17/88గా రెండు కేసులు నమోదు చేయడం జరిగింది. వీరిద్దరు కూడా సి.పి.ఐ. (ఎం ఎల్.) ప్రజా పోరాట వర్గం సానుభూతి పరులుగా భావించడం జరిగింది. వీరిని ములకాలపల్లి మండలము ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు సమక్షంలో హాజరు పరిచారు. మండల రెవెన్యూ అధికారి 26-7-88వ తేదీన ఎం.సి. నం. 8/88 లో వీరిని నిర్బంధించ వలసిందిగా ఆదేశించడం తరువాత వ్యక్తిగత పూచీకత్తులపై విడుదల చేయడం కూడా జరిగింది. పోలీసులు వారిని ప్రశ్నించగా కనకవాగు నివాసి మల్లయ్య కుమారుడు కొలగోల వెంకయ్య ఉరఫ్ వెంకన్న గారికి ఆశ్రియం ఇచ్చామని తెలియజేయడం జరిగింది వీరు. వెంకయ్య ప్రజాపోరాట వర్గం సానుభూతి పరుడు. పాల్వంచ పోలీసు స్టేషనులో ఒక దొంగతనం నేరము క్రింద వారిపై కేసు నమోదు చేయడం జరిగింది, అది విచారణలో ఉంది. ఆ దొంగతనము మొత్తం 38,800 రూపాయలకు సంబంధించినది. తరువాత అదే వెంకయ్యగారి మీద ఇంకా నాలుగు కేసులు పోలీసు స్టేషనులో నమోదు అయి ఉన్నాయి. తరువాత కనగాల అనంతరాములు దండ సత్యనారాయణరెడ్డి వీరిదువురు కలగోల వెంకయ్యకి ఆశ్రియం ఇచ్చి కాపాడుతున్నారని కూడా పోలీసుల దృష్టికి వచ్చింది. వీరిని గతములో రెండుసార్లు 1984లో 85 లో రెండుసార్లు నిర్బంధించి ప్రశ్నించడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను. ప్రజా పోరాట వర్గం నక్సలైటు సిద్ధాంతాలను హింసా పద్ధతులను గురించి ప్రచారము చేస్తున్నందుకు అనంతరాములు, సత్యనారాయణరెడ్డిగారిని ఈ ఘటనలకు సంబంధం ఉన్నట్టుగా భావించి అరెస్టు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఈ అంశాన్ని నా దృష్టికి తీసుకువచ్చినపుడు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వ్యక్తిగత పూచీకత్తుమీద విడుదల చేయడానికి చర్య తీసుకోవడం జరిగింది. అయితే మీ ద్వారా ఒక విషయాన్ని గౌరవసభ్యుల దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఏమిటంటే 1984 వరకు ఆర్. ఎస్. యు. లో వీరిద్దరు చాల చురుకుగా పాల్గొన్న వ్యక్తులు. అదే విధంగా సింగరేణి కార్మిక సమాఖ్యలో కూడా వీరు చురుకుగా పాల్గొన్న వ్యక్తులు. 1984 వరకు కూడా ఈ కార్యక్రమాలలో వీరు పాల్గొనడం రూఢిగా తెలియడం జరిగింది. అదేవిధంగా వీరిద్దరు కాంగ్రెస్ (ఐ) పార్టీలో చేరడం దరిమిలా జనతా పార్టీలో వీరిద్దరు చేరారని చెప్పిమీద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

ప్రజా ప్రాముఖ్యంగల విషయములు :

ఖమ్మం జిల్లా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డిని, కొత్తగూడెం శాసనసభా నియోజకవర్గం జనతాపార్టీ కన్వీనర్ శ్రీ అనంతరాములను ములకపల్లి స్టేషనులో అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు పోలీసు వారు ఇచ్చినటువంటి రిపోర్టును మాత్రమే చదివారు గాని వాస్తవాలు తెలుసుకొనేటటువంటి ప్రయత్నం చేయలేదు అని విచారపడుతున్నాను. వాస్తవంగా ఈ సత్యనారాయణ రెడ్డి, అనంతరాములు వీరిద్దరుకూడా రెండు సంవత్సరాల క్రితం మా పార్టీలో చేరిన మాట వాస్తవం. ఆ తరువాత వీరి విషయాలు అన్నీ తెలుసుకున్న తరువాత సత్యనారాయణరెడ్డిని ఖమ్మంజిల్లా జనతా పార్టీ కార్యదర్శిగా ఏర్పాటు చేయడం ఆ తరువాత అనంత రాములని కొత్తగూడెం కాన్‌స్టిట్యుయన్సీకి కన్‌వినరుగా చేయడం జరిగింది. అయితే మంత్రిగారు ఏమి చెబుతున్నారంటే వారికి నక్సలైట్లతో గాని లేకపోతే ఇతర కార్యక్రమాలతో గాని సంబంధం ఉన్నది అందువల్ల వారిని అరెస్టు చేయడం జరిగింది అని చెబుతున్నారు ఇది సత్యదూరము అయినటువంటి విషయం. నిజంగా ఈ అనంతరాములు అనే అతను ఆయనతోపాటు సత్యనారాయణ రెడ్డి ఇరువురు పాల్వంచ దగ్గర పొలములో 50, 60 మందితో పనిచేస్తూ వాట్లు పెడుతూ ఉన్న సమయంలో ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టరు సబ్ ఇన్‌స్పెక్టరు జీప్‌లో ఆ రోడ్డుమీద పోతూ వీరిని చూస్తూ కొంత దూరము పోయి మరల వెనక్కి తిరిగి వచ్చి వారిద్దరిని అరెస్టు చేసి మీతో పనిఉంది మీరు రండి అని తీసుకు పోయారు. దారిలో వారితో చెప్పిన మాటలు ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టరు అశోక్ పైన తెలుగుదేశం అతను కరప్షను కేసులు పెడితే దానిలో వీరిద్దరు విట్‌నెస్ పెట్టారని దాని మూలంగా ఆ కేసులో ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టరు సబ్ ఇన్‌స్పెక్టరుగా రివర్టు అయి మరల ట్రిబ్యునల్‌కి పోయి స్టే తెచ్చుకుని అక్కడనే సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా ఉన్నాడని ఆ కక్షతో వీరిని అరెస్టు చేసి తీసుకువెళ్లారని తెలిసింది. లేకపోతే వారిని పాల్వంచ స్టేషనులోనే ఉండవచ్చుకదా 20 కిలోమీటర్లు తీసుకుపోయి అక్కడ పెట్టి చితకకొట్టి నానా చిత్రహింసలు పెట్టడం ఎందుకు? అక్కడనే ఉన్నట్లయితే ప్రజలు ప్రతిఘటిస్తారని దూరముగా తీసుకు పోయారు. రెండు చేతులపైన ఫలకలు పెట్టి స్క్రూలు బిగించి రక్తప్రసారం లేకుండా చేశారు. అధ్యక్షా, వారిని నేను మీకు కూడా చూపించడం జరిగింది. మంత్రిగారికి కూడా ఇంటికి తీసుకువెళ్లి చూపించాను. ఇది కేవలం కక్షతో చేసిన పని. వారిపైన కేసులు ఉంటే వారిని ఎక్కడ ట్రయలు చేశారు. ఏమి శిక్ష పడింది. ఈ విధంగా తప్పుడు కేసులు పెట్టి బాధించడం బాగాలేదు. ఇది మంత్రిగారికి తెలియదు. ఎంతసేపటికి పోలీసువారు చెప్పినది వినడమే. వింటే ఒక రకమైన కష్టము వినకపోతే ఒక కష్టము. దీనిలో ఇరుక్కుపోయారు మంత్రిగారు. కాబట్టి వెంటనే ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టరును సస్పెండుచేసి తగిన విధంగా విచారణ చేయించి తగిన చర్యలు తీసుకోవాలని అప్పుడే న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ప్రజా ప్రాముఖ్యము గల విషయములు :
ఖమ్మం జిల్లా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డిని, కొత్తగూడెం శాసనసభా నియోజక వర్గం జనతాపార్టీ కన్వీనర్ శ్రీ అనంతరాములును ముల్కపల్లి పోలీసు స్టేషనులో అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ సాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, మంత్రిగారు ఏదైతే చదివినారో అది సత్యదూరము అయినటువంటి ప్రకటన. నిజంగా పోలీసు మంత్రి అని చెప్పి అనిపించుకున్నాడు. ఈ విధంగా పోలీసువారు ఇచ్చిన తప్పుడు తడికల సమాచారాన్ని ఈ పవిత్రమైన శాసన సభలో చదివి దీనిని కూడా అపవిత్రం చేసినట్లు అయింది. నిజంగా మీకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే మీరు ప్రజా ప్రతినిధులు అయితే ఇటువంటి తప్పుడు రిపోర్టులు చదవరు. ఆనాడు జనతా పార్టీకి జిల్లాలో బాధ్యతా యుతమైన హోదాలో ఉన్నటువంటి వ్యక్తులను అక్కడ ఉన్నటువంటి స్థానిక తెలుగు దేశం నాయకుడు కేలారి నాగేశ్వరరావుగారు సర్కిల్ ఇన్స్పెక్టరు పై కరప్షన్ చార్జెస్ పెడితే దాని పైన విట్‌నెస్ చేసినందుకు కక్షతో వారిని అరెస్టు చేయడం బాధలు పెట్టడం ఏమి బాగుంది? తెలుగు దేశం వారని వారు అధికారంలో ఉన్నారు కాబట్టి ఏమీ చేయలేక విట్‌నెస్ ఇచ్చినందుకు లాకప్‌లో పెట్టి రాత్రి 10 గంటలకు చిత్రహింస చేసి కొట్టడం జరిగింది. ఈ నేరాలను కప్పిపుచ్చుకోడానికి వారిని పాల్వంచలో అరెస్టు చేయలేదని అంటున్నారు. వారిని పాల్వంచలో అరెస్టు చేసినట్లు రుజువు కానట్లయితే మేము మా ఎం.ఎల్.ఏ. షిప్‌కి రిజైను చేస్తాము. ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం కాదు. ఆనాడు ముస్లిమ్‌ల పండుగ. ఆనాడు సర్కిల్ ఇన్స్పెక్టరు తప్పతాగి ఆ మైకంలో పాల్వంచలో పొలములో పని చేసుకుంటున్న వారిని తీసుకుపోయి నానా హింసలు పెడుతుంటే నేను మీ దృష్టికి తెస్తే మీరు వైర్‌లెస్‌లో మాట్లాడి విడిపించారు అది అయినా చేసినందుకు అభినందిస్తున్నాను. కాని పోలీసు వారు ఇచ్చిన సమాచారము సత్యదూరము. వారిని నమ్ముకుంటే ఇందిరా గాంధీకి ఏమైంది. మీకు కూడా ఏమీ అవుతుందో చూసుకోండి. వెంటనే సి.ఐ.ని సస్పెండు చేసి పెండింగు ఎంక్వయిరీ సస్పెన్షను పెట్టి ఈ విచారణ చేయండి. కుర్రవాళ్లు ఏమైనా చేసినట్లు తెలిస్తే వారికి మీరు ఏమి పనిష్‌మెంటు ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. కాబట్టి నేను చెప్పేది ఏమిటంటే అక్కడ సి.ఐ. ను సస్పెండు చేసి పెండింగు ఎంక్వయిరీ పెట్టి విచారణ జరిపించాలి. 11
లేకపోతే న్యాయం జరుగదు. అక్కడ జనతా పార్టీవారు జిల్లాలో పనిచేసే పరిస్థితి లేదు. ఈ టెర్రరిజమ్ పేరుతో ప్రతివారిని తీసుకుపోయి పోలీస్ స్టేషన్లలో కొట్టడం కరీంనగర్, అదిలాబాదు, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో ఆనవాయితీ అయిపోయింది. ఆ జిల్లాలో కార్యకర్తలు 59 రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా మీటింగు పెడితే 59 సవరణను సవాలు చేసే మొనగాళ్లా, నామీద విట్‌నెస్ యిచ్చే మొనగాళ్లా, మీరు నాయకులా అని వారిని కొడుతూ, వారు కొట్టినట్లు ఎక్కడైనా చెబితే ఎన్‌కౌంటర్‌తో కాల్చివేస్తాము అని అక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్ బెదిరించడం జరిగింది. ఆ కుర్రాళ్ళను సర్కిల్ ఇన్స్పెక్టరు దగ్గరకు

ఖమ్మం జిల్లా జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డిని, కొత్తగూడెం శాసనసభా నియోజక వర్గం జనతాపార్టీ కన్వీనర్ శ్రీ అనంతరాములును ములకపల్లి పోలీసు స్టేషనులో అరెస్టు చేయుటను గూర్చి.

ఎం.ఆర్. ఓ. దగ్గరకు తీసుకొనివెళ్ళి సంతకాలు బలవంతంగా తీసుకొన్నారు. అసెంబ్లీనుంచి యీ సమాచారం పంపాము. చే వారు సంతకాలు చేసేవారు కాదు. ఎన్‌కౌంటర్‌లో చనిపోతామేమో అనే భయంతో వారు సంతకాలు చేయడం జరిగింది. రెండు సంవత్సరాల క్రితం కూడా సర్కిల్ ఇన్‌స్పెక్టరు యిదే విధంగా సంతకాలు తీసుకున్నారు. రెండు సంవత్సరాలనుంచి చాలా యాక్టివ్‌గా యీ అనంతరాములు పనిచేస్తూ, మొన్న జరిగిన పంచాయతీ ఎలక్షన్స్‌లో పోటీచేసి చాలా తక్కువ మెజారిటీ ఓట్లతో ఓడిపోయాడు. ఆ జిల్లాలో తెలుగుదేశం, సి.పి.ఐ. జనతా, పార్టీలవారు మిత్రపక్షాలుగా ఉంటూ కలిసి ఉండి ఆ సి.ఐ. చేసిన పనులను ఎత్తిచూపుతూ దానికి విట్‌నెస్ యిచ్చినందువల్ల యీ కుర్రాళ్ళను చిత్రహింస చేయడం జరిగింది. అందువల్ల ఆ సర్కిల్ ఇనిస్పెక్టరును సస్పెండు చేసి పెండింగు ఎంక్వయిరీతో న్యాయవిచారణ జరపాలని మంత్రిగారిని డిమాండు చేస్తున్నాను.

శ్రీ యు. సాంబయ్య :—ఇప్పుడు హోంశాఖామంత్రిగారు ఒక ప్రకటన చేసారు. అది సత్యదూరము అయినది. పొలాల్లో పనిచేసుకునేటప్పుడు 50 60 మంది కూలీలతో ఉన్నపుడు పొలాలనుంచి, ఖరదలోనుంచి ఆ యువకులను తీసుకుపోయినారు. దానికి 20 మంది గ్రామస్థులు సాక్ష్యం ఉంది. పోలీసు వారు కాకుండా ఎవరినైనా పంపి ఆ విషయం విచారించుకోవచ్చును. అక్కడ అశోక్ అనే సి.ఐ. మీద యీ యిద్దరు యువకులు విట్‌నెస్ యిచ్చారన్న సంగతి వాస్తవం అవునా కాదా మంత్రిగారు చెప్పాలి. ఆ కక్షతో యీ యువకులను అరెస్టుచేసి కొట్టినందుకు గాను సర్కిలు ఇనిస్పెక్టరును సస్పెండు చేయాలి. ఇదివరకు సి.ఐ. మీద కంప్లైంట్స్ వెళ్లినపుడు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్ళినపుడు వారిని సస్పెండు చేయడం జరిగింది. అపుడు గవర్నమెంటుమీద కోర్టుకువెళ్ళి మరల ఆ పోస్టులోకి వచ్చినారు. ఇపుడు అదే స్థానంలో ఉంటూ యీ చిత్రహింసలు చేసినారు కాబట్టి వారిని సస్పెండు చేసి న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను.

డా. శ్రీ కె. శివప్రసాదరావు :—గౌరవసభ్యులు చెప్పిన విషయాలను బట్టి దీని తీవ్రతను అర్థం చేసుకున్నాను. వారు చెప్పినటువంటి సత్యనారాయణరెడ్డి, అనంతరాములును వారికి తగిలిన గాయాలను చూపాను. ఒక మంత్రిగా నేను రెండు కోణాలనుంచి ఆలోచన చేస్తున్నాను. వారికి దెబ్బలు తగిలాయి. కాని ఆ దెబ్బలు పోలీసులు కొట్టారా లేదా అనేది ఒకటి. కొడితే ఎందుకు కొట్టారు అనేది ఒకటి. నిజంగా పోలీసులే కొట్టడం జరిగితే చర్యతీసుకో వలసిన అవసరం ఉంది. ఈ రోజు రాష్ట్రంలో తీవ్రవాదుల సమస్య జటిలం అయింది. తీవ్రవాదుల కార్యకలాపాలు రాజకీయవాదుల పీడన జరుగుతున్నది.

ఖమ్మం జిల్లా జనతాపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డిని, కొత్తగూడెం శాసనసభా నియోజక వర్గం జనతాపార్టీ కన్వీనర్ శ్రీ అనంతరాములుగారు ముల్కపల్లి స్టేషనులో అరెస్టు చేయుటను గూర్చి.

అందువల్ల పోలీసు అధికారులు యీ బాధ్యత నిర్వహణలో అమాయకులను హింసిస్తున్నారనేది కూడా అంగీకరించాలి. నూటికి ఒకటి రెండు అటువంటివి జరిగినపుడు వారిమీద చర్యలు తీసుకుంటే యీ సమస్య యింకా జటిలం అవుతుంది. దీనిమీద సమగ్రమైన విచారణ జరిపిస్తాను తప్పుచేసినవారి మీద కఠిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—సర్కిల్ ఇనిస్పెక్టరును కనీసం అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయమనండి, లేకపోతే విచారణ జరిపే విషయం కష్టం అవుతుంది.

డా॥ కె. శివప్రసాదరావు :— ఎంక్వయిరీ చేసిన తరువాత దోషుల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది

శ్రీ సి. నర్సిరెడ్డి —ఇపుడు మంత్రిగారు తీవ్రవాదుల కార్యకలాపాల విషయం ప్రస్తావించారు. కాని యీ యువకులు ఎప్పుడు కోర్టులో హాజరు కాలేదు. వారిమీద కేసులు లేవు వారిని కోర్టులో ట్రయల్ జరుపలేదు. ఒకవేళ వారు నేరస్థులే అయితే వారిమీద ట్రయల్ జరపాలి కదా? పోలీసు వారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినవారు అందరూ తీవ్రవాదులుగా సృష్టించడం జరుగుతున్నది. పోలీసువారు తీవ్రవాదులను అరికట్టాలి తీవ్రవాదమును అరికట్టాలనే ప్రభుత్వ దృక్పథం మంచిదే. నేను కాదనను. కాని తీవ్రవాదులు కాని వారిని కూడా తీవ్రవాదులుగా సృష్టిస్తే ఎట్లాగు? పోలీసు ఆఫీసరు కొట్టినతరువాత మంత్రిగారికి ఫోన్ చేస్తే విడుదల చేయించారు. దానిమీద పోలీసులు కొట్టిన గాయాలతో ఉన్న వారిని మంత్రిగారికి మేము స్వయంగా చూపడం జరిగింది. పోలీసులు చేసిన యీ తప్పును అరికట్టకపోతే దీనికి మనం సమర్థించినట్లు కాదా? ఇపుడు 50, 60 మంది కూలీల ఎదుట ఆ యువకులను అరెస్టుచేసి ఎక్కడో వారిని అరెస్టుచేసినట్లు వ్రాసారు. 50, 60 మంది కూలీల ఎదుట వారిని అరెస్టుచేసి తీసుకొని వెళ్ళలేదని నిరూపణచేస్తే యిపుడు నరసింహా రెడ్డిగారు రాజీనామా చేస్తామన్నారు. అట్లాగే కూలీల ఎదుట కాకుండా ఎక్కడో అరెస్టుచేసినట్లు నిరూపిస్తే నేను కూడా రాజీనామా చేస్తాను. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ముందుగా సర్కిలు ఇన్‌స్పెక్టరు మీద చర్య తీసుకోకపోతే ఏ విధంగా న్యాయం జరుగుతుంది? కాబట్టి ప్రభుత్వం యిపుడైనా స్పందించి సర్కిలు ఇన్‌స్పెక్టరును సస్పెండుచేసి ఎంక్వయిరీ చేయించి అతని డిస్‌మిసిల్ కు కూడా పూనుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ప్రతీ కంప్లైంట్ మీద విచారణ చేయకుండా సస్పెండు చేయమంటే ఎట్లాగు? ప్రిలిమినరీ ఎంక్వయిరీ జరగాలి కదా?

ఖమ్మం జిల్లా జనతాపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డిని కొత్తగూడెం శాసనసభా నియోజకవర్గం జనతాపార్టీ కన్వీనర్ శ్రీ అనంతరాము ను ములకపల్లి స్టేషనులో అరెస్టు చేయుట గురించి.

11-20 డాక్టరు కె. శివప్రసాదరావు:— అన్‌కండిషనల్‌గా పోలీసులు చేసే ప్రతి పనిని ప్రభుత్వం సమర్థిస్తోందనే మాటతో నేను ఏకీభవించడములేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ప్రతి పనినీ మీరు సమర్థిస్తున్నారని నేను చెప్పలేదు. ఈ పనిని ఈ విధంగా సమర్థిస్తే ఎట్లా అన్నానేగాని పోలీసువారు చేసే ప్రతి తప్పుడు పనిని సమర్థిస్తున్నారని అనడం లేదు.

డాక్టర్ కె. శివప్రసాదరావు:- పనిష్‌మెంటు గురించి తమకు తెలుసు.

Mr. Speaker:— Let them have a preliminary enquiry and if he is found guilty he will be suspended.

డాక్టర్ కె. శివప్రసాదరావు:- గౌరవ సభ్యులు సీన్ ఆఫ్ అఫెన్స్‌లో అక్కడా కూడా లేరు కాబట్టి వారు అంత తీవ్రంగా తీసుకోనవసరంలేదు. నేను సక్రమంగా విచారణ చేయిస్తానని హామీ ఇస్తున్నాను. దౌర్జన్యం జరిగినట్టుంటే ఎవరినీ క్షమించడం జరగదు. తప్పకుండా వారిమీద చర్య తీసుకుంటాము.

Mr Speaker:— I hope within a week you will let us know the results.

డా. కె. శివప్రసాదరావు:— తప్పకుండా అధ్యక్షా.

శ్రీ వాయని నరసింహారెడ్డి:— అతను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అయి మళ్ళీ డిమోట్ అయ్యాడా లేదా చెప్పండి.

మిస్టర్ స్పీకర్:— దానిని కౌంటర్ చేయకపోవడమే అందుకు నిదర్శనం.

శ్రీ వాయని నరసింహారెడ్డి:—ఈ సర్కిల్ ఇనిస్పెక్టరు కరప్షను చార్జెస్‌పై డిమోట్ అయి ఖమ్మంకు ఎస్.ఐ. గా పోయాడా లేదా ? ఆయన కోర్టునుంచి స్టే ఆర్డర్ తెచ్చుకొని సర్కిల్ ఇనిస్పెక్టర్‌గా కొనసాగుతున్నాడా లేదా చెప్పండి.

(సమాధానం లేదు.)

మిస్టర్ స్పీకర్:— ఒక వారం రోజుల లోపల రిజల్టు చెప్తున్నాం. I have suggested method. He has esccepted it.

శ్రీ సి. నర్సిరెడ్డి:— కనీసం అతనిని అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేయండి. ఎంక్వయిరీలో నిజం తేలాలంటే అతనిని ట్రాన్స్‌ఫర్ చేయాలి. అసలు అతను సస్పెండ్ అయిన కేసులో వాంగ్మూలం ఇస్తేనే వాంగ్మూలం ఇచ్చినవారిని కొట్టాడు అలాంటప్పుడు అతను అక్కడే ఉంటే రేపు వాంగ్మూలం ఎవరు ఇస్తారు?

ఖమ్మం జిల్లా జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి
శ్రీ సత్యనారాయణ రెడ్డిని, కొత్తగూడెం
శాసనసభా నియోజక వర్గం జనతాపార్టీ
కన్వీనర్ శ్రీ అనంతరాములును ములకపల్లి
పోలీసు స్టేషనులో అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ కె నాగేశ్వరరావు (కొత్తగూడెం) :—అది నా నియోజకవర్గంలో ఉంది. నిజానికి అతనిపై 28 ఎలిగేషన్స్‌తో పిటిషన్ పెట్టింది మా పార్టీయే. ఎలారి నాగేశ్వరరావు అని మా ప్రెసిడెంట్ అతనిపై 28 ఎలిగేషన్స్‌తో పిటిషన్ పెట్టిన మాట వాస్తవం అది డి.జి.పి. దగ్గరకు పోయిన తరువాత అతనిని రివర్ట్ చేసిన మాట వాస్తవం. కాని అక్కడ ఎస్.పి. వెంటనే ఆర్డర్స్ ఇంప్లిమెంట్ చేసి అతనివి రివర్ట్ చేయకుండా అతను కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొనేదాకా 4 రోజుల టైం ఇచ్చాడు. మేము ఇమిడియట్‌గా అతనిని అక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ చేయమని ముఖ్యమంత్రిగారిని డిమాండ్ చేశాం. కాబట్టి అతనిని ఇమిడియట్‌గా అక్కడినుంచి ట్రాన్స్‌ఫర్ చేయమని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—It is a clear case. You can shift him.

శ్రీ సి. నర్సిరెడ్డి : —ఇంత క్లియర్‌గా వున్నా అతనిపై ఏమీ చర్య తీసుకోకపోతే ఎట్లా? స్థానిక ఎం.ఎల్.ఎ. చెప్పినాకూడా చేయకపోతే ఎట్లా? కనీసం తక్షణం ట్రాన్స్‌ఫర్ అయినాచేయండి.

Mr. Speaker :—I cannot give instructions to the Hon'ble Minister. Let him understand the situation and reply.

డాక్టర్ కె. శివప్రసాదరావు : —ఏ పార్టీకి చెందినవారు చెవుతున్నారన్న విషయం నేను పరిగణనలోకి తీసుకోవడంలేదు. గౌరవసభ్యులు జనతా పార్టీవారు అయినాసరే, ఏ పార్టీవారు అయినాసరే ససుస్యకు ప్రాధాన్యత ఇస్తున్నాను. వెంటనే విచారణ చేసి చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను. నాగేశ్వరరావు గారు తెలుగుదేశం పార్టీకి చెందినవారు అయినంత మాత్రాన వారు చెప్పిన దానిని వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని నేను భావించడంలేదు. వారు చెప్పిన దానిలో ప్రైమాఫేసి కేసు వుంటే తప్పకుండా చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. నాగేశ్వరరావు :—అతనిని ఎస్.ఐ.గా రివర్ట్ చేస్తే ఆ ఆర్డర్స్‌ను ఇంప్లిమెంట్ చేయకుండా ఎస్.పి నాలుగురోజులు అతను కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొనేవరకు ఇంప్లిమెంట్ చేయలేదు. వాళ్ళే కాదు. మా కుర్రవాళ్లు కూడా చాలా ఇబ్బందిపడుతున్నారు. నానా న్యూసెన్స్ చేస్తున్నాడతను. మేము చస్తున్నాం.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— అతన్ని డిప్రిమోట్ చేశారా లేదా చెప్పండి.

ఖమ్మం జిల్లా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డిని, కొత్తగూడెం శాసనసభా నియోజకవర్గం జనతాపార్టీ కన్వీనర్ శ్రీ అనంతరాములును ములకపల్లి పోలీసు స్టేషనులో అరెస్టు చేయుటను గూర్చి.

Mr. Speaker :—You can analyse this, Members are agitated and personally they have thrown a challenge. You have to consider the entire issue in that perspective. They are not telling that the Government is partial. They are very clear. They have no suspicion about the competancy or the efficiency of the hon'ble Minister. They are very much agitated and they say this has been done deliberately. Under these circumstances some sort of via media has to be found out. I am thankful to you since you have conceded that you are going to give the results within a week. Enquiry is not fair. That is the apprehension. We are doing a number of transfers. This is one of them,

శ్రీ సి. నర్సిరెడ్డి :—సి.ఐ. అరెస్టు చేశాడు. ఎస్.ఐ. కాదు.

Mr. Speaker:—Here, this is not the court of enquiry whether is C.I. or S.I. Responsible officers will investigate and the Government is going to do that. ఎస్.ఐ. ని అరెస్టు చేశారనుకుంటాము, మీ వర్షన్స్ కూడా ఉన్నాయి. I accept it ఎవరు అరెస్టు చేశారనేది కాకుండా సి.ఐ. యాక్టివిటీస్ ఇంత తీవ్రంగా ఉన్నాయని సభ్యులు ఆందోళన చెందుతున్నారు. You must accept it. See that for some time, atleast during the course of enquiry he is not there. You will be satisfying the Members. It is not the question of Government's prestige. Government is there to do justice and in the process of justice if somebody is displeased why should you be worried.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—అదేమీ చెప్పలేదు,

మిస్టర్ స్పీకర్ :—చెపుతున్నారు. ఇది ఎస్ప్రెస్ కాపీనా ఇమిడియెట్‌గా చేయడానికి ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :—కొంచమైనా ఎంక్వయిరీ చేయకుండా ఇక్కడే డిసైడు చేయడం భావ్యంకాదని నా భావన. అతను తప్పు చేశాడని భావిస్తే చర్య తీసుకోవడంలో అభ్యంతరంలేదు.

I am not prejudiced to that extent.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయము)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :— ఒక్క ఎస్. ఐ. గురించి ఇంత చర్చ జరగాలా ?

ప్రజా ప్రాముఖ్యంగల విషయములు:
ఖమ్మం జిల్లా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డిని, కొత్తగూడెం శాసనసభా నియోజక వర్గం జనతాపార్టీ కన్వీనర్ శ్రీ అనంతరాములును ముళకపల్లి పోలీసు స్టేషనులో అరెస్టు చేయుటనుగూర్చి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అతనిని డిప్రమోట్ చేయడం, అతను స్టే తెచ్చుకోవడం వాస్తవమా కాదా చెప్పమనండి.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఒకటి మాత్రం నిర్ధారణ అయింది. జనతాపార్టీ జిల్లా కార్యదర్శి అంటే మామూలు వర్కర్ కాదు. ఆ జిల్లా కార్యదర్శిగారిని ఎంతగా కొట్టారో అతనిని మంత్రిగారి ఎదుటికి, స్పీకర్ గారి ఎదుటికి, ప్రతిపక్ష నాయకుల ఎదుటికి తెచ్చి చూపించిన తరువాత, అతనిని కొట్టారని అందరికీ తెలిసింది కూడా. పోలీసు ఆఫీసరుపై చర్య తీసుకొనడానికి అది సరిపోదు అని మంత్రిగారు అంటున్నారు, సరే, అందుకు ఒప్పుకొంటున్నాము. కాని కనీసం ఎంక్వయిరీ జరిపించడానికి సరైన వాతావరణం కల్పించకపోతే ఎట్లా ? అతను అక్కడ వుండగా నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ ఎలా సాధ్యమవుతుంది ? అతని గురించి సాక్ష్యం ఇచ్చినందుకే ఇంతగా కొట్టాడు, రేపు మళ్లీ సాక్ష్యం ఇవ్వడానికి ఎవరు ముందుకువస్తారు ? ఆయనను శిక్షించమని కోరడంలేదు. ఎంక్వయిరీ చేయడానికి తగిన వాతావరణం కల్పించమని మంత్రిగారిని కోరుతున్నాను. అందుకు అతనిని షిఫ్టు చేయండి.

Mr. Speaker :— Anyway it is left to the Government.

శ్రీ సి. నర్సిరెడ్డి —అధ్యక్షా, మేము సస్పెన్షన్ అడగడం లేదు పనిష్‌మెంటు అడగడంలేదు. నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరగడానికి అవకాశం కల్పించండని అడుగుతున్నాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు కూడా ఇతడు కరప్షన్ ఫారెస్టులో యిన్‌వాల్వ్ అయినట్లుగా చెబుతున్నారు. స్థానిక టి.డి.పి. నాయకులు కూడా ఇతనిమీద కంప్లయింటు యిచ్చారు. కరప్షన్ చేస్తున్నట్లుగా, ముఖ్యమంత్రి గారికి కూడా కంప్లయింటు చేయగా ఆయన డి.ఐ.జి.కి చెప్పగా డి.ఐ.జి. గారు ఎంక్వయిరీ చేసి ఇతనిని రివర్టు చేయడం జరిగింది. కరప్టెడ్ సర్కిల్ యిన్‌స్పెక్టరును ప్రొటెక్టు చేస్తున్న మీరు యిక ఏవిధంగా న్యాయం చేస్తారు? డి. ఐ. జి. గారు అతన్ని డిమోటు చేయగా కోర్టు నుండి స్టే తెచ్చుకొని అతను సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా పని చేస్తున్నాడు. రేపు ఇతను తెలుగుదేశం వాళ్లను కూడా కొడతాడు. వదలిపెట్టడు.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరుగడం కోసం అతన్ని ట్రాన్స్‌ఫర్ చేయవలసిందిగా కోరుతున్నాము.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:—You have done your best, Now it is left to the Government to decide.

శ్రీ నాయిని నరసింహారెడ్డి:— అధ్యక్షా, కరప్టెడ్ ఆఫీసర్‌ను కూడా ప్రొటెక్టు చేస్తే ఎలా? డి.ఐ.జి. గారి ఎంక్వయిరీ జరిగి రిపర్టు అయిన వ్యక్తి విషయంలో కూడా మీరు ప్రొటెక్టు చేస్తే ఎలా?

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి:—అధ్యక్షా, అతన్ని అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేసే విషయంలో ఒప్పుకోమనండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, నిష్పక్షపాతమైన ఎంక్వయిరీకి అవకాశం కల్పిస్తారా? లేదా? అతన్ని ట్రాన్స్‌ఫర్ చేసి ఎంక్వయిరీ చేయిస్తారా, లేదా? చెప్పమనండి, చాలు.

డా॥ కె. శివప్రసాదరావు:—అధ్యక్షా, ఉన్నతాధికారులతో, నిష్పక్షపాతమైన విచారణను సత్వరమే జరిపిస్తాము. మీరు తీసుకు వచ్చిన సమస్యను వెంటనే నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరిపిన తరువాతనే, మిగతా ఎలిగేషన్స్‌లో ఏమి ప్రమేయం ఉన్నప్పటికి చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఇంత క్లియర్‌గా వుండి, ఏమీ అనుమానం లేని విషయం పైన కూడా, కనీసం నిష్పక్షపాతమైన ఎంక్వయిరీని జరిపించడానికి, అతనిని అక్కడ నుండి తొలగించడానికి సిద్ధంగా లేరు అంటే, విచారణ నిష్పక్షపాతంగా జరుగదని భావిస్తూ, నేను ప్రభుత్వం పట్ల, మీరు (స్పీకర్ గారిని ఉద్దేశించి) ప్రభుత్వానికి సరియయిన ఆదేశాలు యివ్వలేదనే ఆవేదనతోను, మా పార్టీ తరఫున, నా తరఫున ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ సి. నర్సిరెడ్డి, జనతా పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

డా. కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, గౌరవసభ్యులు ఈ సమస్యను తీవ్రమైనదిగా పరిగణించడంవల్ల ఆ యొక్క ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసి, విచారణ చేయించుతామని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—The last Calling Attention to Matters of urgent public importance will be taken up on Monday the 1st August, 1988.

## సభాసమక్షమునందు ఉంచిన పత్రములు

Mr. Speaker :—All the papers to be laid on the Table are deemed to have been laid on the Table of the House.

Andhra Pradesh Public Service Commission Regulations, 1963

A copy of Adhoc Regulation to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 issued in G. O. Ms. No. 85, G. A. (Ser–A) Dept. Dt. 3–3–1987 in compliance with the requirements of Clause (5) of Article 320 of the Constitution of India.

Andhra Pradesh Residences of Ministers and Legislature Officers furnishing and maintenance Rules, 1960.

A copy of the amendment to the Andhra Pradesh Residences of Ministers and Legislature Officers Furnishing and maintenance Rules, 1960 issued in G. O. Ms. No. 642, G. A. (GH–I) Dt 19–12–187 as required under Section 13 (3) of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1963.

Mr. Speaker :—We will adjourn for Tea Break.

(The House then adjourned at 11–34 a.m. for Tea–Break)

(సభ తిరిగి మధ్యాహ్నం 12–01 గం.లకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రభుత్వ బిల్లులు

### (1) ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ (నిషేధం) (రెండవ సవరణ) బిల్లు

The Finance Minister (Sri P. Mahendranath) On behalf of the Chief Minister) : Sir, I beg to move——

"That leave be granted to introduce the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Second Amendment) Bill, 1988."

Mr. Deputy Speaker :—Motion moved.

The qnestion is.—

"That leave be granted to introdnce the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Second Amendment) Bill, 1988."

The motion was adopted and the Bill was introduced.

### (2) 1988, ఆంధ్రప్రదేశ్ వినోదముల పన్ను (రెండవ సవరణ) బిల్లు

Sri K. Kala Venkata Rao :—Sir, I beg to move——

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1988."

Mr. Deputy Speaker :—Motion moved.

The question is—

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1988."

The motion was adopted and the Bill was introduced.

## ముఖ్యమంత్రి ప్రకటన

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు):—కృష్ణానది అరగాణి ప్రాంతంలో మంచి వర్షాలు కురిసినందువల్ల, శ్రీశైలం, నాగార్జున సాగరు మున్నగు రిజర్వాయర్ల నీటి మట్టాలు గణనీయంగా మెరుగుపడినట్లు సభ వారికి తెలియజేయడానికి ఆనందిస్తున్నాను.

29-7-1988 తేదీ నాటికి రిజర్వాయర్ల నీటి మట్టాలు ఇలా వున్నాయి :

| | ఈ సంవత్సరం | | గత సంవత్సరం ఇదే తేదీన | |
|---|---|---|---|---|
| 1. శ్రీశైలం | 867.4 | అడుగులు | 845.7 | అడుగులు |
| 2. నాగార్జునసాగర్ | 524.9 | ,, | 512.8 | ,, |
| 3. తుంగభద్ర (ఆనకట్ట) | 1619.04 | ,, | 1603.78 | ,, |
| 4. పోచంపాడు | 1085.0 | ,, | 1058.5 | ,, |
| 5. బలిమెల | 1439.8 | ,, | 1447.55 | ,, |
| 6. జాలాపుట్ (మాచ్ ఖండ్) | 2698.8 | ,, | 2694.25 | ,, |

మనం చాలా మటుకు జలవిద్యుచ్ఛక్తి మీదనే ఆధారపడి వున్నామన్న సంగతి గౌరవ సభ్యులకు తెలిసిందే. ప్రస్తుత స్థాపిత శక్తి ప్రకారం జలవిద్యుత్ 67.01 శాతం కాగా థర్మల్ విద్యుత్ 32.99 శాతం. గత సంవత్సరం కృష్ణానదికి తగినంత నీరు రానందువల్ల జలవిద్యుత్ ఉత్పాదన మే-జూన్ నెలల్లో రోజుకు 4 మిలియను యూనిట్లకు పడిపోయింది. అందుచేత పారిశ్రామిక యూనిట్లకు తీవ్రమైన విద్యుచ్ఛక్తి కోతను, గృహోపయోగ, వ్యవసాయ వినియోగదారులకు "లోడ్ షెడ్డింగ్"ను విద్యుచ్ఛక్తి మండలి విధించవలసివచ్చింది. దురదృష్టవశాత్తు వివిధ కేటగిరీలకు చెందిన పారిశ్రామిక వినియోగదారులపై 15 శాతం నుండి 80 శాతం మేరకు కోత విధించడం జరిగింది. విద్యుచ్ఛక్తి కోత, లోడ్ షెడ్డింగ్ వంటి అసౌకర్యాలు, ఇబ్బందులు, కలిగినప్పటికి ప్రశంసనీయమైన ఓర్పుతో ప్రభుత్వానికి సహకరించినందుకు, ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలకు ప్రగతి శీలురకు రైతాంగానికి, సర్వ ప్రజానీకానికి నా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందువల్ల, మన రిజ

ర్వాయర్ల కు తగినంత నీరు రాకపోవడం వల్ల విద్యుచ్ఛక్తి సరఫరాలో కొరత అనివార్యమై గత్యంతరం లేక పోయిందన్న విషయాన్ని గౌరవ సభ్యులు గమనించగలరని విశ్వసిస్తున్నాను.

శ్రీశైలం, నాగార్జునసాగరులలో వున్న మన రిజర్వాయర్లలోకి ఇటీవల బాగా నీరు వచ్చినందువల్ల యిపుడు మన జల విద్యుత్ ఉత్పాదన రోజుకు 25 మిలియను యూనిట్ల కు పెరగవచ్చు. ఇది జూన్, జూలై నెలల్లోని ఉత్పాదన కంటె 20 మిలియను యూనిట్లు ఎక్కువ గృహోపయోగ, వ్యవసాయ వినియోగ దారులపై విధించిన "లోడ్ షెడ్డింగ్"ను ఎత్తి వేయవలసిందని విద్యుచ్ఛక్తి మండలికి ఇదే వరకే సూచించడం జరిగింది. వారు అలాగే ఆ సూచన మేరకు "లోడ్ షెడ్డింగ్" ను 22-7-1988 తేదీ నుండి ఎత్తి వేశారు.

జలవిద్యుత్ ఉత్పాదన మెరుగైన పరిస్థితిని దృష్టిలో వుంచుకొని, ఈ రోజే పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలను కూడా తెలుసుకొన్న మీదట పారిశ్రామిక వినియోగదారులకు విద్యుచ్ఛక్తిని యథావిధంగా సరఫరా చేసేందుకు తగు చర్యలను వెంటనే ప్రారంభించవలసిందని విద్యుచ్ఛక్తి మండలికి సూచించడం జరిగింది.

ఇదే సమయంలో పోచంపాడు వద్ద మూడవ జల విద్యుత్ ఉత్పాదన యూనిటు కూడా 24-7-88 తేదీన జయప్రదంగా పనిని ప్రారంభించిందని సభ వారికి తెలియజేయడానికి సంతసిస్తున్నాను. దీనితో పోచంపాడు వద్ద గల అన్ని టర్బయిన్లు పనిని ప్రారంభించాయి. వీటి మొత్తం స్థాపిత శక్తి 27 మెగావాట్లు.

అంతేకాకుండా, విజ్ఞేశ్వరం వద్ద సహజ వాయువుతో విద్యుత్ ఉత్పాదన కేంద్రాన్ని, ముద్దనూరు వద్ద 2 × 210 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేస్తున్నది. ఈ ప్రాజెక్టులకు అవసరమైన నిధులను సమకూర్చుకొనేందుకు సర్వవిధాల కృషి చేయడం జరిగినది. పై విధంగా చర్యలు చేపట్టడం వల్లనూ, వ్యవసాయ, గృహోపయోగ, పారిశ్రామిక వినియోగదారులందరి సహకారంతోనూ ప్రభుత్వం ఇకపై సంతృప్తికరంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలదని విశ్వసిస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, క్లారిఫికేషన్ కాదండి, చిన్న సూచన మాత్రమే చేయదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి కంపేర్ చేస్తూ ఫిగర్స్ ఇచ్చారు. ఇంకా హెల్ప్‌ఫుల్‌గా ఉండాలంటే అసలు రిజర్వాయర్స్ యొక్క కెపాసిటీ ఎంత, ఫిలప్ అయ్యేందుకు ఇంకా ఎన్ని అడుగుల నీరు కావలసి ఉందో చెబితే బాగుండేది.

శ్రీ కె. బాపిరాజు :— ఆంధ్ర రాష్ట్రానికి ఇంత గొప్ప వర్షం రావడం భవిష్యత్తులో చాలా తోడ్పడుతుందని చెప్పడానికి ఇదొక నిదర్శనం. 5 సంవత్సరాల నుంచీ ఉన్న ఇబ్బందులు ఈ వారం రోజుల్లో భగవంతుడు తీర్చాడు.

అయితే ఈ విషయంలో కొంత దురదృష్టకరమయిన విషయం డెల్టా ప్రాంతానికి జరిగింది. ఆ ప్రాంతానికి ముఖ్యమంత్రిగారు వెళ్ళి చూసి అక్కడి ప్రజలకు కొంత మనోధైర్యాన్ని ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :—గౌరవనీయ నాగారెడ్డి గారు ఫుల్ కెపాసిటి రిజర్వాయర్ల సంగతి అడిగారు. దానికి నేను ఈ విధంగా తెలియ చేస్తున్నాను.

| | | | |
|---|---|---|---|
| జాల్ పుట్ | .. | 2275 | అడుగులు |
| బలిమెల | .. | 1516 | ,, |
| గుంటవాడ | .. | 1360 | ,, |
| డొంకరాయి | .. | 1327 | , |
| శ్రీశైలం | .. | 885 | ,, |
| నాగార్జునసాగర్ | .. | 590 | ,, |
| తుంగభద్రా డ్యాం | .. | 1633 | ,, |
| నిజాంసాగర్ | .. | 1405 | ,, |
| పోచంపాడు | .. | 1091 | ,, |

శ్రీ కె. బాపిరాజు :—ముఖ్యమంత్రి గారిని డెల్టా ప్రాంతాల గురించి అడిగాను. వర్షాలు లేక అలమటించిపోతున్న సమయంలో వర్షాలు వచ్చి ఆనందంలో ముంచాయి. కానీ దురదృష్టవశాత్తు డెల్టా పరిధూలకు ముంపు వచ్చింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ఏం చెబుతారు ?

శ్రీ ఎన్.టి. రామారావు :—గౌరవ సభ్యులు మంచి మాట వేసారు. కానీ అది అంత తేలిక కాదు. వాటి అన్నిటి వివరాలు, భవిష్యత్తులో ప్రభుత్వ విధానాలు తెలియచేయడం అవసరం కాదు. పూర్తిగా ఆలోచించి ఇక్కడే ఈ సభలోనే ప్రకటన చేస్తానని మనవి చేస్తున్నాను నేను పర్యటించడమే కాదు ఉపరాష్ట్రపతిగారికి కూడా జలమయమయిన ఆ ప్రాంతాలను చూపించడం జరిగింది. పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకొంటూనే ఉన్నాము. అధికారుల తోనూ, మంత్రులతోనూ, శాసన సభ్యులతోనూ మాట్లాడి తెలుసుకొంటూనే ఉన్నాను. పూర్తి వివరాలు తెలుసుకొని, ఏ నిర్ణయాలు తీసకొన్నదీ మొత్తం సభవారికి తెలియచేస్తాను.

## సభా కార్యక్రమము

శ్రీ పి. నరేంద్ర :—అధ్యక్షా, నగరంలో చాలా భయాందోళనకరమయిన వాతావరణం ఏర్పడి ఉంది. సివిల్ డిఫెన్స్ అనే ఒక పేపరు నాటికాయంత అక్షరాలతో ఒక పత్రికటన చేసింది. హైదరాబాదులో 'ఉర్దూ బచావో' అనే జులూస్ రేపు బయలు దేరుతుందట. దానిలో శాసన సభ్యులు కూడా పాల్గొన బోతున్నారట. దుకాణాలను లూటీ చేయాలనుకొంటున్నారని వ్రాసారు.

ఈ విషయంలో కమీషనర్ సూర్యనారాయణగారిని కూడా ఛాలెంజ్ చేస్తూ పత్రికలో ఉంది. హైదరాబాదులోని దుకాణాదారులందరూ ఆందోళన చేస్తున్నారు వారికి రక్షణ కలిగించమని కమీషనర్ గారిని అడిగారు. పేపర్ ఎడిటర్ హాసన్ అజ్‌గర్. కబిల్‌పూరా నుంచి జులుస్ రేపు ఉదయం ఊరేగింపుగా బయలుదేరి సోనా-చాంద్ దుకాణాలు లూటీ చేయాలనుకొంటున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు :— ఏ మాత్రం కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. పూర్తిగా అందరికీ తగు రక్షణ కల్పించబడుతుంది. లా అండ్ ఆర్డర్ సంరక్షించబడుతుంది, అని తెలియజేస్తున్నాను.

శ్రీ ఏ నరేంద్ర :— పేపరు ప్రకటన ఇచ్చినందుకు, భయంకరమయిన వార్తలు ప్రచురించినందుకు ఆ ఎడిటర్ పైన ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోదు?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఏమి చర్య తీసుకొంటాము బ్రదర్. ఎన్నో రకాలయిన ప్రకటనలు వస్తూనే ఉన్నాయి. అవన్నీ నిజం కాదని ప్రజలకు కూడా తెలుసు. అది నిజం కాదని ఈ సభలో తెలియజేస్తున్నాను.

## 1988–89 సం.నకు బడ్జెటుపై సాధారణ చర్చ

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం 5 సంవత్సరాల తన పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకొన్న తరువాత ప్రవేశపెట్టిన బడ్జెటు ఇది. అదే విధంగా 7వ పంచవర్ష ప్రణాళిక పూర్తికావడానికి ఒక సంవత్సరం మాత్రమే మిగిలి ఉంది ఇటువంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వంయొక్క ఆర్థిక స్థితిగతులను అంచనా వేయడానికి సరైన సమయం అవుతుంది. మొత్తం దేశం పరిస్థితులలో ఒక భాగమైన మన రాష్ట్రం పరిస్థితి కూడా చూడవలసి ఉంటుంది. దేశం మొత్తం మీద ఈ రోజున తీవ్రమయిన ఆర్థిక, రాజకీయ సంక్షోభం పెరుగుతూ ఉంది. దాని దుష్ఫలితాలు కూడా మన రాష్ట్రం మీద, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల మీద కూడా ఖచ్చితంగా ఉంటూ ఉన్నవి. ఈ సందర్భంలో నేను రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యతను విస్మరింపడం మంచిదికాదు; నేను మిగతా విషయాలలోకి వెళ్లేముందు ఒకటి స్పష్టం చేయవలసి ఉంటుంది. ఈ రోజున రాష్ట్రం సమగ్రాభివృద్ధి కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలలో సమూలమైన మార్పులు రావలసివుంటుంది. కేంద్రం మనకు 40 శాతం బడ్జెట్ తోడ్పడుతున్నదా, 50 శాతం తోడ్పడుతున్నదా అనేది కాదు ప్రధాన సమస్య. 100కి 90 వంతులు మన ఆర్థిక వనరులన్నీ లాగేసుకొంటున్న కేంద్రం ముఖ్యంగా 40 వంతులు 50 వంతులు వుందనేది ఇక్కడ ప్రధానం కాదు. పైగా రాష్ట్ర అభివృద్ధి కావాలంటే ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి శ్రీనగర్‌లో సమావేశమై అప్పుడు చేసిన సూచనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం చేతులలో విదేశీ వ్యవహారాలు రక్షణశాఖ, తంతి తపాలా, రవాణా శాఖ, [illegible] అంశాలు మాత్రమే వున్న సమస్త అధికారాలు రాష్ట్రాలకు ఇవ్వవలసి వుంటుంది. అదే గనుక [illegible] పైన ఎన్ని

ఆలోచించినా ఈ రోజు అతి తీవ్రంగా కలవర పరుస్తున్న పంజాబ్ సమస్య మాదిరి పరిష్కారం కాదు. ఇది వరకు శ్రీలంక అనుభవం మనకు తెలియజేస్తోంది. సంవత్సరం దాటినప్పటికయినా అక్కడవున్న ఆ ప్రజల జాతీయ మనోభావాలను, వాళ్ల యొక్క జాతీయ స్వతంత్ర కాంక్షను అణచివేయలేకపోయాయి. కనుక రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారాలు ఇవ్వకుంటే రాష్ట్రాభివృద్ధి అనేది ఏమాత్రం వుండేది? ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం చాలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. తీవ్రమైన ఆందోళన చేయవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం కేంద్ర మీదనే వదలిపెట్టి తన బాధ్యత ఏమాత్రంలేదని విస్మరించడం కూడా తంతవ్యం కాదు. తనకున్న అధికారాల మేరకు చూడవలసివుంటుంది. అయితే ఆర్థిక శాఖామంత్రిగారు తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన విధంగా ఇది సమతావాదానికి దారితీసే బడ్జెట్ గాదు. రాష్ట్ర సమగ్రాభి వృద్ధికి దారితీసే బడ్జెట్ అంతకంటే కాదు. కేవలం మేడిపండులాంటి బడ్జెట్. సంక్షేమ కార్యక్రమాలకు వారు ఇచ్చిన ప్రాధాన్యతను నేను వార్షిస్తున్నాను. కానీ అదే సమయంలో నేను నా భయాన్ని వ్యక్తం పరుస్తున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా చీరలు, ధోవతులు ఇలాంటి వాటి విషయంలో నాన్ ప్రొడక్టివ్ సెక్టారులలో ప్రభుత్వం ఎక్కువగా పెట్టుబడి పెడుతున్నదని ఇతరులు చేస్తున్న విమర్శలను అడ్డము పెట్టుకొని, అందరు అన్నారు కాబట్టి నేను వీటికి ఎగనామము పెడతాననే స్థితికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ క్షణంలో దిగజారినా ఆశ్చర్యం లేదు. అలాంటి స్థితికి దిగజారకూడదని మనవిచేస్తున్నాను. అదే సమయంలో దాని వాస్తవ స్థితి ఏమిటో చూడకుండా ఈ ప్రభుత్వం ఏదో పెట్టుబడి క్రింద దీనిని జమ చేసుకొనే అవగాహన చాలా తప్పు అవుతుంది. మనం పేద ప్రజలకు ఇచ్చే సదుపాయాలు ఏదో దయా దాక్షిణ్యాలతో యివ్వడం కాదు. వాళ్లు శ్రమ చేసి సంపాదించిన ఈ సొత్తు నుంచి కొద్ది భాగం వాళ్లకు ముట్ట చెబుతున్నాము. పూర్తి భాగం ముట్ట చెప్పడం లేదు. ఇదే సమయంలో ప్రభుత్వం ఒకటి అంగీకరించాలి. మనం ఇచ్చే సహాయం వాళ్లు స్వతంత్రంగా తమ కాళ్ల మీద తాము నిలబడి, తమ ఆర్థిక, సాంఘిక పరిస్థితులను మెరుగుపరచుకొనేందుకు తోడ్పడాలి. కాని వాళ్లను బిచ్చగాళ్ళుగా తయారు చేసే విధంగా కాదు, అయ్యా నీకు దండం. బాబు ఏమి యిస్తావు అని యాచించే స్థితికి వాళ్లను దిగజార్చకూడదు. వాళ్ల హక్కుగా దీనిని మనం గుర్తించి చేయాలి. ఇప్పుడు మన రాష్ట్రాభివృద్ధి ఏమిటని చూసినప్పుడు—మొన్న కామ్రేడ్ శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు చాలా వివరాలు చెప్పారు. నేను ఆ వివరాలలోకి పోకుండా కొద్ది విషయాలు మాత్రం మనవి చేయదలచుకొన్నాను. మొదట ఋణ భారము తీసుకొందాము. ఏ స్థితి వున్నప్పటికయినా ఒక రాష్ట్రానిది, ఒక ప్రభుత్వానిది, ఒక వ్యక్తిది కానీ ఆయన ఆర్థిక పరిస్థితి ఎలా వుందన్నప్పుడు ఆయన ఎవరికి అయినా అప్పులు వున్నాయా. లేకపోతే నిధులు పెరిగి వున్నాయా అనేది చూస్తాము. ఆ విధంగా చూసినప్పుడు 1983-84వ సంవత్సరంలో మన రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అప్పులు—అంటే సెంట్రల్ గవర్నమెంట్ నుండి తెచ్చుకున్నవి కానీ, ఓపెన్

మార్కెట్‌లో చేసినవి కానీ అటానమస్ బాడీల నుంచి తీసుకొచ్చుకున్నవి కానీ ఈ అప్పులన్నీ కలుపుకొంటే 2 వేల 856 కోట్ల 76 లక్షల రూపాయలు వుంటే 1988–89వ సంవత్సరం నాటికి 4 వేల 650 కోట్ల 80 లక్షల రూపాయలు వుంది. అంటే సంవత్సరానికి సగటున 450 కోట్ల రూపాయల రుణ భారము ఈ ప్రభుత్వ హయాములో పెరుగుతూ వచ్చింది కానీ ఒక్క పైసా కూడా తగ్గ లేదు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి ఆలోచించినప్పుడు కూడా ఇంతకన్నా దారుణం వుంది, కాదు అనడం లేదు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కలు ప్రకారంగా అంతరంగిక అప్పు సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలు. ఏదేనీ అప్పు సుమారు 56 వేల కోట్ల రూపాయలకు పైగా వున్నది ఈలాంటి పరిస్థితులలో మనం చంకలు ఎగరవేయడం గాకుండా మన స్థితి ఏమిటనే సంగతి చూసుకోవాలి. ఇక పన్నుల విషయానికి వస్తే 1983–84 వ సంవత్సరంలో 9 వందల 65 కోట్ల 37 లక్షల రూపాయలు వుంటే 1988–89 నాటికి 2 వేల 134 కోట్ల 4 లక్షల రూపాయలు వున్నది, అంటే 1983–84 వ సంవత్సరంతో మన మొత్తం ఆదాయంలో పన్నుల శాతం 49.42 వుండగా 1988–89 నాటికి 53.05 శాతానికి పెరిగింది. అంటే నాలుగు శాతం సంవత్సరానికి 1 శాతం చొప్పున పెరుగుతూ పోతుంది తప్ప తగ్గించడం లేదు ఇక ఉత్పత్తి విషయం వచ్చినట్లయితే ఆహార ధాన్యాలన్నీ 1983–84 వ సంవత్సరంలో 118 82 లక్షల టన్నులు అయితే 1988–89 నాటికి 97.55 లక్షల టన్నులకు దిగింది. అంటే 21 లక్షా, 27 వేల టన్నులకు దీని వుత్పత్తి పడిపోయింది. అదే విధంగా వ్యవసాయిక వుత్పత్తులు మొత్తంగా చూసినట్లయితే ఇదే తరుగుదల కనిపిస్తుంది. అది ఎంత తీవ్రంగా వుందంటే 2 వేల 2 వందల 4 కోట్ల రూపాయల విలువ కలిగిన వుత్పత్తులు 1983–84 వ సంవత్సరంలో ఉంటే అది 1970–71 ధరలను ప్రాతిపదికగా చేసుకొని అంచనా వేసిన లెక్కలు. అదే లెక్క ప్రకారంగా 1988–89 వ సంవత్సరంలో 2 వేల 49 కోట్ల రూపాయలనుండి 2 వందల 45 కోట్ల రూపాయల విలువ కలిగిన వ్యవసాయిక వుత్పత్తులు దెబ్బ తిన్నాయి. పారిశ్రామిక వుత్పత్తులలో కూడా మైనింగ్, టెక్స్‌టైల్స్, టొబాకో, పేపర్, పెట్రోలియం ప్రొడక్ట్స్ అదే విధంగా నాన్ మెటాలిక్ ప్రొడక్ట్స్, బేసిక్ మెటాలిక్ ప్రొడక్ట్స్ పీటనికిటిలో చాలాఘోరంగా వుత్పత్తులు పడి పోవడం జరిగింది. ఉద్యోగ వసతికి వస్తే అయ్యగారు (రామారావు గారు) అధికారంలోకి వచ్చినప్పుడు 17 లక్షలు వుంటే ఇప్పుడు అది 26.82 లక్షలు దాదాపు 27 లక్షలు అయింది. సగటున సంవత్సరానికి 2 లక్షల మంది నిరుద్యోగుల స్థానం పెరుగుతూ వచ్చింది. అదే విధంగా రైతాంగానికి గిట్టుబాటు ధరలు లేవు. కానీ చిల్లర ధరలు, టోకు ధరలు వినిమయ దారులకు అందకుండా విస్తారంగా పెరుగుతున్నాయి. వుదాహరణకు నేను గత సంవత్సరం లెక్కలు ఈ సంవత్సరం మార్కెట్ ధరలను పోల్చి చూసుకుంటే అంతులేకుండా పెరిగింది. ఈ పెరగడంలో బియ్యం, కూరగాయలు ఇలాంటివి కొన్ని ఎలా పెరిగినాయంటె 400 శాతానికి కూడా ధరల పెరుగుదల వుంది, వంకాయలు బెండకాయలు,

చివరకు ఎందుకు పనికిరాని ఒక మూరెడు కూడా పొడుగులేని సొరకాయలు ఒక్కొక్కటి 5 రూపాయలు, 8 రూపాయలు పెట్టి కొనవలసి వస్తున్నది. పరిస్థితి ఈ విధంగా వున్నది. అయితే ఈ అభివృద్ధి కుంటుపడడానికి ప్రధానమైన కారణం కేవలం ప్రకృతి విపత్తు అని మాత్రం ఒక్కటే అనుకోవడానికి వీలులేదు. ప్రకృతి విపత్తు వున్నది. దాని నష్టాలు వున్నమాట నిజమే. అంతకన్నా తీవ్రమైనది ఒకటి వుంది. అది రాజీవ్ గాంధీ జులై నెలలో ఢిల్లీలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సమావేశంలో ఒక మాట అన్నారు. 7వ పంచవర్ష ప్రణాళికలో 1 లక్ష 80 వేల కోట్ల రూపాయలను అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు చేయడం జరిగింది. అందులో నుంచి 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలకు అందినవి. 1 లక్ష 50 వేలు అనగా 83 శాతం గుటకాయస్వాహా అయిపోయింది. ఇది చిన్న మాట కాదు. దేశం మొత్తం మీద జరిగితే మన రాష్ట్రంలో జరగ లేదు. ఆ విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం అయినా ఆత్మ పరిశీలన వున్నదా ? మనం వెచ్చించే ఈ డబ్బు అంతా 93 శాతం సగటున దొంగల చేతులలోకి, దోపిడీదారుల చేతుల్లోకి పోతూ వున్నది. ఇది చూడకుండా కేవలం ప్రకృతి మీదనే నిందవేస్తే మాత్రం లాభం లేదు. పైగా మన ప్రణాళికా ఫలితాలన్నీ నూటికి పదిమంది చేతుల్లో వున్నాయి, ఆ పదిమందిలో కూడా అరశాతం మందే ఎక్కువ లాభపడుతున్నారు. దేశంలో మాదిరిగానే మన రాష్ట్రంలో కొన్ని సెక్షన్స్ చేతుల్లోకే వెడుతున్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారం భారతదేశంలో సంవత్సరానికి 30, 40 వేల కోట్ల రూపాయల దొంగ డబ్బు ఉత్పత్తి అవుతున్నది. మన రాష్ట్రంలో కూడా 4, 5 వేల కోట్ల రూపాయలు అయినా ఉత్పత్తి కావడం లేదని చెప్పగలమా? సినిమా హాల్స్ మీద సినిమా హాల్స్, మేడల మీద మేడలు, ఎలక్షన్స్ వస్తే కోట్ల రూపాయలు ఎక్కడ్నుంచి వస్తున్నాయి? దానిని అదుపు చేసే ఆలోచన ఏమైనా వున్నదా అని అడుగుతున్నాను అలాంటి ప్రయత్నాలు చేయకుండా కేవలం ఉపన్యాసాలు ఇచ్చినంతమాత్రాన ప్రయోజనం లేదు. భూసంస్కరణలు ప్రవేశపెట్టాలని చెప్పినప్పుడు మరి పట్టణాల సంగతి ఏమిటి అని పాలకవర్గం వారు అంటున్నారు. కేంద్రంలోని కాంగ్రెసు నాయకులు కూడా అదే మాట అంటున్నారు. నేనొక మాట చెబుతాను. పట్టణాల మీద గరిష్ఠ పరిమితి విధించవలసిన సమయం వచ్చింది. 5 లక్షలకంటె ఎక్కువ ఆస్తి మీద సీలింగ్ విధించండి. అంతకంటె ఎక్కువ వున్నది తీసుకోండి అని కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం వారు అంటున్నారు. పది లక్షల ఆస్తిని పరిమితం చేసి అంతకన్నా ఎక్కువ వున్నదానిని సీలింగ్ క్రింద తీసుకోండి. అలా చేసే అధికారం రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రం ఆర్టికల్ 39–సి క్రింద [illegible] వుంది. ఆ ప్రకారం మీరు చేయండి. దీనికి కేంద్రం కూడా వ్యతిరేకించదు. వారు ఒకవేళ వ్యతిరేకిస్తే వారే బయట పడతారు. మీరు ఆ విధంగా [illegible]

వర్గాల క్రిందికే వస్తారు. అలా భూస్వామ్యవర్గాల పార్టీ ఉంది ఆధార పడిన రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్న అభిప్రాయంతోనే వామపక్ష ప్రజాతంత్ర శక్తులన్నీ కలసి మూడవ శక్తిగా ఏర్పాటు కావాలని మేము చెప్పాము. ఉనుతా శక్తిగా ఈ మధ్యనే అలాంటి ప్రయత్నం ప్రారంభించాము. అప్పుడది చూడటానికి చిన్నదిగా కన్పించవచ్చు గాని త్వరలోనే పెద్ద శక్తిగా పెరుగుతుందనే ఆత్మవిశ్వాసం వుందని మనవిచేస్తున్నాను. ఈ రోజు దేశవ్యాప్తంగా రూపాయి విలువ బాగా పడిపోయింది. 1964 సంవత్సరానికి ఇప్పటికి వంద నుండి పదమూడు పైసలకు వచ్చిందని చెబుతున్నారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను సరిగా వుంచితే చిల్లర వస్తువుల ధరలు అదుపులో పెట్టటానికి అవకాశాలువున్నాయి. రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన వస్తున్న కష్టాల దృష్ట్యా నేనొక సూచన చేయదలచుకున్నాను. నేను అప్పులన్నీ మాఫీ చేయాలని కోరడం లేదు. బ్యాంకులలో గాని, సహకార సంఘాలలో గాని వేయి రూపాయల వరకూ వున్న అప్పులన్నింటిని మాఫీ చేయండి. పబ్లిక్ సెక్టార్‌కు సంబంధించి ఈ ప్రభుత్వపు అవగాహన లోపభూయిష్టంగా వుంది. మా ప్రభుత్వ ఉద్దేశ్యం బిజినెస్ చేయడం కాదని అన్నారు. ప్రభుత్వరంగంలో పరిశ్రమలను నెలకొల్పటానికి ప్రభుత్వం ఇష్టపడడం లేదు. ఈ ప్రభుత్వ పారిశ్రామిక విధానం ప్రైవేటు రంగాన్ని బలపరిచేదిగానూ, పబ్లిక్ రంగాన్ని బలహీనపరిచేదిగానూ వుంది. మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీకి ఆల్విన్ నిశాన్‌ను అప్పగించడం దుర్మార్గమైన చర్యగా దానిని నేను ఖండిస్తున్నాను. కేంద్రం, రాష్ట్రం, రోజూ తగాదా పడుతూ కేంద్ర పరిశ్రమల మంత్రి ఆంధ్రప్రదేశ్‌లో తిరుగుతూ తెలుగుదేశ ప్రభుత్వాన్ని నాశనం చేసేవరకూ నిద్రపోనూ అని అంటూ ఆల్విన్ నిశాన్‌ను మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీకి అప్పగించటానికి సమర్థిస్తున్నారు. ఈ విషయంలో ఇద్దరూ ఏకీభవించారు. పార్టీలు వేరైనా స్వభావాలు ఒక్కటిగా కన్పిస్తున్నాయి. మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీకి 1951 సంవత్సరంలో ఆస్థి ఒకకోటి అయిదు లక్షలు వుండగా 1986వ సంవత్సరంలో 480 కోట్ల 14 లక్షలకు అది పెరిగింది. ఈ డబ్బు వారి స్వంతంది కాదు. బ్యాంకులు, ఇతర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇచ్చిన డబ్బుతో వారు పెత్తనం సాగిస్తున్నారు. ఎ.పి.ఐ.డి.సి. ప్రభుత్వ రంగం పేరుతో లైసెన్సు తీసుకొని ప్రైవేటు రంగాన్ని బలపరిచే దళారిగా ఉపయోగపడుతున్నది. కాంగ్రెసు ప్రభుత్వ హయాములో కూడా ఇలాగే చేశారు. రాజమండ్రి పేపరు మిల్లును బంగూర్ వారికి ఇచ్చారు. సిర్పూర్ ఫ్యాక్టరీని బిర్లాలకు ఇచ్చారు. ఈ ప్రభుత్వం కూడా ఇలాగే చేస్తున్నది. ఆల్విన్ నిశాన్‌ను ప్రభుత్వ సంస్థ క్రిందకు తీసుకురండి అని మనవిచేస్తున్నాను.

ఇక, రాష్ట్రంలో అత్యంత ప్రధానమైనది కరువు, వరద నివారణ విషయం, పారి విద్యుత్ ప్రాజెక్టులు కాని, నీటి పారుదల ప్రాజెక్టులు కాని పూర్తి కావటానికి ఎంత డబ్బు అవుతుంది. ఎన్ని సంవత్సరాల కాలం పడుతుంది అనే విషయాలను చెప్పండి. వాటికి ఒక కాల పరిమితి పెట్టండి, సాధారణ బడ్జెటులో

కేటాయిస్తే ఇక ఒక పైసా కూడా మిగలదు. అందువల్ల 5 లక్షలకు పైన ఆస్తి వున్నవారిపై ప్రకృతి విపత్తు పన్ను వేయండి. సంవత్సరానికి వేయి కోట్లు వసూలు అయ్యేట్లు చూస్తే ఆ డబ్బుతో భారి విద్యుత్ ప్రాజెక్టులు, నీటి పారుదల ప్రాజెక్టులు, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు కట్టండి. ఈ మధ్య పరిశ్రమల సందర్భంలో క్రీడల కార్పొరేషన్ పబ్లిక్ రంగంలో పెడతామని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ రంగంలో వున్న ఎ. పి. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌కు కాంగ్రెస్ వారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేశారు. పాలకులు ఏది చెబితె అధికారులు అలా చేస్తారు. లోపాలు వుంటే సరిదిద్దాలి కాని రద్దు చేయడం హానికరం. కొత్త సంస్థ అనవసరం. వున్న సంస్థను పునరుద్ధరించాలని, దానినే వడపాలని కోరుతున్నాను.
12-40 మ. కోతె బలహీనవర్గాల సంక్షేమం గురించి మీరు ఎంతో మాట్లాడారు. బి. సి. ల కొరకు మురళీధర్ కమీషన్ రిపోర్టు గురించి ఏమి చేశారు? జనాభా ఎంత వుందనేది వదిలి పెట్టండి, 33 పర్సంటు వుందా 48 పర్సంటు వుందా అనేది వదిలి పెట్టండి, ఎంత పర్సంటేజ్ వుందనేది నిర్ణయించండి అంటే ఎందుకు నిర్ణయించడం లేదు. పైగా యింకొక కమీషనును వేస్తామన్నారు, వద్దు అని చెప్పాము. ఇంత వరకున్న లెక్కల ప్రకారము తేల్చుమన్నాము. అంతేగాకుండా మిగతా ఆర్థిక కార్యక్రమాల విషయములో, వారి రిజర్వేషన్సు విషయములో వాటి భద్రత విషయములో అనేక సూచనలు చేశారు మురళీధర్ కమీషనువారు. వాటి అన్నింటిని వదిలిపెట్టి పీడ పోయింది అనుకుంటున్నారు. కాపునాడు మహాసభను చూచి యిప్పటికైనా కండ్లు తెరవండి. దానిని వుపయోగించుకోడానికి స్వార్థపర వర్గాలకు అవకాశం యివ్వకండి. పేదవారు మీ రాజకీయాల క్రింద నలిగిపోయేట్లు చేయకండి. ఇప్పటికైనా మురళీధర్ కమీషను సిఫారసులను అమలు జరుపండి. జనాభా లెక్కలను హైకోర్టు చెప్పిన ప్రకారము తేల్చండి. అంతకన్నా దూరం పోయి చేయవలసిన అవసరం లేదు. ఇక విద్యుచ్ఛక్తి గురించి యింతవరకు ముఖ్యమంత్రిగారు ఒక హామీ యిచ్చారు; యీ సభలో — ఇండ్లకు గాని గ్రామీణ విద్యుద్దీకరణకు గాని లైన్ చార్జెస్ భరించవలసిన పని లేదన్నారు. కాని యింత వరకు ఆర్డరు యివ్వలేదు. లైన్ చార్జెస్ యిస్తే తప్ప చేయడం లేదు, హరిజన వాడల్లో కరెంటు లేదు. అందువల్ల విద్యుచ్ఛక్తి విషయములో యిచ్చిన హామీని నిలబెట్టుకోండి. చిన్న పరిశ్రమలకు వి. ఎల్. సి. లేకుండా చేస్తామన్నారు. కాని మళ్లీ వి.ఎల్.సి. ప్రవేశపెట్టారు. అలాంటిది జరుగనీయకూడదు. ఇప్పుడు విద్యుదుత్పాదన గురించి ముఖ్యమంత్రిగారు ఒక స్టేటుమెంటు యిచ్చారు. సంతోషం. ఈ సందర్భములో ఒక విషయం చెబుతున్నాను. నాగార్జునసాగరు వద్ద అణు విద్యుత్ కేంద్రము నెలకొల్పడానికి మనం చేసిన ప్రయత్నం ఏమైంది? దానిని సాధించండి. కొంత మంది, జనములో అనవసరమైన భయాందోళనలను లేపి నాగార్జునసాగరు వద్ద విద్యుత్ కేంద్రము వద్దు అనే వుద్యమాన్ని లేవదీస్తున్నారు. ప్రజలలో అనుమానం లేకుండా వారికి పూర్తి విశ్వాసం యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అక్కడ అణు విద్యుత్ కేంద్రాన్ని సాధించడానికి పూర్తిగా పూనుకోవాలి.

పోతే భూసంస్కరణల గురించి అనేకసార్లు చెప్పాము. ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము చట్టాన్ని సవరించండి. రెండవది, కలెక్టరుకు ఏ కేసులపైనా తనంతట తాను గాని యితరులు చేసిన ఫిర్యాదుల పైన గాని రీఓపెన్ చేసే అధికారం యివ్వండి. ప్రైవేటు బిల్లుగా నేను యిదివరకు పెట్టాను. సవరిస్తామని చెప్పారు, ఏడాది అయింది యింతవరకు సవరించ లేదు. అంతే గాకుండా అన్ని స్థాయిల్లో అఖిల పక్ష కమిటీలను పెట్టండి. వివిధ రకాల పేర్లతో దాగి వున్న సీలింగు పైన వున్నటువంటి భూములను ప్రభుత్వానికి అప్పగిస్తాయి. వాటికి స్టాట్యూటరీ పవర్సు యివ్వండి, అన్నీ బయటకు తీస్తారు. పంచడమనేది, మీరే పంచండి. ఇంతవరకు ఆ పని చేయలేదు. అది కూడ చేయమని చెబుతున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి మొత్తం మీద పెరుగుతున్న ధరల దృష్ట్యా ఒక సూచన. అందరు ప్రజలకు రెండు రూపాయలు, రెండున్నర రూపాయలకు కిలో బియ్యం దొరికేట్లు ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయడం తప్ప మరొక మార్గం లేదు. దాని గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. పోతే వికలాంగులు, వృద్ధులకు యివ్వవలసిన పెన్షన్స్ గురించి యిందులో ఏమీ తెలుప లేదు. దానిని పెంచాలని కోరుతున్నాను. హరిజనుల మీద యింకా అత్యాచారాలు జరుగుతున్నాయి. గిరిజనుల మీద జరుగుతున్నాయి, దళితుల మీద జరుగుతున్నాయి. పైగా యీ మధ్య కాలములో పూరీ శంకరాచార్యులు ఒకమాట అన్నారు. హరిజనులను హరిజనులుగా చూడాలన్నారు, స్త్రీలను స్త్రీలుగా చూడాలన్నారు. హరిజనులను, స్త్రీలను కించపరుస్తూ స్త్రీలకు సతీసహగమనం అన్నారు. హరిజనులను అంటరానివారు అన్నారు. దానికి వ్యతిరేకంగా అందరూ ఖండించారు, చాలా సంతోషిస్తున్నాను. కాని ఆ విషయాన్ని గురించి ఎవరు ఏమి చెప్పారు ? పూరీ శంకరాచార్యులు చెప్పించి ఆయన వ్యక్తిగత అభిప్రాయం కాదు. హిందూ మతములో వున్నటువంటి మత ఛాందసాన్ని ఆయన వున్నది వున్నట్లుగా బయట పెట్టారు. మీరందరు కూడ హిందూ మతాన్ని నెత్తిన పెట్టుకొని పూజిస్తున్నారు. ఎందుకు ఖండిచరు ? ఖండించకపోగా ఆ మత ఛాందసాన్ని మన ఆంధ్ర ప్రదేశ్‌లో, తెలుగు దేశము పార్టీ ప్రభుత్వానికి వచ్చిన తరువాత, కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరే-ఆ మత మౌఢ్యాన్ని-పెంచుతున్నారు. ఏ ఆఫీసుకు పోయినా తిరుపతి వేంకటేశ్వరుడి ఫోటో, పూరీ జగన్నాథుడి ఫోటో వుండడం, ఏది ప్రారంభోత్సవం చేయాలన్నా మంత్రతంత్రాలతోపాటు కొబ్బరి కాయలు కొట్టడం జరుగుతున్నది. ఇవి అన్ని కూడ మత ఛాందసాన్ని పెంచే చర్యలు. వాటిని తక్షణమే నిషేధించాలని మనవి చేస్తున్నాను. పోతే గిరిజనుల గురించి చెప్పారు. ఆదిలాబాదులో మీరు వేసిన స్కీముల్ని మొత్తం పాడై పోయినవి. మీ పార్టీ మీద కూడ-కాంగ్రెస్ మీద ఏ రకంగా అయితే గిరిజనేతరులకు చెందిన ధనికవర్గాల ప్రాబల్యం వుందో-అదే విధంగా మీ మీద-వుంది. గిరిజనులకు మీరు సున్న చుట్టారు. నాన్‌ట్రైబల్స్ మెప్పు కొరకు నానా తంటాలు పడుతున్నారు. ఉదాహరణకు ఒకటి చెబుతాను ఖమ్మం జిల్లాలో పాల్వంచ మండలములో పేటచెరువు అనే గ్రామములో సర్వే నెం. 809 రో 800

ఎకరాలను భూస్వాములు అగ్ర వర్గాలకు చెందిన వారు ఆక్రమించుకొని వున్నారు— నాన్ ట్రైబల్—నేను 5 ఏండ్లు నుండి అందరి చుట్టూ తిరిగితే సర్వే చేయించి డిమార్కేషన్ చేయిస్తామన్నారు కాని యీ రోజు వరకు కాలేదు. సర్వే పార్టీ వాళ్ళు పారిపోయి కలిసిపోయినారు. ఐ.టి.డి.ఏ. వారు, రెవిన్యూ వారు, వారితో కలిసిపోయినారు. చివరకు పోరాటము చేసే ప్రజలను పోలీసులు పట్టుకునే పరిస్థితి వుంది. ఏమిటి మీ గిరిజన సంక్షేమం? అంతేగాదు, యీ పక్షపాతం ఎంత దూరము పోయిందంటే, ఖమ్మం జిల్లాలో చెర్ల మండలములో తాలిపేరు ప్రాజెక్టును గిరిజనుల కొరకు కట్టారు, కాని గిరిజనుల భూములు వున్న వైపు కాలువ పోవడం లేదు; రైట్ కెనాల్ చేయడం లేదు, లెఫ్టు కెనాల్ చేస్తున్నారు కేవలం గిరిజనేతరులకు లాభం కలించడానికి. అంతేగాకుండా బాధాకరమైనటువంటి విషయం ఏమంటే, యీ ప్రభుత్వం 25 పర్సెంటు కంటే తక్కువ గిరిజనులు వున్న గ్రామాలను షెడ్యూల్డ్ జాబితా నుండి తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి పూనుకున్నారు. సిఫారసు చేశారు, అంతకన్నా దుర్మార్గం యింకొకటి లేదు. అది ఖచ్చితంగా విరమించుకోవాలని మనవి చేస్తున్నాను. లంబాడీలను గిరిజనులుగా చేశారు, సంతోషము. వారి అభివృద్ధి కొరకు పాటుపడండి, వారి అభివృద్ధి కొరకు షెడ్యూల్డు ఏరియాలో కేటాయించిన డబ్బు గాకుండా నాన్ షెడ్యూల్డు ఏరియాలో వున్న గిరిజనుల కొరకు ప్రత్యేక నిధులు కావాలని కేంద్రముతో పోరాడండి. ఒక్క మాట మాట్లాడరు ఎందుకు? పైగా షెడ్యూల్డు ఏరియాలో లంబాడీలు, కోయలు, గోండులు భూములు కొనకుండా నిషేధించండి అన్నాము, అది చేయడం లేదు. జనాభా నిష్పత్తి ప్రకారము విద్యకు, వుద్యోగాలకు, రాజకీయాలకు పర్సెంటేజిని బట్టి వారికి వేరే వుంచండి, లంబాడీ, ఎరుకుల వారికి, వారి పర్సెంటేజినిబట్టి వేరే వుంచండి కలగాపులగం చేయవద్దు; అన్నాము. ఇంతవరకు చేయలేదు. ఇప్పటికైనా చేయండి. వారికి ప్రాంతీయ స్వపరిపాలన రాకుండా వారి పరిస్థితులు బాగుపడవు అని మనవి చేస్తున్నాను. గూర్ఖాలాండు అనుభవము చూచి యిప్పటికైనా కేంద్ర ప్రభుత్వముతో మాట్లాడి హిల్ కౌన్సిల్, ఫారెస్ట్ కౌన్సిల్ లేకపోతే ట్రైబల్ కౌన్సిల్ అని ఏదైనా పేరు పెట్టండి. కాని వారికి ప్రాంతీయ స్వపరిపాలన యిస్తే తప్ప వారి సమస్య పరిష్కారం కాదని మనవి చేస్తున్నాను.

ఇక మన ప్రభుత్వ పరిపాలన విషయం. మనకు ఒక రాష్ట్ర ప్రభుత్వం వుంది. మనకు అధికారాలు వున్నవి. రాష్ట్రప్రభుత్వ పరిపాలనా యంత్రాంగాన్ని సృష్టించుకునే అధికారం మనకు లేదా? ఉంది. వెంగళరావుగారు వున్నప్పుడు అటువంటి నిర్ణయం తీసుకున్నారు. 1974, 76 లో ఎ.పి.ఎ.ఎస్. అని ప్రత్యేకమైనటువంటి కేడరు గలిగిన అధికారులను ఆయన సృష్టించారు. అది చాలా మంచిది మన రాష్ట్రములో గల ఉత్తమమైన, సాంప్రదాయం గల నైపుణ్యం గల వారిని ఆ కేడరుకు ఎన్నుకున్నారు. దాని తరువాత ఎందుకు మానివేశారు? దానిని పునరుద్ధరించాలి లేకపోతే మన రాష్ట్రము స్వంత కాళ్ల మీద

నిలబడదు ఈ మధ్యన కేంద్ర ప్రభుత్వం ఐ ఎ ఎస్. అధికారులతో మీటింగులు జరుపుతూ కోర్టుం చేసుకుంటున్న దృష్ట్యా ఈ ఎ పి ఎ ఎస్. కేడరుకు పెంచవలసిన అవసరం వుంది. బాధాకరమైన విషయం. ఈ ఎ.పి.ఎ.ఎస్. కేడరుకు 1974 లో 1976 లో జాయింటు సెక్రటరీ హోదా గల కేడరుతో రిక్రూట్ చేసుకున్నారు. అందులో రెవిన్యూ డిపార్టుమెంటు నుండి వచ్చినవారు-సెక్షన్ ఆఫీసర్సు, డిప్యూటి కలెక్టర్సు, అసిస్టెంటు సెక్రటరీస్ హోదాలో వున్నవారు-ఐ.ఎ.ఎస్. హోదా గల అడిషనల్ సెక్రటరీస్ హోదాలోకి వెళ్ళిపోయారు. కాని నాన్ రెవిన్యూ డిపార్టుమెంట్ నుండి వచ్చినటువంటి వారు 11 ఏండ్లుగా సర్వీసు చేస్తున్నప్పటికీ యింకా జాయింటు సెక్రటరీ హోదాలోనే వున్నారు, ఇదేమి న్యాయం? ఎంతో మంది లేరు, పది మంది వున్నారు. పే రివిజన్ కమీషనరు కూడ వారి సర్వీసెస్‌ను కొనియాడారు. వారందరికి యివ్వమని చెప్పారు. కాని ఆశ్చర్యకరమైన విషయము ఏమంటే-మీరు హై పవరు కమిటీ అని ఏదైతే వేశారో అది 18 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన తరువాత ప్రమోషను ఆలోచించాలని చెప్పింది, అది చాలా అన్యాయం. ఇప్పుడు వున్న పది మందికి వెంటనే ఎడిషనల్ సెక్రటరీస్‌గా ప్రమోషను ఇవ్వండి. అందులో చాలా మంది త్వరలో రిటైరు అయ్యే పరిస్థితి వుంది.

ఇకపోతే యీ రాష్ట్రములో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయి. పంజాబులాంటి దుస్థితి మనకు ఏర్పడింది. ఈ రోజు మనము బ్రతుకుతున్నామంటే దుండగుల దయాదాక్షిణ్యాల మీద బ్రతుకుతున్నాము తప్ప రాష్ట్రములో శాంతి భద్రతలు సురక్షితంగా వుండి బ్రతకడం లేదని చెబుతున్నాను. ఏ రోజు పత్రికలు చూచినా, ఇండ్ల దోపిడీ, తన్నులు, హత్యలు, మానభంగాలు కనబడుతున్నాయి. ఎవరికి ఏ విధమైనటువంటి రక్షణ లేదు. పట్టణాలలో, పల్లెలలోను యీ రకమైనటువంటి దుస్థితి వుంది.

పోలీసు స్టేషన్సును రక్షక నిలయాలు అన్నారు. రక్షక నిలయాలు చిత్రహింసల కేంద్రాలు అయినాయి. అందులో మానభంగాలు, ఆపైన హత్యలు, అందులో లాకప్ మరణాలు. ఇవన్ని నిత్యం రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ విధంగా శాంతిభద్రతల క్షీణతకు కారకులు ఎవరు? ఒక వైపున నక్సలైట్సు, రెండవ వైపున భూస్వాములు, ధనికుల గుండాలు. వారు టి. డి. పి. క్రింద కాంగ్రెస్-ఐ క్రింద - ఆ పేరుతో, ఆ జండా క్రింద ఊరేగుతున్నారు. మూడవవారు ప్రొఫెషనల్ గుండాలు ఉన్నారు. నాల్గవవారు పోలీసులు ఉన్నారు. ఈ నలుగురితో ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించిపోతున్నాయి. పోలీసులలో నిజాయితీపరులు ఉన్నమాట నిజం. ఆ నిజాయితీపరులు డ్యూటీకోసం పనిచేస్తూ ఉంటే పనిచేయకుండా అవుతున్న మాట నిజం. మొత్తంగా చూస్తే ఈనాడు శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసులు ఒక గ్యారంటీ గూండా ముఠాగా తయారైందని చెప్పడానికి బాధపడవలసివస్తున్నది. నక్సలైట్సు హింసాకాండ గురించి ఎవరికి భేదాభిప్రాయం లేదు, ఖండిస్తున్నాము. కాని ఒక్క మాట. దీని పరిష్కారానికి మార్గాలేమిటి?

కేవలం పోలీసులే కాదని అందరు ఒప్పుకొంటున్నారు. కాని గ్రామాలలో ఉన్నటువంటి సాంఘిక, ఆర్థిక, సామాజిక పరిస్థితిని ఏమైనా మారుస్తున్నారా? లేదు. భూస్వాముల పెత్తనం, దోపిడీ, లంచగొండితనం—ఇవన్నీ యథావిధిగా కొనసాగుతున్నాయి. వాటిని మార్చకుండా ఏవిధంగా రాజకీయ పరిష్కారాన్ని కనుక్కొంటారు? మీ వర్గ స్వభావరీత్యా దానిని ముట్టుకోరు. పైగా తెలుగు దేశం పార్టీవారు కాని కాంగ్రెస్ పార్టీవారు కాని బహిరంగ సభలలో నక్సలైట్ల రాజకీయాలు తప్పు అని నోటితో ఒక్క మాట కూడా అనలేరు. వారే ఈ సాంఘిక దురాచారాలన్నింటికి మూల స్థంభాలు. పైగా ఈ నక్సలైట్లను సంఘ విద్రోహ శక్తులుగా తమ చేతులలో పెట్టుకొని ప్రతి పక్షాలను అణచడానికి, తమ దోపిడీ పెత్తనం చేయడానికి ఉపయోగించుకొంటు న్నారు. ఆ దృష్ట్యా వారు నక్సలైట్లకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు. ప్రభుత్వాన్ని మాత్రం రంగంలో ఉంచి తను నాటకం ఆడాలని చూస్తున్నారు. అది వారి వినాశనానికే తోడ్పడుతుంది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఆలోచించ వలసి ఉంటుంది. ఒకవైపున పోలీసు పరిస్థితి చూస్తే—వారు చాలా నిరుత్సాహపడిపోయి నక్సలైట్లను అణచే అధికారాలను సామాన్య ప్రజలను అణచడానికి ఉపయోగిస్తున్నారు. మా ఎమ్.సి.పి.ఐ పార్టీని అణచడానికి వరంగల్ జిల్లాలో ప్రత్యేకించి పని చేస్తున్నారు. అక్కడున్నటువంటి నర్సంపేట సి.ఐ. ఇటు తెలుగుదేశంవారికి అటు కాంగ్రెసు వారికి మంచిగా ఉంటూ గత పంచాయితీ ఎన్నికలనుంచి ఇప్పటివరకు రెండు లక్షల రూపాయలు లంచం తీసు కున్నాడు, ఈ రెండు లక్షల రూపాయలు లంచం చాలా గమ్మత్తుగా తీసుకున్నాడు. అక్కడివారిని తీసుకొనిరావడం, కొట్టడం, డబ్బు వసూలుచేయడం, వదలిపెట్టడం జరిగింది. వారిద్దరూ మంచిగా ఉన్నారు కనుక మనుష్యులను ఏరకంగా అణచినా పరవాలేదని ఒక్క వరంగల్ జిల్లాలోనే 1600 మంది మా కార్యకర్తలమీద కేసులు పెట్టి నానారకాల హింసలు పెట్టారు. చివరకు ఈమధ్యన కంసాలీలు దొంగ సొమ్ములు కొన్నారని పట్టుకొని విపరీతంగా కొట్టారు. వారం రోజుల క్రితం నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారంగా దాదాపు 40 వేల రూపాయలు ఆ కంసాలీలను దెబ్బలుకొట్టి వసూలు చేసుకున్నారు. ఇదివరకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. వారిదగ్గర దొంగసొమ్ము ఉంటే కత్తెట్టు చేయడం, కొట్టడం, హింసించడం బాగుండదని చెప్పారు. ఎవడో దొంగ చెప్పాడని వారిని తీసుకొనిపోయి కొట్టి డబ్బు వసూలుచేస్తారా? ఇది నా నియోజకవర్గంలో జరిగింది. విజయవాడ పట్టణం దగ్గర కబరిహింపట్టణంలో ప్రసాద్ వగైరాలను మా పార్టీ కార్యకర్తలు ఆరుగురిని రౌడీషీట్సులో పెడుతున్నారు. అందులో ఒకడు పూర్తిగా కాలు పోయినవాడు. ఒకాయన పక్షవాతంతో చేతులులేనివాడు. వారిని రౌడీషిట్సులో పెడుతున్నారు. మా మండలకమిటీ కార్యదర్శిని రౌడీషిట్సులో పెడుతున్నారు. అదేనా మీ నీతి? వరంగల్ జిల్లాలో మా కార్యకర్తలకు వ్యతిరేకంగా గుండా యాక్టు ఉపయోగిస్తున్నారు అది ఒక్కటే కాదు. అశోక్‌నగర్‌లో మా కార్యకర్తలను తీసుకొనిపోయి దెబ్బలు కొట్టి బలవంతంగా కాగితాలమీద

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించినవారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి, (ప్రతిపాదించబడినది)

సంతకాలు తీసుకొని వ్రాయించుకున్నారు — మేము నక్సలైట్సు కరపత్రాలు పంచుతూ ఉంటే పోలీసులు పట్టుకున్నారని. ఇదేనా నక్సలైట్సును అణచే పద్ధతి? నక్సలైట్సును అణచడానికి ప్రజలంతా సహకరించాలని అంటున్నారు. ఇదేనా మీ సహకారం? లంచగొండి ఉద్యోగస్థులను పట్టుకొనడానికి కూడా అవకాశం లేనివిధంగా తయారైంది. యాంటీకరప్షనువారు వెనుకటి మాదిరిగా డబ్బు ఇచ్చి ట్రాప్ చేయడం లేదు. మీరు డబ్బు ఇస్తే అప్పుడు వచ్చి ట్రాప్ చేస్తామని అంటున్నారు. ఎ.సి.బి. కేవలం మీ రాజకీయ కక్షలు తీర్చుకోడానికి తప్ప మరొకటి లేదు. ఈ రాష్ట్రంలో పెట్టుబడిదారీ ఆర్థికవిధానంలో ఒక సెక్షను బలపడుతున్నది, ఒక సెక్షనుకు రక్షణ కలుగుతున్నది. మీమీ ముఠా తగాదాలతో కులతత్వాలు రెచ్చగొడుతున్నారు. ఇది రాష్ట్రానికి, దేశానికి అనర్థదాయకం. ఈ కులతత్వాలు రెచ్చగొట్టడానికి కాంగ్రెసు, తెలుగుదేశం - ఈ రెండు పార్టీలు సమాన బాధ్యత వహించవలసి ఉంటుంది. ఇది ప్రజలు క్షమించరని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

## అనధికార తీర్మానము

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములను సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించిన వారికి నష్ట పరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై సత్వర చర్యలు తీసుకొనవలసినదిగా ప్రభుత్వానికి సభ సిఫారసు చేయుట గురించి.

శ్రీ జె. వెంకయ్య:—అధ్యక్షా, నేను తమ అనుమతితో ఈ అనధికార తీర్మానమును ప్రవేశ పెడుతున్నాను.

"వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములను సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించిన ఎడల వారికి నష్ట పరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై సత్వర చర్యలు తీసుకొనవలసినదిగా ప్రభుత్వానికి ఈ సభ సిఫారసు చేస్తున్నది."

మిస్టరు డెప్యూటీ స్పీకర్: —ఈ తీర్మానం ప్రతిపాదించబడినది.

శ్రీ జె. వెంకయ్య:—అధ్యక్షా, ఆంధ్ర దేశంలో 1981 జనాభా లెక్కల ప్రకారం 5,35,49,673 మంది మొత్తం జనాభా ఉంటే అందులో వ్యవసాయ కార్మికులు 83 25.017 మంది ఉన్నారు. నేటి లెక్కల ప్రకారం సుమారు 6

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములను సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించినవారికి నష్ట పరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి. (ప్రతిపాదించబడినది)

కోట్ల మంది మొత్తం జనాభా ఉంటే దానిలో కోటి మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారు అని చెప్పవచ్చు. ఇదే కాకుండా భూమి సాగుదారులలో 71 లక్షల మంది రైతులుగా సెన్సస్‌లో నమోదు అయి ఉన్నారు. ఇందులో ఒక హెక్టారు లోపల ఉన్నటువంటివారు 51% ఉన్నారు. ఒక హెక్టారు లోపల ఉండి పేద రైతులుగా ఉన్నటువంటి జనాభా సుమారు 30 లక్షల మంది ఉంటున్నారు. వీరు ఎక్కువ భాగం తమ భూమిలో పని చేసుకొంటూ ఇతరులకు కూలికిపోయి దాని మీద వచ్చే ఆదాయంతో జీవించే పరిస్థితి ఉంది. వ్యవసాయ కార్మికులు, పేద రైతులు అయితేనేమి సుమారు కోటి 50 లక్షల మంది ఆంధ్ర దేశంలో ఉన్నారని చెప్పవచ్చు. వీరి పరిస్థితి చాలా దయనీయంగా ఉందనే విషయంలో ఏ మాత్రం సందేహం లేదు. దానికి కారణం ఏమిటంటే దేశం మొత్తం మీద పరిశీలన తెలిపినట్లు, ఆంధ్రప్రదేశ్‌లో పరిశీలన తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 120 రోజులకన్నా పని దొరకడం లేదు. ఒక కుటుంబంలో భార్య, భర్త-ఇద్దరు పనిచేసేవారు ఉన్నారంటే, ముగ్గురు పిల్లలు ఉన్నారంటే 120 రోజులు పనితో 120 120 240 రోజులు పనిచేసి వచ్చే వేతనంతో 365 రోజులు జీవించ వలసినటువంటి పరిస్థితి ఉంది. పరిశ్రమలలో పనిచేసే సంఘటితమైన కార్మికులు, ఉద్యోగస్థుల జీవన పరిస్థితికి వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితికి ఉన్నటువంటి తేడా సభవారు గమనంలోకి తీసుకోవాలి. 365 రోజులకు జీతం తీసుకునే ఉద్యోగస్థులు, అదే విధంగా ఫ్యాక్టరీ కార్మికులు బోనస్‌తో సహా తీసుకొని వారి జీతాలు చాలవని ఒక వైపున ఆందోళన చేస్తూ ఉంటే భార్య, భర్త-ఇద్దరూ కలిసి 240 రోజులు పనిచేసి 365 రోజులు తినాలంటే అది ఎంత దయనీయమైన పరిస్థితో మనం గమనించవచ్చు. అందువలన వ్యవసాయ కార్మికులు యిండ్లు వదిలిపెట్టి వలస వెళ్ళి పోతున్నారనే విషయం మనము మరచిపోకూడదు. బిడ్డలను వదలి ఎక్కడకో వలస వెళ్ళి అక్కడ అనారోగ్యం పాలై జబ్బులు తెచ్చుకునే దైన్య స్థితిలో వ్యవసాయ కార్మికులు ఉన్నారు. అట్లాగే గ్రామీణ ప్రాంతములో చేతి వృత్తుల వారు, చేనేత పరిశ్రమ వారు అందులో దెబ్బ తిన్న వారు వ్యవసాయ కార్మికులుగా మారిపోయిన విషయాన్ని కూడా మనం గుర్తించుకోవాలి. అందువలన యిప్పటి పరిస్థితులను బట్టి మన రాష్ట్రములో వ్యవసాయ కార్మికులు సుమారు ఒక కోటి ముప్పయి లక్షల మంది ఉన్నారు. వారు చాలా హృదయవిదారకమైన దైన్య స్థితిలో ఉన్నారు. వారి స్థితిగతులు మెరుగు పరచడమనేది ఈ రాష్ట్ర ప్రభుత్వము యొక్క కీలకమైన బాధ్యతగా కర్తవ్యంగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. కేంద్ర ప్రభుత్వము 7వ పంచవర్ష ప్రణాళికలో దరిద్రరేఖ అంటే ఏమిటో

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించినవారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి. (ప్రతిపాదించబడినది)

నిర్వచనం యిచ్చారు. సంవత్సరానికి ఒక్కొక్క కుటుంబానికి 6420 రూపాయలు కనీస ఆదాయం వచ్చిన కుటుంబము దరిద్ర రేఖకు ఎగువ ఉన్నదని లేదా సామాన్య ఆదాయం అని అంతకన్నా తక్కువ ఆదాయం వచ్చే ప్రతి కుటుంబ దరిద్ర రేఖకు దిగువ ఉన్నట్లు అని అందులో నిర్వచనం యిచ్చారు. వ్యవసాయ కార్మికుల ప్రతి కుటుంబము దరిద్రరేఖకు దిగువ ఉన్నదని దీనిని బట్టి చెప్పవచ్చును. యిది 1984-85 సంవత్సరము ధరల ప్రకారం నిర్ణయించారు. యీ నాలుగు సంవత్సరాలు సంబంధించి చూసినట్లయితే రూపాయి విలువ తగ్గిన దానిని బట్టి పోల్చితే 8000 రూపాయలు. ప్రతి కుటుంబము వ్యవసాయ కూలీలకు సంబంధించిన కుటుంబాలు దరిద్ర రేఖకు దిగువన ఉన్నదని మనం గమనించవచ్చు. గుర్తించవచ్చు. ఆంధ్రదేశములో ఈ వ్యవసాయ కూలీలలో హెక్టారుకు లోపల భూమి ఉన్నటువంటి వారందరు పేద రైతులుగా దరిద్రులుగా ఉన్నారనే విషయాన్ని అంగీకరించవచ్చునని నా అభిప్రాయం. ఇటువంటి పరిస్థితులలో దరిద్ర రేఖకు దిగువ ఉన్నటువంటి ఈ వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులు ఎట్లాగు ఉన్నాయి. పని రోజులు లేనప్పుడు వారు రెండు మూడు రోజులకొకసారి భోజనము చేస్తారు. ఒక చీర కట్టుకుని సగము చీర వంటికి కట్టుకుని అందులో సగము చీర తడిపి ఎండలో ఆరవేసుకునే కుటుంబాలు సంఖ్య వీరిలో చాలా ఎక్కువగా ఉన్నాయి. వ్యవసాయకూలీల పరిస్థితి ఈ రకంగా ఉంది. ఒక రూపాయి దొరికితే ఆ రూపాయితో బియ్యం నూకలు తెచ్చుకుని గంజి కాచుకుని గడిపే కుటుంబాల సంఖ్య చాలా హెచ్చుగా ఉంది. చాలా మంది గుడిసెలలో యిప్పటికి ఉంటున్నారు. ఏడు లక్షల గృహాలు కట్టినప్పటికి యిప్పటికీ వ్యవసాయ కూలీలు 90 శాతము గుడిసెలలో, పూరిగుడిసెలలో వెలుతురు లేని, చిత్తడి నేలలో వ్యవసాయ కూలీల కుటుంబాలు నివాసముంటున్నాయి. వీరిలో చాలా మందికి బి విటమిన్ తక్కువ ఉంటుంది. వారికి నరాలసత్తువ, జబ్బు చేస్తే వైద్యము చేయించుకోవడానికి వ్యవసాయకూలీలకు వైద్య సౌకర్యాలు లేవు. మందులు పి.యచ్.సి.లో ప్రివెంటివ్ ఓరియంటేషను విధంగానే ఉంది, వ్యవసాయ కార్మికులకు జబ్బు చేస్తే వైద్య సదుపాయం అందించే విధంగా లేదు, యిటువంటి జబ్బులకు వారికి సరియైన పోషక ఆహారము కావాలి. అటువంటి పోషక ఆహారము సప్లయి చేయడం లేదు ఈ విధంగా 70 శాతము మంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. వారు మురికి కూపములో నివసించుచూ టి.బి; న్యూమోనియా జబ్బులతో వారు బాధపడుతున్నారు. టి. బి. వచ్చినవారికి టి. బి. డ్రగ్సు యిస్తున్నారు కాని పోషక ఆహార లోపము వలన టి. బి. జబ్బు నుంచి వారు బాగుపడే పరిస్థితి లేదని స్పష్టముగా చెప్పవచ్చు. దరిద్రంతో వస్తులుండి టి. బి.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములను సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించినవారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి (ప్రతిపాదించబడినది).

జబ్బు వస్తే యిక వారు ఆ జబ్బు నుంచి సరియైన పోషక ఆహారము లేక ఒక సంవత్సరములోను, ఆరు నెలలోనో కృశించి నశించి పోవడం తప్ప మరేమీ లేదు. కేంద్రాలలో ప్రభుత్వ ఆస్పత్రులున్నాయి. కాని అవి వ్యవసాయ కార్మికులకు అందుబాటులో లేవు హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాలు కూడా ఎక్కువ భాగము వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. వీరు సాంఘికంగా వెనుకబడి ఉన్నారు. 60 సంవత్సరములు దాటిన తరువాత పని చేసే ఓపిక లేక బిడ్డలు వారిని పోషించలేక ఉన్నప్పుడు వారు వీధుల్లోకి పోయి అడుక్కొని తినే పరిస్థితులున్నాయి. భారతదేశానికి స్వతంత్ర్యము వచ్చి 40 సంవత్సరాలు దాటినా ఈ దేశంలో 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలు పనిలేక వారి బిడ్డలు వారిని పోషించుకోలేని పరిస్థితులలో ఉన్నప్పుడు వారు అడుక్కొనే పరిస్థితి వచ్చినందుకు తలవంచుకుని ఉండవలసిన విషయం అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వము యిచ్చే వ్యవసాయ కార్మికుల పెన్షను, వృద్ధాప్యపు పెన్షను వ్యవసాయ కూలీలలో 20 శాతము కన్నా ఎక్కువ కవరు చేయడం లేదు. 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీల విషయంలో 20 శాతము కన్నా ఎక్కువ కవరు కావడం లేదు. 60 ఏండ్లు దాటిన వ్యవసాయ కూలీల పెన్షనుకు సంబంధించిన కాగితాలు గత మూడు సంవత్సరాలుగా పెండింగులో ఉన్నవి. 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలు గురించి ప్రత్యేకంగా ఎన్యూమరేట్ చేసి వారికి పెన్షను యిచ్చే విధంగా చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం ఉందని అధ్యక్షులవారి ద్వారా ప్రభుత్వానికి ఈ విషయాన్ని తెలియచేస్తున్నాను. సాంఘికంగా అగ్రవర్గాల చేత త్రొక్కబడుతున్నారు వీరు. తరతరాల నుంచి వీరు ఎన్నో అవమానాలకు, ఎన్నో అకృత్యాలకు, ఎన్నో అన్యాయాలకు గురి అవుతున్నారు. ఎన్నో కథలు వింటున్నాము. 100 కి ఒకటి కూడా అసెంబ్లీలో గాని, పత్రికా ముఖంగా గాని బహిర్గతం కావడం లేదు. గ్రామాలలో వీరు జీవించలేని, తలయెత్తుకు తిరుగలేని పరిస్థితులు ఉన్నయని ఈ సభలో గుర్తు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

కారంచేడు ఘటన మీద వేసిన విచారణసంఘము వారు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ఉల్లేఖిస్తున్నాను. ఏదో వృత్తి చేస్తూ తద్వారా పొందే ప్రతిఫలాన్ని ఇతరులతో పోల్చి చూస్తే "వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులు పెంపుడు జంతువుల స్థాయికి దిగజారిపోయినట్లు కనిపిస్తున్నదని," ఆ నివేదికలో పేర్కొన్నారు. ఇది అన్ని విధాలా వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులను తెలియచేస్తుందని మనవిచేస్తున్నాను ఇతరవృత్తులు చేస్తున్న వారు వీరికంటే మెరుగని ఇదే సందర్భములో చెబుతున్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించిన వారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి. (ప్రతిపాదించబడినది)

ఇంత దయనీయమైన పరిస్థితులలో వ్యవసాయ కూలీలున్నారని చెప్పక తప్పదు. ప్రభుత్వము వారిపైన జరిగే దౌర్జన్యాల మీద చర్యలు తీసుకొంటూనే వుంది. అయితే వారికి, గిరిజన, బలహీనవర్గాలపైన జరిగిన దాడులపై ఏ ఒక్క కేసులోనైనా అగ్రవర్ణాలవారికి శిక్షలు పడడం జరగలేదు అని నా అభిప్రాయము ప్రభుత్వము తీసుకొంటున్న చర్యలు వారికి తోడ్పడడం లేదు. వారికి రక్షణ కల్పించడం లేదని మనవిచేస్తున్నాను. వారిమీద జరిగే అవమానకరమైన దాడులు అక్రమాలు పూర్తిగా నివారించాలంటే ఇప్పుడున్న చట్టాలు చాలవు వారికి ప్రత్యేకమైన చట్టాలు చేయవలసిన అవసరం ఎంతయినా వుంది ఈ విషయంపై ఈ సభాముఖంగా ఒక ప్రకటన చేయడం అవసరమని అభిప్రాయపడుతున్నాను అంతేకాకుండా, పోలీసువారు, కొట్టుకున్న తరువాత, ఇండ్లు కాలిపోయిన తరువాత మనుషులు చచ్చిపోయిన తరువాత కేసు రికార్డు చేయడానికి వస్తారు. ఆత్మరక్షణ చేసుకొనే హక్కు పీనల్ కోడ్ లో వుంది. బలహీనవర్గాలు సంఘటితపడి, ధైర్యంగా ఆత్మరక్షణ చేసుకొనే హక్కు వుంది. అందుకు ఈ సభ హామీగా వుంటుందని ఈ సభా ముఖంగా తెలియచేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. వారి జీవనపరిస్థితులను మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలగురించి చెబుతున్నాను. (1) వ్యవసాయ కూలీలకు భూ సంస్కరణలు అమలు చేయాలి. (2) మన రాష్ట్రములో 24 లక్షల ఎకరాల మిగులు భూమి తేలుతుందని లెక్కలు వేసుకొని, ఇప్పటివరకు 4 లక్షల ఎకరాలు స్వాధీనము చేసుకొని, 8.20 లక్షల ఎకరాలను పంపకం చేశారు పార్లమెంట సబ్ కమిటీగాని, మరెవరైనాగాని చెప్పేది ఏమిటంటే గ్రామసీమలో వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి భూ సంస్కరణలు అమలుచేయాలని చెబుతున్నారు, ఆంధ్రరాష్ట్రములో 20 లక్షల ఎకరాలను తీసుకొని సమగ్రంగా పంపకము చేస్తే 50 శాతము వ్యవసాయం కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి అవకాశముండేది. 1983 కు పూర్వం వున్న కాంగ్రెసు ప్రభుత్వము దీని విషయంలో ఏమిచర్యలు తీసుకోలేదు. సెక్షన్ 4 ఎ సవరణ తర్వాత సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు తరువాత, చట్టములో సవరణ తీసుకొనిరావలసివుండేది కాని చట్టములో ఆ సవరణ తీసుకొనిరాలేదు, అందువల్ల డిస్ట్రిబ్యూట్ చేసిన భూములను తిరిగి వెనక్కి తీసుకొంటున్నారు. ఈ భూసంస్కరణలపై ఈ ప్రభుత్వము వెనకబట్టుపట్టింది. గత రెండు సంవత్సరాల నుండి తగిన చర్యలు తీసుకోలేదు.

వీరికి కనీస వేతనాలు ముఖ్యమైన విషయాలు. మన ఆంధ్రదేశములో 1988 లో కనీస వేతనాల ఆర్డరును ప్రకటించారు. తరువాత 31-10-88న మరల ... సవరించి ... కమిటీ ... సెక్రటేరియట్ కు పంపారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించిన వారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి. (ప్రతిపాదించబడినది)

1986 మార్చిలో బోర్డు రెకమెండ్ చేసింది. 9-2-87 వరకు ప్రభుత్వము దాన్ని తన దగ్గర పెట్టుకొని బోర్డు రెకమెండ్ చేసినవాటిల్లో ఏ ఒక్కటీ అంగీకరించలేదు. 31-10-86 న ఏ డ్రాఫ్టు అయితే యిచ్చారో, దాన్ని 9-2-87న ప్రకటించారు. అంటే దీనియొక్క సారాంశమేమిటి ? కనీస వేతనాలను 2 సంవత్సరాలకొక సారి ప్రకటించాలి. 50 పాయింట్స్- జీవన వ్యయసూచికలో వినిమయ సరుకుల ధరలు పెరిగినప్పుడు కనీస వేతనాలను సవరించవలసిన ధర్మం ఎలాగయినా వుంది. అయితే ఈ ప్రభుత్వము 1983 తరువాత, నాలుగు సంవత్సరాలకు అంటే 1987 లో ప్రకటించింది. అటువంటప్పుడు కనీస వేతనాలను బోర్డుకు ఎందుకు రెఫర్ చేశారు. చేసిన తరువాత వారు చేసిన సూచనలను వెంటనే ఎందుకు ప్రకటించలేదు ? ఇదొక ఫార్మ్‌గా తయారయింది. దీనివల్ల వ్యవసాయ కూలీలకు చాలా నష్టము జరిగింది. ఉదాహరణకు 1982 లో దున్నేదానికి మొదటి జోన్‌లో రూ. 12, 2 వ జోన్‌లో రూ. 10 లు 3 వ జోన్‌లో రూ. 8 లు వుండాలని ప్రకటించడము జరిగింది. డ్రాఫ్టు వేజెస్ - బోర్డు రెకమెండేషన్ రూ. 18 లు, రూ. 15 లు, రూ. 13 లు వుండాలని, ఆనాటివరకు 82 పెరకున్న వేతనాలు రూ. 18-15-12 మార్చాలని బోర్డు రెకమెండ్ చేసింది. కానీ డ్రాఫ్టులో ఉన్నట్లుగానే రూ. 14 50, 12, 9.50 పే ప్రభుత్వం ప్రకటించింది. డ్రాఫ్టులో రెకమెండ్ చేసినదాన్ని రెండు సంవత్సరాల తరువాత ప్రకటించడం జరిగింది. ఇంత జాప్యము జరగడం అనవసరమని అభిప్రాయపడుతున్నాను. దీనివల్ల ఎంతో నష్టము కలిగింది. రెండు సంవత్సరాలకోసారి కనీస వేతనాలను సవరించాలి. లేదా 50 పాయింట్స్ జీవన వ్యయ సూచికలో వినిమయ సరుకుల కొనుగోలు పెరగడం సంభవించినప్పుడు కనీస వేతనాలను సవరించాలి.

వ్యవసాయ రంగము ఒక రకంగా అటు బ్రతికి చచ్చి, చచ్చి బ్రతికి బ్రతుకకుండా, చావకుండా వుండే స్థితికి కారణము, పెట్టుబడిదారి వ్యవస్థ రైతాంగం మీద చేసే దోపిడి అని ఒక మాటలో చెప్పవచ్చు. ఈ రోజు రైతాంగము పెట్టుబడిదారి విధానములో పెట్టుబడిదార్లకనుగుణంగా ఉత్పత్తి చేసి మార్కెట్ సుడిగుండములో రైతులు దెబ్బతినిపోతున్నారు. ఈ దెబ్బతిని పోయేదానిలో రైతుల యొక్క కనీస గిట్టుబాటు రేటు కొరకు వ్యవసాయ కార్మికులు ప్రతి గ్రామంలో ముందుండి పోరాడుతున్నారు. ఈ గిట్టుబాటు ధరల విషయంలో రైతులు, వ్యవసాయ కార్మికులు ముందుండి ఏ విధంగా పోరాడి, జైళ్లకు, వెళ్లడం, లాఠీలకు గురి కావడం జరుగుచున్నదో మనకందరకు తెలుసు. ఈ వ్యవసాయ సంక్షోభాన్ని నివారించాలి కాబట్టి ఈ పోరాటములో ముందుండి పోరాడుతున్నారు.

వ్యవసాయకార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించినవారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి (ప్రతిపాదించబడినది).

1981 లో ఈ రాష్ట్రములో జరిగిన అఖిలపక్ష ఉద్యమంలో రైతాంగము కోర్కెలకు వ్యవసాయ కార్మికులు 50 శాతం పైన జైళ్లకు వెళ్లడం, లాఠీ చార్జీలకు గురికావడం జరిగింది. రైతులయొక్క గిట్టుబాటు ధరల కోసము ఫ్లాట్ రేటు కోసము విద్యుచ్ఛక్తి రంగములో, వ్యవసాయ కార్మికులు ఈ పోరాటంలో ముందుకు వస్తున్నారు. అందువల్ల వ్యవసాయి సంక్షోభాన్ని రైతాంగము మీదికి పెట్టుబడిదారులు నెట్టుతున్నారు. వ్యవసాయకార్మికుల పైన నెట్టడానికి ప్రయత్నిస్తున్నారు ఈ సంక్షోభం రైతాంగము మీదకు రానియ్యకుండా, రైతాంగము మీదకు నెట్టకుండా వుండడానికి నేను కొన్ని వివరణలు ఇస్తున్నాను. దానికి నేను కొన్ని వివరాలు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకని అంటే మన రాష్ట్రంలో కమతాల సంఖ్య చూసినట్లు అయితే 1,2 హెక్టార్లకు లోపల ఉన్న వారు 72 9 ఉన్నారు. రెండు హెక్టార్ల లోపల ఉన్న వారు మొత్తం 74 లక్షల కుటుంబాలలో 72.7 శాతం ఉన్నారు. నాలుగు హెక్టార్ల లోపల ఉన్నవారు 16.1 శాతం ఉన్నారు. పది హెక్టార్లు పైన ఉన్న వారు 11 2 శాతం ఉన్నారు. 47.4 శాతం భూమి వారి చేతుల్లో ఉంది. ఒకటి రెండు హెక్టార్ల లోపల ఉన్నవారు తమ స్వంత కమతాలులో తామే శ్రమ చేసుకుంటారు 4 హెక్టార్లలోపల ఉన్నవారు కొంతవరకు శ్రమ చేసుకుని 50 శాతము వరకు వ్యవసాయ కార్మికులను తమ కమతాలలో పెట్టుకుంటారు. పది హెక్టార్లకు పైన ఉన్నవారు మొత్తం మీద వ్యవసాయకార్మికుల మీదనే ఆధారపడి కూలీ వేతనాల మీదనే పని చేస్తున్నారు అనే విషయాన్ని మనం మరచిపోకూడదు. అందువల్ల మేము కోరే కోరిక ఈ కనీస వేతనాలు అనేవి నూటికి 11.2 శాతము ఉండే కమతాల మీద, కుటుంబాలమీద వారిచేతిలో ఉండే 50 శాతములో ఉండే భూమి మీదనే పని చేసి, చేసిన పనికి సరిఅయిన కూలి కావాలి అని మేము వ్యవసాయ కార్మిక సంఘం తరఫున, వ్యవసాయ కార్మికుల తరఫున కోరుతున్నాము, ఈ స్థితి లో ప్రభుత్వం యొక్క ఈ కనీస వేతనాల చట్టము అమలు జరపడం అనేది పేదరైతులు, మధ్య తరగతి రైతులకు వ్యతిరేకంగా కానే కాదు, పది హెక్టార్ల అంతకు పైన ఉన్న వారికి ప్రధానంగా ఇది వర్తిస్తుంది అందువల్ల కనీస వేతనాల చట్టము అనేది పేద, మధ్య తరగతి రైతులకు ఏ విధంగా కూడా ఏ ఫెక్టు చేయదు, నష్టపరచదు అనే విషయాన్ని సభాముఖంగా మీకు తెలియచేస్తున్నాను. అందువల్ల మేము కనీస గిట్టుబాటు రేట్లకు పోరాటంలో పాల్గొంటున్నాము. ఈ గిట్టుబాటు రేట్లు పడిగుడంలో కూడా ప్రధానంగా దెబ్బ తినేది పేద, మధ్య తరగతి రైతులు ధనిక రైతులు గాని, భూస్వాములు గాని దెబ్బ తినరు. ఆల్ ఇండియా స్టాటిస్టిక్సు చూసినట్లయితే ఈ గ్రీన్ రివల్యూషన్ గాని ఈ ధరల

వ్యవసాయకార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించినవారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి (ప్రతిపాదించబడినది).

ఒడిదుడుకులు గాని ప్రధానంగా దెబ్బ తగిలేది పేద, మధ్య తరగతి రైతులకే గాని ధనిక భూస్వాములకు మాత్రం కానే కాదు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అందువల్ల ఇప్పుడు గిట్టుబాటు ధరలు లేవు అనే కారణంతో కనీస వేతనాలను ప్రకటించే దాంట్లో రాష్ట్రప్రభుత్వం చేసే జాప్యాన్ని మేము ఈ సభాముఖంగా వ్యతిరేకిస్తున్నాము. అందుకనే పార్లమెంటు సబ్ కమిటీ కూడా గ్రామసీమలలో 50 శాతము భూమి 11.2 శాతం ఉండే వారి చేతిలో ఉంది కాబట్టి, సగము భూమి వాళ్ల చేతుల్లో ఉంది కాబట్టి గిట్టుబాటు రేట్లు మార్కెట్ సుడిగుండంలో తట్టుకుని విపరీతంగా లాభాలు వారు సంపాదిస్తున్నారు కాబట్టి జనరల్ గా గిట్టుబాటు రేటు అనే పాయింటుకి ప్రాముఖ్యత ఇచ్చి కనీస కూలీ రేట్ల నిర్ణయంలో వీటికి ఏమీ ప్రాముఖ్యత ఇవ్వకూడదు, వాటిని ఏమీ దృష్టిలో పెట్టుకోకూడదు అని కూడా పార్లమెంటు ఉపసంఘం నివేదికలో చెప్పి ఉన్నారు. నేను ఇంకో విషయం చెబుతున్నాను. వ్యవసాయకార్మికులు 365 రోజులు బ్రతకడానికి, కుటుంబం బ్రతకడానికి కనీసం రెండుపూటలు అయినా తిండి తినే సౌకర్యం కోసం, కనీసం గుడ్డ కట్టుకోడానికి, బిడ్డలను పోషించుకోడానికి కావలసినటువంటి, జీవిత పోషణకు కావలసినటువంటి, వారి ఇంటికి వెలుగు ఇచ్చే దానికి అవసరమైంది వారు ముసలితనంలో విశ్రాంతికి కావలసిన ఏర్పాటు దృష్టిలో పెట్టుకుని వారి జీవిత పోషణ దృష్టిలో పెట్టుకుని కనీస వేతనాలు నిర్ణయించాలి. ఈ రోజు ఈ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించాలి. ఈ రోజు ఈ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినటువంటి కనీస వేతనాలు ఏమైనా శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి ఏర్పరచి ఉన్నాయా? బోర్డులో మా వ్యవసాయ సంఘం తరపున ప్రతినిధి వాదించాడు. కనీసవేతనాల బోర్డు చేసినటువంటి సిఫార్సులను ప్రభుత్వం ఎందుకని వెనక్కి త్రోసి పెట్టి 1935 లో ప్రకటించిన దాన్నే ఎందుకు ఆమోదించింది అందువల్ల మేము గమనించింది ఏమిటంటే, ఈ రాష్ట్రప్రభుత్వం కనీస వేతనాలను ప్రకటించడంలో గాని వాటిని నిర్ణయించడంలో గాని భూస్వాములకు పక్షపాతంగా ఉన్నది అని చెప్పక తప్పదు. అది వ్యవసాయ కార్మికులకు ఎంతో నష్టాన్ని కలిగించే విషయం అనికూడా తమ దృష్టికి తెస్తున్నాను. వ్యవసాయకార్మికులు అందరికంటే అట్టడుగున ఉండేవారు. అనార్గనైజుడు. సంఘటితం కాలేదు. అటువంటి వారు నోరు లేనివారు కాబట్టి, అడగలేరు కాబట్టి, వారికి ఎంత పెట్టినా సరిపోతుంది అనే ఉద్దేశంతో జరిగిన ఈ నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. ప్రభుత్వం దీనిని సీరియస్ గా తీసుకుని భవిష్యత్తులో ఇటువంటి అన్యాయం జరగనీయకుండా కనీస వేతనాలకు ప్రకటించవలసి ఉంటుంది. పోతే వీటిని అమలు పరచడంలో కట్టుదిట్టమైనటువంటి

వ్యవసాయకార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించినవారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి (ప్రతిపాదించబడినది).

యంత్రాంగం లేదు. మండల రెవెన్యూ అధికారులకు కూడా బాధ్యత ఇచ్చారు ప్రొద్దస్తమానం దిమ్మరాళ్లు, సర్వేరాళ్లు, ఎక్కడ ఉన్నాయో తెలియక, వెనుక రికార్డులేని మండల అధికారులు చీకటిలో ఉండేవారు. ఈ వ్యవసాయ కార్మికుల కూలిరేటు సరిగా ఇస్తున్నారా లేదా అని పరిశీలించి రిపోర్టు చేస్తే ఇది ఈ వ్యవస్థలో ఇక ఆ మరుసటిరోజు ఆ ఎం. ఆర్. ఓ ఎక్కడికి అయినా అడవిలోనికి ఉద్యోగానికి మారిపోవలసిన పరిస్థితి. వాడు అక్కడ ఉండడానికి లేదు. అందువల్ల దీనికి ప్రత్యేకంగా యంత్రాంగాన్ని దాదాపు కోటి 50 లక్షలకు సంబంధించిన దానికి ఒక యంత్రాంగాన్ని ప్రభుత్వం సృష్టించాలి. మండల స్థాయిలో ఒక లేబరు ఎన్‌ఫోర్సుమెంటు ఆఫీసరు ఉండాలి అతని విధులు ఏమిటి? ప్రతి గ్రామానికి తరచు పోయి ఆ జోనులో ఉండే ఆ గ్రామంలో ఇంత కనీస వేతనాలు ఉన్నాయి అని చెప్పి నెలకు ఒక తూరి అయినా పోయి వ్యవసాయ కార్మికులకు ప్రచారము చేసి చెప్పాలి. అవి అమలు జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేసి అమలు జరగకపోతే కేసులు పెట్టాలి. డివిజన్ స్థాయిలో అసిస్టెంటు లేబరు కమీషనర్లు లేబరు కోర్టులు పెట్టి ఈ కేసులు ఫైలు చేసి త్వరగా దీనిని చేయవలసి ఉంటుంది. ఈ యంత్రాంగానికి ఖర్చు కాదా ఖర్చు అవుతుంది. ఇది కోటి 50 లక్షల వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఖర్చు పెట్టడంలో ఒక వెయ్యిమంది ఇన్స్‌పెక్టర్లను 1150 మంది లేబరు ఇన్స్‌పెక్టర్లను ఒక వంద మంది అసిస్టెంటు కమీషనర్లను ఒక 25 మంది డిప్యూటీ కమీషనర్లను ఈ పని కోసం ఇచ్చినంత మాత్రాన ఏమీ నష్టపోదు. వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితులు బాగా మెరుగు అయ్యేదానికి, వ్యవసాయ కార్మికులు తమ హక్కులను గుర్తించే దానికి తోడ్పడుతుంది, మొదటి మాట ఈ రోజు మా యొక్క అనుభవం ఏమిటి? ఎక్కడైతే వ్యవసాయ కార్మికులు ఎక్కువ కూలికోరుతున్నారో అక్కడ వ్యవసాయ కార్మికులు లాఠీ దెబ్బలతోను కేసులతోను, జామీను కేసులతోను ముగుస్తున్నాయి తప్ప జీతాలు మాత్రం పెరగడంలేదు. కూలీరేటు పెరగడంలేదు కారణం ? ఈరోజు ప్రభుత్వ యంత్రాంగం, లేబరు డిపార్టుమెంటు మొత్తంమీద గ్రామసీమలలో భూస్వాములకు అనుకూలంగా ఉంది ఒకటి. రెండవది వ్యవసాయకార్మికులు ఎవరైతే సమ్మె చేసి మాకు ఎక్కువకూలి కావాలి అని కోరుతున్నారో వారిని మాశ్రిం పనిలోనికి పిలవకుండా కక్షకట్టి విక్టిమైజు చేసి, ఇతర కార్మికులను, పోటీకార్మికులను తెచ్చి, ఆరునెలలు, సంవత్సరము, రెండేళ్ళువస్తులతో మాడ్చి కాళ్ళ క్రిందకు లొంగదీసుకుని తరువాత వారు ఇచ్చిన వేతనాలు తీసుకునేటట్లు చేసేటటువంటి పరిస్థితి ఉన్నది. అందుకని ఏమిటంటే ఈ కనీస వేతనాలు

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు సమర్ధవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించినవారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి (ప్రతిపాదించబడినది).

అమలు జరగడం ఎవరైతే లోకల్ లేబరుగా గుర్తించి రిజిష్టర్లను పెట్టి ముందు వాళ్ళని తీసుకోవాలి; వాళ్లు లేకుంటే పనికి చాలక పోయినప్పుడే బయటనుంచి కార్మికులను తీసుకోవాలి అనే నిబంధనలను ఈ కనీస వేతనాల చట్టములో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నిబంధన లేనప్పుడు మేము సమ్మె చేస్తాము, మరునటిరోజు ఆ వ్యవసాయ కార్మికులను పిలవరు, లేబరు ఆఫీసరు వస్తాడు, పోలీసు ఆఫీసరు వస్తాడు, ఎం ఆర్. ఓ. వస్తాడు. 144వ సెక్షను ఫైరింగు ఆర్డరు ఇచ్చే దానికి, లాటీ చార్జి చేసే దానికి, మమ్మల్ని పనిలో పెట్టుకోమంటాము. చట్టము లేదు అంటాడు లేబర్ ఆఫీసరు, మీరు అడగడానికి లేదు, హక్కు లేనిదానికి అని చెప్పి పోలీసు ఆఫీసరు అంటాడు. మేము అడ్డగించబోతే లాటీ చార్జికి, ఫైరింగుకి ఆర్డరు ఇస్తాడు మన ఎం.ఆర్.ఓ. ఇది ఈ నాటి పరిస్థితి. అందువల్ల ఈ రోజు ఎక్కడయినాసరే ఆర్గనైజు అయి వ్యవసాయ కార్మికులు తమ కూలిరేటు పెరగాలి అని అడిగినచోటల్లా కేసులతోను నిర్భంధాలతోను లాటీ దెబ్బలతోను జామీను కేసులకు తిరిగి తిరిగి నేసారి అసలు అడగడమే తప్పు తక్కువ కూలీ ఇచ్చిన కూలీ తీసుకుందాము అదే స్థితికి దిగజార్చే దానికి గుణపాఠము నేర్పుచునేటటువంటి పరిస్థితికి ఈ రోజు మన చట్టాలు ఏ విధంగా ఉన్నాయనే విషయాన్ని నేను గుర్తుకు తెస్తున్నాను. ఈ వ్యవసాయ కార్మికులు కూలీ రేట్ల కొరకు పోరాడుతున్నపుడు ఆయా గ్రామాలలో ముందుగానే అక్కడ ఉండే లేబర్ ఇన్స్పెక్టర్ వారి పేర్లను రిజిష్టరు చేయించి వంతు ప్రకారం గ్రామాలలో కూలీలను తీసుకునే ఏర్పాట్లు చేయాలి. ఆ నిబంధనలు అంత కఠినంగా అమలు చేయాలి లేకపోతే కనీస వేతనాలను అమలు చేయలేము. దీనిని దృష్టిలో పెట్టుకొని కొన్ని సూచనలు చేయడం జరిగింది. ప్రతి రెండేళ్లకు జీవనవ్యయ ప్రాతిపదికకు అనుగుణంగా కనీసవేతనాలను ప్రకటించాలి. వ్యవసాయ కార్మికులకు సంబంధించి రిజిష్టర్లు తయారుచేయాలి. కనీస వేతనాలు అమలుకు మండలి స్థాయిలో లేబర్ ఇన్స్పెక్టరు ఉండి లేబరుకు కనీస వేతన రక్షణ కల్పించాలి. ఈ వ్యవసాయ కార్మికులను విక్టిమైజేషన్ చేసే అవకాశం ఉండకూడదు. లేబరు యాక్టును ఆ విధంగా సవరించాలి. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సంబంధించి వారు పనులకు పోతున్నపుడు ఏదైనా యాక్సిడెంట్సు జరుగవచ్చును దానిలో తేలు, పాములు కాటువేయడం, లేదా చెట్టు విరిగి మీద పడడం వంటి ప్రమాదాలు జరిగినపుడు వారికి రక్షణ కల్పించాలి. కేంద్రప్రభుత్వం వారు 7,000 రూపాయలు ఆదాయం వచ్చే కార్మికులకు ప్రమాదాలు జరిగినపుడు 3,000 రూపాయలు తీసుకోవచ్చునని అన్నారు. అది చాలమంది వ్యవసాయ కార్మికులకు తెలియదు. దానిని రాష్ట్రప్రభుత్వం ప్రచారం చేసి వీరికి వచ్చేటట్లు

చేయాలి. తరువాత వ్యవసాయ కార్మికులకు గుర్తింపు కార్డులు యివ్వాలి. తరువాత వ్యవసాయ కార్మికులకొరకు టోకన్‌గా కొంత నిధిని వసూలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం కొంత వేసి ప్రమాదాలు జరిగినపుడు వారికి 10,000 రూపాయలు యిచ్చే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ కార్మికులకు అంగవైకల్యం వస్తే ఆ డామేజ్‌కు పరిహారంగా వర్క్‌మెన్ కాంపెన్‌సేషన్ సూత్రాలకు లోబడి నష్ట పరిహారం యివ్వాలి. ఫ్యాక్టరీలలో వర్కర్సుకు, ప్రభుత్వ ఉద్యోగులకు యీపథకం ఉంది. కాని మనకు తిండి పెట్టే వ్యవసాయ కార్మికులకు ఆ పథకం లేదు. ఈ భద్రతను ఏర్పరచవలసిన అవసరం రాష్ట్రప్రభుత్వంపై ఉంది. ఈవిషయంలో కేరళ రాష్ట్రం ఒక పట్టాన్ని రూపొందించింది. దీనిని నమూనాగా పెట్టుకొని మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక చట్టం తెచ్చేలా చూడాలని కోరుతూ ఆ చట్టం కాపీని స్పీకరుగారికి అందజేస్తున్నాను. దానితోపాటు మా వ్యవసాయ కార్మికుల సంఘం సూచనలు చేసింది. వాటినికూడా దృష్టిలో పెట్టుకొని యీ చట్టం రూపొందించాలని ఆ సూచనల కాపీని కూడా స్పీకరుగారికి పంపుతున్నాను.

(చట్టం ప్రతిని, సూచనల కాపీని సభాపతికి సభ్యులు పంపించడం జరిగింది.)

ఇదివరకు యీ సభలో కేంద్ర ప్రభుత్వం వారిని ఈ విషయంలో సమగ్రమైన చట్టం తేవాలని కోరినపుడు మన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలోనే యీ వ్యవసాయ కార్మికుల వేతనాలకు సంబంధించిన చట్టాన్ని తెస్తామని వాగ్దానం చేసారు. ఆ వాగ్దానం చేసి సుమారు 4 సంవత్సరాలు గడిచింది. కేంద్ర ప్రభుత్వం యీ విషయంలో ఒక చట్టం తెచ్చే పరిస్థితి లేదు. ఈ వ్యవసాయ కార్మికుల విషయంలో కేంద్ర ప్రభుత్వంవారికి ఏవో కొన్ని సూచనలు, ప్రపోజల్సు పంపిస్తున్నాము తప్ప ఏమీ చేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం వారు కూడా సమగ్రమైన శాసనం తేవడానికి సుముఖంగా లేదు. వారు కమిటీల మీద కమిటీలు వేసి కాలయాపన చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా నేషనల్ లేబర్ ఫోర్సు ఎనాలిసిస్ వింగ్‌వారు యీ కమిటీలు వేయడం అవసరమని యీ విషయంలో ఇదివరకే చాలా లిటరేచర్ ఉందని చెప్పడం జరిగింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల అమలును పరిరక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఒక చట్టం తీసుకురావాలని కోరుతున్నాను. సబ్సిడైజ్ సిస్టమ్ మీద యీ కార్మికులకు రేషన్స్ యివ్వాలనేది పార్లమెంటరీ సబ్‌కమిటీవారు చేసిన సూచనను చదువుతున్నాను. The system o

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించిన వారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి (ప్రతిపాదించబడినది).

subsidised rations is prevailing in some States, it is a very good experiment and is an investiment in human capital. The Sub-Committee, therefore, recommends that some provision about subsidised rations should form a part of the Central Legislation. దాని ప్రకారం కొన్ని రాష్ట్రాలు ఆహార ధాన్యాల సప్లయిలో యిస్తున్న రాయితీలవల్ల మానవ వనరుల శక్తి పెరుగుదల ఉంటుంది. కాబట్టి దానితోపాటు వ్యవసాయ కార్మికులకు యిచ్చే సబ్సిడీలో రాష్ట్రాలతోపాటు కేంద్రంవారుకూడా పాలు పంచుకోవాలని పై సబ్ కమిటీవారు చేసిన సూచనలు మనకు చాలా ఉపయోగ పడతాయి. ఈ రోజు రెండు రూపాయల కిలో బియ్యం సబ్సిడీ మీద రాష్ట్ర ప్రభుత్వం యిస్తున్నప్పుడు దానిని కేవలం రాష్ట్ర ప్రభుత్వం వారే భరించవలసిన అవసరంలేదు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వారు కూడా యిందులో 50 శాతం భరించాలని మనం అడగవచ్చును. ఎందుకంటే కేంద్రం వేసిన సబ్ కమిటీ సూచన అనుకూలంగా ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం వారు అది చేయవచ్చును. పొలాలలో కష్టపడి పనిచేసేవారు యికముందు కూడా చేయవలసినవారు వారిలో శక్తి లోపించిపోతే వారు బరువులు ఎత్తలేరు. కష్టపడి పనిచేయలేరు. అందువల్ల వారిమీద పెట్టుబడి పెట్టినది నాన్ ప్రొడక్షన్‌గా కనిపించవచ్చును. గాని దానివల్ల చాలా లాభం ఉంది. కాబట్టి సబ్సిడీ బియ్యం భారం మనం మొయ్యలేకపోతే కేంద్రాన్ని మనం సగం భరించవలసిందిగా అడగవచ్చును. ఇపుడు వ్యవసాయ కార్మికులకు ఒక సమగ్రమైన శాసనం తేవాలని, వారికి కనీస వేతనాలు అమలు పరచాలని, వారి సంక్షేమం కొరకు, వారి సాంఘిక భద్రత కొరకు వారికి కాంపెన్‌సేషన్ యిచ్చే ఏర్పాట్లు చేస్తూ ఒక శాసనాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేయాలని యీ తీర్మానాన్ని యీ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం దీనిమీద త్వరలోనే చర్యలు తీసుకునేటట్లు యీ సభవారు ప్రభుత్వమునకు రికమెండు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:—Discussion will continue. The House stands adjourned to meet again at 8-30 A.M, on Monday the 1st August, 1988.

(The House then adjourned at 1-35 P.M. to meet again at 8.30 A.M. on Monday the 1st August. 1988).

(2) 1988 ఆంధ్రప్రదేశ వినోదముల పన్ను (రెండవ సవరణ) బిల్లు.

(ప్రవేశ పెట్టబడినది)

8. ముఖ్యమంత్రి ప్రకటన. 40

—రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి.

9. సభా కార్యక్రమము. .. 40

10. 1988-89 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ. .. 40

(నాల్గవ రోజు)

11. అనధికార తీర్మానము : .. 41

—వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు సమర్థవంతంగా అమలు చేయుటకు, వైద్య సహాయాన్ని అందించుటకు, ప్రమాదాలలో మరణించిన వారికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు ఒక యంత్రాంగాని ఏర్పాటు చేయుటకై చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి.

(ప్రతిపాదించబడినది)